నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
వరంగల్
1
బుధవారం | ఫిబ్రవరి 05, 2025 | www.navatelangana.com



మార్కెట్ ప్రధాన కార్యాలయం ఎదుట వ్యాపారుల ధర్నా

- మౌళిక వసతులు కల్పించాలని డిమాండ్

నవతెలంగాణ-కాశిబుగ్గ

ఎనుమాముల వ్యవసాయ మార్కెట్ పరిపాలన భవనం ముందు మంగళవారం చాంబర్ ఆఫ్ కామర్స్ ఆధ్వర్యంలో వ్యాపారులు, కార్మికులు నల్ల బ్యాడ్జీలు ధరించి ధర్నా నిర్వహించారు. ఈసందర్భంగా చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు బొమ్మినేని రవీందర్‌రెడ్డి మాట్లాడుతూ మార్కెట్ యార్డులలో సరైన క్లీనింగ్ లేకపోవడంతో మిర్చి, ఇతర రైతు సరుకుల రాకతో రవాణా వాహనాలతో దుమ్ము, ధూళి ఘాటు వలన గుమస్తాలు, దడువాయిలు, రైతులు, హమాలీ కార్మికులు, వ్యాపారులు అనారోగ్య పాలై మరణిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి సమయాలలో బాధితులకు చికిత్స అందించడానికి 24 గంటలు మార్కెట్‌లో వైద్యులను అందుబాటులో ఉంచాలని, బాధితులను హాస్పటల్ తరలించడానికి ఆంబులెన్స్ సౌకర్యం కల్పించాలని కోరారు. అంతేకాకుండా మార్కెట్‌లో మౌళిక సదుపాయాల కొరతతో వైఫై లేక పీఓఎస్ యంత్రాలు సరిగా పనిచేయక, కాంటాలు ఆలస్యం కావడం జరుగుతుందన్నారు. సీసీ కెమెరాలు పనిచేయకపోవడం వల్ల దొంగతనాలు జరుగుతున్నాయన్నారు. మార్కెట్‌లో మౌళిక సదుపాయాలు కల్పించాలని, గతంలో అనేకసార్లు లిఖితపూర్వకంగా మార్కెట్ అధికారులకు, ప్రజాప్రతినిధులకు విజ్ఞప్తులు చేసినా ఎలాంటి చర్యలు తీసుకోలేదన్నారు. వ్యాపారుల ఆందోళనపై స్పందించిన మార్కెటింగ్ శాఖ డైరెక్టర్ లక్ష్మీబాయి, జిల్లా కలెక్టర్ సత్య శారదలు చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు బొమ్మినేని రవీందర్‌రెడ్డితో ఫోన్‌లో మాట్లాడారు. మూడు రోజులలో సమావేశం ఏర్పాటు చేసి మౌళిక సదుపాయాలు కల్పిస్తామని హామీ ఇవ్వడంతో వ్యాపారులు ఆందోళన విరమించారు. అనంతరం శ్రీసాయి లక్ష్మీ ట్రేడర్స్ అడ్తి దుకాణ యజమాని కడారి సదానందం ఆకస్మిక మరణానికి చింతిస్తూ ఆయన ఆత్మకు శాంతి చేకూర్చాలని చాంబర్ ఆఫ్ కామర్స్ ప్రతినిధులు రెండు నిమిషాలు మౌనం పాటించి సంతాప సభ నిర్వహించారు. ఈకార్యక్రమంలో చాంబర్ ఆఫ్ కామర్స్ ఉపాధ్యక్షుడు మొగిలి చంద్రమౌళి, ప్రధాన కార్యదర్శి మాడూరి వేద ప్రకాష్, సంయుక్త కార్యదర్శి సాగర్ల శ్రీనివాస్, కోశాధికారి అల్లే సంపత్, తదితరులు పాల్గొన్నారు.

మన అగ్రిటెక్‌లో నూతన డ్రోన్ స్ప్రేయర్ ఆవిష్కరణ

- వ్యవసాయ ఆధునీకరణలో మనఅగ్రిటెక్ కీలక పాత్ర
- మన అగ్రిటెక్ అధినేత పాశికంటి రమేష్



నవతెలంగాణ -కాశిబుగ్గ

ఎనుమాముల వ్యవసాయ మార్కెట్‌లోని మన అగ్రిటెక్ ప్రధాన కార్యాలయంలో మంగళవారం నూతన డ్రోన్స్ స్ప్రేయర్ ను ఆవిష్కరించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన మార్కెట్ కమిటీ ఉన్నతశ్రేణి కార్యదర్శి పోలేపాక నిర్మల, మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ పిన్నింటి వెంకట్‌రావు, పీఎసీఎస్ చైర్మన్ జయసుధ లు హాజరయ్యారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ వ్యవసాయ రంగంలో నేడు సాంకేతిక పరిజ్ఞానంలో ఒక్కోఅడుగు ముందుకు వేస్తూ వ్యవసాయ రంగాన్ని మరింత సులభతరం చేసే విధంగా కేంద్ర ప్రభుత్వంచే ఆమోదించబడిన దక్ష కంపెనీ వారు మన అగ్రిటెక్ అధినేత పాశికంటి రమేష్ నేతృత్వంలో డ్రోన్ స్ప్రేయర్ ప్రారంభించడం సంతోషంగా ఉందన్నారు. అనంతరం మన అగ్రిటెక్ అధినేత పాశికంటి రమేష్ మాట్లాడుతూ వ్యవసాయ రంగంలో రైతులు ఆధునీకరణ దిశగా సాగుతూ ఎన్నో అద్భుతాలను సృష్టించడంలో మన అగ్రిటెక్ కీలక పాత్ర పోషిస్తుందన్నారు. దక్ష కంపెనీ వారి డ్రోన్ స్ప్రేయర్ 10లీటర్ల నీటి సామర్థ్యంతో రెండు బ్యాటరీలు అందిస్తున్నారని, బ్యాటరీలను ఒక్కసారి చార్జింగ్ చేస్తే మూడు ఎకరాలకు వస్తుందన్నారు. ఒక్కో ఎకరం కేవలం 5నుండి 7నిమిషాల వ్యవధిలో పిచికారి చేయడం జరుగుతుందన్నారు. మరిన్ని వివరాలకు ఎనుమాముల వ్యవసాయ మార్కెట్‌లోని మన అగ్రిటెక్ స్టోర్‌ను సందర్శించాలని కోరారు.

నులిపురుగుల నివారణకు అందరూ కృషి చేయాలి

- జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ సాంబశివరావు



నవతెలంగాణ-వరంగల్

నులిపురుగుల నివారణకు అందరూ కృషి చేయాలని వరంగల్ జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ సాంబశివరావు అన్నారు. మంగళ వారం జాతీయ నులిపురుగుల నివారణ కార్యక్రమం వరంగల్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయం సమావేశ మందిరంలో వైద్యాధికారులకు, సిబ్బందికి శిక్షణ నిర్వహించారు. జిల్లా వైద్య ఆరో గ్యశాఖాధికారి డాక్టర్ బి.సాంబశివరావు మాట్లా డుతూ జాతీయ నులిపురుగుల నివారణ కార్యక్రమం ఫిబ్రవరి 10, మాఅప్‌డే ఫిబ్రవరి 17 2025న నిర్వహించనున్నట్లు తెలిపారు .దీనికి సంబంధించిన మైక్రో యాక్షన్ ప్లాన్ తయారు చేసుకోవడం జరిగిందన్నారు. జిల్లాలో 1810 పాఠశాలలు, కళాశాలలు, అంగన్‌వాడీ సెంటర్లలో 18 1807 విద్యార్థిని విద్యార్థులు ఉన్నారు. వారికి ఈ సిబ్బంది ద్వారా ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీ చేస్తామని చెప్పారు. .వివిధ డిపార్టుమెంట్లు, స్వచ్ఛంద సంస్థలు, ప్రజలు స్వచ్ఛందంగా ఈ జాతీయ నులిపురుగుల నివారణ కార్యక్రమంలో పాల్గొనాలని కోరారు. ప్రతి మండల స్థాయిలో ప్రజలకు అవగాహన కల్పించాలని, జాతీయ నులిపురుగుల కార్యక్రమం విజయవంతం చేయాలని ఆదేశించారు. ఈకార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ సాంబశివరావు, డిప్యూటీ డీఎంహెచ్‌వోలు డాక్టర్ ప్రకాష్, డాక్టర్ మోహన్ సింగ్, ప్రోగ్రాం అధికారులు డాక్టర్ అర్చన, డాక్టర్ రవీందర్, డాక్టర్ విజయకుమార్, డబ్ల్యూహెచ్‌వో సర్వేలెన్సీ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ అతుల్, డిప్యూటీ డెమో అనిల్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

మాజీ ఎమ్మెల్యే ఆరూరి రమేష్‌కు పరామర్శ

నవతెలంగాణ-కాశిబుగ్గ



వర్ధన్నపేట నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే బీజేపీ రాష్ట్ర నాయకుడు ఆరూరి రమేష్‌ను మంగళవారం గ్రేటర్ వరంగల్ 14వ డివిజన్‌కు చెందిన వివిధ పార్టీల నాయకులు పరామర్శించారు. ఆరూరి రమేష్ తల్లి ఆరూరి వెంకటమ్మ అనారోగ్యంతో మరణించగా మంగళవారం గ్రేటర్ వరంగల్ 14వ డివిజన్‌కు చెందిన నాయకులు జనగామ జిల్లా స్టేషన్‌ఘన్‌పూర్ మండలంలోని ఉప్పుగల్ లో వెంకటమ్మ పార్థివదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే ఆరూరి రమేష్‌ను కలిసి తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈకార్యక్రమంలో వివిధ పార్టీలకు చెందిన డివిజన్ నాయకులు కేతిరి రాజశేఖర్, ముడుసు నరసింహ, బండి హరీష్, పత్రి రాజ పోషాలు, కొత్తకొండ రాజు, పత్రి సుభాష్, కేతిరి సమ్మక్క, రంగరాజు విజయ, అపర్ణ, రాజేష్, సౌరం రాజు కుమార్, తదితరులు పాల్గొన్నారు.

క్రీడలతో మానసిక ఉల్లాసం పెంపొందుతుంది

నవతెలంగాణ - గీసుగొండ



క్రీడలతో శరీర ధృడత్వంతో పాటు మానసిక ఉల్లాసం పెంపొందుతుందని పరకాల బీజేపీ ఇన్‌ఛార్జ్ ఖాళీప్రసాద్ అన్నారు. మండలంలోని గంగదేవిపల్లిలో సంక్రాంతి సందర్భంగా జిల్లా స్థాయి క్రికెట్ పోటీలు మడిశెట్టి రాజు, ఆర్గనైజ్ చేయగా ప్రథమ స్థానం కాశిబుగ్గ, ద్వితీయ స్థానం చంద్రయ్యపల్లి జట్లు కైవసం చేసుకున్నాయి. బీజేపీ రాష్ట్ర నాయకులు విజయచందర్‌రెడ్డి, పరకాల ఇన్‌ఛార్జ్ ఖాళీప్రసాద్ విజేతలకు ట్రోఫీని ప్రధానం చేసి మాట్లాడారు. టోర్నమెంట్ ఆర్గనైజ్ చేసిన మాడిశెట్టి రాముడిని కొనియాడారు. ఈకార్యక్రమంలో పగడాల రాజ్‌కుమార్, చొక్కం శ్రీనివాస్, నిమ్మగడ్డ విక్రమ్, కూతురు రాజు, రహ్మతుల్లా తదితరులు పాల్గొన్నారు.

ఎనుమాముల మార్కెట్ కమిటీపై కాంగ్రెస్‌లో రుసరుసలు

- పార్టీకి సంబంధం లేని వ్యక్తులు డైరెక్టర్లు..
- 'తూర్పు'లో గరం.. గరం..

నవతెలంగాణ-వరంగల్‌ప్రాంతీయప్రతినిధి:

ఆసియా ఖండంలోనే అతిపెద్ద మార్కెట్‌గా ప్రసిద్ధిగాంచిన వరంగల్ ఎనుమాముల మార్కెట్ పాలకవర్గం ప్రకటనపై కాంగ్రెస్ పార్టీలో తీవ్ర అసంతృప్తి వ్యక్తమవుతుంది. ఒకవైపు చైర్‌పర్సన్ పదవి కోసం వర్ధన్నపేట నియోజకవర్గ కాంగ్రెస్ కో-ఆర్డినేటర్ నమిండ్ల శ్రీనివాస్ ఆశిస్తుండగా, మరోవైపు వైస్‌చైర్మన్‌గా ఎంపిక చేసిన బండి జనార్ధన్‌కు కాంగ్రెస్ పార్టీతోనే సంబంధం లేదని వరంగల్ తూర్పు నియోజకవర్గ కాంగ్రెస్ శ్రేణులు మండిపడుతున్నాయి. ఇదిలావుంటే దయానంద్‌కాలనీకి చెందిన వ్యాపారి రాంబాబు బిజెపి నాయకుడని, అలాంటి వ్యక్తికి డైరెక్టర్‌గా ఎంపిక చేయడమేమిటీ ? అని కాంగ్రెస్ నేతలు ప్రశ్నిస్తున్నారు. శాసనసభ ఎన్నికల్లో బిజెపి అభ్యర్థి గెలుపు కోసం పనిచేసిన వ్యక్తిని డైరెక్టర్‌గా నియమించడం సర్వత్రా చర్చనీయాంశంగా మారింది. పాలకవర్గంలో రైతాంగ సమస్యలు, వ్యాపార సమస్యలపై అవగాహన వున్న రైతులు, వ్యాపారులు సభ్యులుగా వుండాల్సి వుండగా మార్కెట్ కమిటీలు రాజకీయ పునరావాస కేంద్రాలుగా మార్చివేయడం పట్ల తీవ్ర విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఈసారి పాలకవర్గంలో నలుగురు వ్యాపారులకు అవకాశం దక్కింది. వైస్‌చైర్మన్ బండి జనార్ధన్ మిర్చి వ్యాపారి, రాంబాబు, గజ్జెల శ్యాంసుందర్‌లు అడ్తీ వ్యాపారులు కాగా, దుగ్యాల గోపాల్‌రావు పత్తి వ్యాపారి. గతంలో డైరెక్టర్లుగా ఇద్దరు వ్యాపారులకే అవకాశముండేది. ఈసారి నలుగురికి పాలకవర్గంలో ఛాన్స్ ఇవ్వడం గమనార్హం. కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం పనిచేసిన అంకితభావం కలిగిన కాంగ్రెస్ నేతలకు అవకాశం దక్కకపోవడం పట్ల పార్టీ శ్రేణుల్లో తీవ్ర అసంతృప్తి వ్యక్తమవుతుంది.



- ఒకవైపు 'నమిండ్ల' పట్టు.. మరోవైపు కాంగ్రెస్‌లో సిగపట్లు..

వర్ధన్నపేట నియోజకవర్గం నుండి కాంగ్రెస్ పార్టీ టికెట్‌నాశించి భంగపడ్డ ఆనియోజకవర్గ కో-ఆర్డినేటర్ నమిండ్ల శ్రీనివాస్ ఎనుమాముల మార్కెట్ చైర్మన్‌గిరిని ఆశిస్తున్నట్లు పార్టీ వర్గాల్లో ప్రచారం జరుగుతుంది. అందుకే పాలకవర్గాన్ని ప్రకటించడంలో తీవ్ర జాప్యమైనట్లు పార్టీలో చర్చ సాగుతుంది. వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు కాంగ్రెస్ పార్టీ నేత పులి అనిల్‌కుమార్ సతీమణి ఎర్ర ప్రియాంకకు మద్దతు పలకడం, ఇతర ఎమ్మెల్యేలు కూడా మద్దతునిచ్చినట్లు తెలుస్తుంది. దీంతో ఇప్పటికే ఎనుమాముల మార్కెట్ కమిటీ పాలకవర్గాన్ని రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా ప్రకటించింది. ఎనుమాముల మార్కెట్ కమిటీ ఛైర్‌పర్సన్‌గా ఎర్ర ప్రియాంక, వైస్ ఛైర్మన్‌గా బండి జనార్ధన్‌తోపాటు మరో 12 మంది డైరెక్టర్లను నియమించారు. టీచర్ ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ అమలులో వుండడంతో పాలకవర్గం బాధ్యతలు స్వీకరించడానికి అడ్డంకిగా మారింది. ఈ క్రమంలో 'నమిండ్ల' ఎనుమాముల మార్కెట్ కమిటీ చైర్మన్‌గిరీ కోసం ఇంకా తీవ్రంగా ఒత్తిడి తెస్తున్నట్లు ప్రచారం జరుగుతుంది.

- 'తూర్పు'లో గరం.. గరం..

వరంగల్ ఎనుమాముల మార్కెట్ పాలకవర్గంలో వరంగల్ తూర్పు నియోజకవర్గం నుండి ఖిలావరంగల్‌కు చెందిన బండి జనార్ధన్‌ను వైస్‌చైర్మెన్‌గా నియమించడంపై 'తూర్పు' కాంగ్రెస్ పార్టీ శ్రేణులు తీవ్ర అసంతృప్తిని, ఆగ్రహాన్ని వ్యక్తం చేస్తున్నాయి. 'తూర్పు' నియోజకవర్గానికి రాష్ట్ర దేవాదాయ, అటవీ శాఖ మంత్రి కొండా సురేఖ ప్రాతినిధ్యం వహిస్తున్నారు. ఎనుమాముల మార్కెట్ కమిటీ వైస్‌చైర్మన్‌గా తన ప్రధాన అనుచరుడైన నవీన్‌రాజ్‌కు సమీప బంధువైన బండి జనార్ధన్‌ను వెస్‌చైర్మెన్ పదవి ఇవ్వడంపై 'తూర్పు' కాంగ్రెస్ శ్రేణుల్లో తీవ్ర అసంతృప్తి వ్యక్తమవుతుంది. నియోజకవర్గంలో ఇప్పటికే నవీన్ పెత్తనం అధికమైందన్న భావనలో పార్టీ కోసం దశాబ్దాలుగా పనిచేస్తున్న సగటు కాంగ్రెస్ కార్యకర్తల్లో వుంది. పార్టీ గెలుపు కోసం అహర్నిశలు పనిచేస్తే, మమ్మల్ని కాదని, బీఆర్‌ఎస్ నుండి వచ్చిన నవీన్‌కు అత్యధికంగా ప్రాధాన్యతనివ్వడం పట్ల పార్టీ శ్రేణులు జీర్ణించుకోలేకపోతున్నాయి. బండి జనార్ధన్‌కు ఉన్న అర్హత ఏమిటీ ? మాకు లేని అర్హత ఏమిటీ ? అని పలువురు కాంగ్రెస్ నేతలు ప్రశ్నిస్తున్నారు. 'కొండా'కు అత్యంత సన్నిహితుడైన నవీన్‌రాజ్, తన సమీప బంధువు బండి జనార్ధన్‌కు వైస్‌చైర్మెన్ పదవి ఇప్పించుకున్నాడని పార్టీ వర్గాల్లో బహిరంగంగానే చర్చ జరుగుతుంది.

పేటకు దిక్కు ఎర్రబెల్లేనా..?

- నాయకుడు లేడని గులాబీల్లో దిగులు..!

నవతెలంగాణ-వర్ధన్నపేట



వర్ధన్నపేట బీఆర్‌ఎస్ పార్టీ కార్యకర్తలు తెగిన గాలిపటంలా ఉన్నారు. వరంగల్ జిల్లా వర్ధన్నపేట నియోజకవర్గంలో బీఆర్‌ఎస్ ద్వితీయ శ్రేణి నాయకులు, కార్యకర్తలకు నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ ఎవరూ లేరని ఆందోళన చెందుతున్నారు. అటు అధికార కాంగ్రెస్ పార్టీ వైపు వెళ్లలేక ఇటు బిజెపి వైపు మొగ్గు చూపలేక గులాబీ జెండానే నమ్ముకున్న పూర్వకార్యకర్తలు వచ్చే స్థానిక సంస్థలఎన్నికల్లో తమకు దిక్కేవరా అంటూ అయోమయానికి గురవుతున్నారు. వర్ధన్నపేట నియోజకవర్గంలో గత పది సంవత్సరాలుగా ఫుల్ జోష్‌లో ఉన్న బీఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలకు అప్పుడున్న మాజీ ఎమ్మెల్యే పార్టీ మారడంతో పాటు మరో నాయకుడు మార్నేనిని నమ్ముకున్నప్పటికీ మార్నేని అధికార పార్టీకి వెళ్లడంతో నేతలను నమ్ముకున్న కార్యకర్తలు ఎటు వెళ్లలేక కక్కలేని, మింగలేని స్థితిలో మదన పడుతున్నారు. గత రెండు పర్యాయాలుగా ఎమ్మెల్యేగా పనిచేసి ఉన్న బీఆర్‌ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే ఆరూరి రమేష్ నాయకత్వంలో స్థానిక సంస్థల్లో సర్పంచ్, ఎంపీటీసీ లతోపాటు మున్సిపాలిటీ ఎన్నికల్లో గ్రామాల్లో పార్టీ ఊహించిన విధంగా ఆరూరి నాయకత్వంలో బలోపేతమైంది. అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ఊహించని విధంగా కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టడం వర్ధన్నపేట ఎమ్మెల్యేగా కేఆర్ నాగరాజు గెలుపొంది వర్ధన్నపేటలో కాంగ్రెస్ జెండాను ఎగురవేయడంతో గులాబీ కార్యకర్తల ఆశలు సన్నగిల్లాయి. పార్టీ అధికారం కోల్పోవడంతో పాటు మాజీ ఎమ్మెల్యే పార్టీ మారడంతో కార్యకర్తలకు ఊహించని దెబ్బ పడినట్లు అయింది. మాజీ ఎమ్మెల్యే ఆరూరి రమేష్ బీఆర్‌ఎస్‌ను వీడి బిజెపిలోకి వెళ్లడంతో కార్యకర్తలను పట్టించుకునే వారు కరువయ్యారు. ఐనవోలు కు చెందిన ఉమ్మడి జిల్లా డీసీసీబీ చైర్మన్ మార్నేనేని రవీందర్ రావునే నమ్ముకున్న కార్యకర్తలకు సైతం నిరుత్సాహం మిగిలింది. మార్నేని అధికార కాంగ్రెస్ పార్టీలోకి రావడంతో వర్ధన్నపేట నియోజకవర్గంలోని వర్ధన్నపేట, పర్వతగిరి, ఐనవోలు, హనుమకొండ, హసన్‌పర్తి మండలాలలో కార్యకర్తలను పట్టించుకునే నాథుడే కరువయ్యారు. నియోజవర్గంలోని మండలాలతో పాటు గ్రామాలలోని క్యాడర్‌ను ఎవరు పట్టించుకోవడంలేదని, రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో తమకు దిక్కెవరని మనోవేదనకు గురవుతున్నారు. ఇదిలా ఉండగా ఇటీవల పాలకుర్తి నియోజకవర్గం, మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు పాలకుర్తిలో ఓటమి పాలైనప్పటికీ రాజకీయ ఓనమాలు నేర్పిన వర్ధన్నపేటకు మళ్లీ ఎర్రబెల్లి దయాకర్ రావు వస్తున్నట్లు ఊహాగానాలు వినిపిస్తున్నాయి. వర్ధన్నపేట నియోజకవర్గంలో గతంలో అనేక పర్యాయాలు ఎమ్మెల్యేగా, ఎంపీగా చేసిన ఎర్రబెల్లి దయాకర్ రావు మండలాల్లో తిరుగుతూ కార్యకర్తల కష్టసుఖాల్లో పాల్గొంటూ పరామర్శలతో పాటు పలు కార్యక్రమాల్లో పాల్గొంటున్నారు. కార్యకర్తలకు చేదోడువాదోడుగా ఉండడంతోకార్యకర్తలు కొంత ఊపిరి పీల్చుకుంటున్నారు. పలు కార్యక్రమాలకు హాజరై నిరుత్సాహంగా ఉన్న కార్యకర్తలను కొంత జోష్ నింపే ప్రయత్నం చేస్తున్నారు. ఎర్రబెల్లి దయాకర్ రావు వర్ధన్నపేటలో గతంలో టీడీపీ అధికారంలో ఉండగా వర్ధన్నపేటకు ఎదురులేని వ్యక్తిగా నిలిచారు. నాటి కాంగ్రెస్ ప్రభుత్వంలో దివంగత నేత వైఎస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రి ఉన్న కాలంలో రాయపర్తి, వర్ధన్నపేట, పర్వతగిరి మండలాలతో కలిపి ఉన్న నియోజకవర్గాన్ని పునర్విభజనలో భాగంగా నాలుగు ముక్కలైంది. డిలిమిటేషన్ ప్రక్రియలో వర్ధన్నపేట ఎస్సీకి రిజర్వు కాగా ఎర్రబెల్లి దయాకర్ రావు వర్ధన్నపేటను వీడి పాలకుర్తి నియోజకవర్గంలో జనరల్ స్థానానికి పోటీ చేసి గెలుపొందారు. నాటి నుంచి ఎస్సీ రిజర్వుగా ఉన్న వర్ధన్నపేటలో మాజీ మంత్రి కెసిఆర్ నాయకత్వంలోనే స్థానిక కార్యకర్తలను కలుస్తున్నారు. వచ్చే అసెంబ్లీ నాటికి ఎస్సీ స్థానం మారి జనరల గా మారొచ్చనే ప్రచారం జోరుగా సాగుతోంది.

మళ్ళీ వర్ధన్నపేటకు ఎర్రబెల్లి వస్తేనే కార్యకర్తలకు అండగా నిలుస్తారని కార్యకర్తలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. పూర్వ వైభవం కార్యకర్తల్లో నింపుతోందని పలువురు కార్యకర్తలు భావిస్తున్నారు. ఏది ఏమైనా వర్ధన్నపేట నియోజకవర్గానికి ఇన్‌ఛార్జ్ లేకపోవడంతో పాటు కార్యకర్తల కష్టసుఖాల్లో పాలుపంచుకునే కార్యకర్త నాయకుడు లేక పోవడాన్ని జీర్ణించుకోలేకపోతున్నారు. ప్రస్తుతం మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు పలు గ్రామాలలో సంవత్సర కాలంగా కార్యకర్తల మధ్య ఉంటుండడంతో మళ్లీ వర్ధన్నపేటకు దిక్కు ఎర్రబెల్లి ఉంటాడని గులాబీ కార్యకర్తలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

అసబద్ధంగా మున్సిపాలిటీలో విలీనం..

- రేషన్ దుకాణాల వద్ద సంతకాలతో తప్పుడు తీర్మాణాలు
- నిబంధనలకు విరుద్ధంగా ఎంపీటీసీల స్థానాలు కేటాయింపు
- అధికార పార్టీలో అసమ్మతి ఎమ్మెల్యే.. నిధులెక్కడి నుంచి తెస్తాడు..?
- విలీనం..పునర్విభజన లోపభూష్టం అంటూ 'పెద్ది' ఆగ్రహం..

నవతెలంగాణ-నర్సంపేట



నర్సంపేట మున్సిపాలిటీలో 8 గ్రామాల విలీనం, ఎంపీటీసీల స్థానాల పునర్విభజన అసబద్ధం.. లోపభూష్టం..నిబంధనలకు విరుద్ధంగా ఉందని మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి అన్నారు. మంగళవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో పెద్ది మాట్లాడుతూ మున్సిపాలిటీలో గ్రామాలను విలీనం చేసే ప్రక్రియ ప్రజల భాగస్వామ్యం లేకుండా పూర్తిగా అడ్డదిడ్డంగా సాగిందన్నారు. రేషన్ దుకాణాలలో ప్రజల సంతకాలను ఫోర్జరీ చేసి గ్రామ సభల తీర్మాణాలుగా చిత్రీకరించారన్నారు. ఎమ్మెల్యే నిర్ణయం మేరకు అధికారులు గెజిట్ విడుదల చేసి గ్రామాల ప్రజలకు తీరని అన్యాయం చేశారన్నారని విమర్శించారు. గ్రామాలను విలీనం చేసి కూలీలకు ఉపాధి హామీ పథకం, ఆత్మీయ భరోసా పథకాలకు దూరం చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రెవెన్యూ నోటిఫైడ్ చేశాకే గ్రామాలను విలీనం చేయాల్సి ఉండగా ఏకపక్షంగా ఎమ్మెల్యే అధికారులపై ఒత్తిడి చేసి విలీనం చేశాడన్నారు. చెన్నారావుపేట మండలంలో అంతర్లీనంగా ఉన్న పాతముగ్దుంపురం గ్రామాన్ని కిందటి ప్రభుత్వంలోనే ముగ్దుంపురం రెవెన్యూ గ్రామం నుంచి వేరు చేశామని ఈ మేరకు జీవో 260 ద్వారా సీసీఎల్‌ఏ గెజిట్ విడుదల చేసిందని గుర్తు చేశారు. దీనిని అమలు చేయకుండా ఇటీవల ఎంపీటీసీ పునర్విభజనలో పాత ముగ్దుంపురం గ్రామాన్ని భౌగోళికంగా దూరమైన గురిజాల ఎంపీటీసీ స్థానంలో కలుపడం విడ్డూరంగా ఉందన్నారు. ఇప్పుడది రాష్ట్రంలోనే 7,400 జనాభా కలిగిన ఎంపీటీసీ స్థానంగా నిలిచిందన్నారు. ఒక ఎంపీటీసీ పరిధిలో 3,500 జనాభాకు మించి ఉన్నట్లయితే మరో ఎంపీటీసీ స్థానం పెంచాల్సి ఉండగా ఇందుకు విరుద్ధంగా రాజకీయ లబ్ది కోసం గురిజాలలో కలిపారన్నారు. ముత్తోజీపేట రెవెన్యూ గ్రామ పరిధిలోని ఇప్పల్‌తండాను ఇటుకాలపెల్లి ఎంపీటీసీ స్థానంలో కలుపడం కూడా నిబంధనలను కాలరాయడమే అవుతుందన్నారు. రాజుపేట ఏజెన్సీ గ్రామం తర్వాత ఉన్న ముత్తోజీపేట గ్రామాన్ని మున్సిపాలిటీలో విలీనం చేయడం కూడా తప్పిదేమే అవు తుందన్నారు. ముత్తోజీపేటకు రవాణ మార్గం ఎక్కడి నుంచి ఉందో ఎమ్మెల్యే చెప్పాలన్నారు. నర్సంపేట మున్సిపాలిటీ తమ గ్రామాలను విలీనం చేయాలని అక్కడి ప్రజలు ఏమైన అడిగారా అని ప్రశ్నించారు. ప్రజాభిష్టానానికి భిన్నంగా విలీనం ప్రక్రియ చేపట్టారన్నారు. గ్రామలను విలీనం చేయడం వల్ల నిధులు ఎక్కువ వస్తాయని తప్పుడు ప్రచారాలు చేశారని తెలిపారు. ఇక్కడి ఎమ్మెల్యే అధికార పార్టీనా..లేదా అసమ్మతి ఎమ్మెల్యేనా తెలియని పరిస్థితి ఉందని ఎద్దేవాజేశారు. ఇప్పటి వరకు ముఖ్యమంత్రితో సఖ్యతే లేదని, మున్సిపాలిటీ శాఖ ఆయన వద్దే ఉండగా నిధులు ఎక్కడి నుంచి ఎలా తెస్తాడో చెప్పాలన్నారు. విలీనంపై గ్రామ సభలు లేవు.. రెండు శాఖల అధికారుల సమీక్షలు నిర్వహి ంచకుండానే ఏకపక్షంగా చేయడానికి మతలబు దాగి ఉందన్నారు. గ్రామాల్లో ఉన్న వేలాది ఎకరాల అసైన్డ్ భూములపై ఇక్కడి ముఠా కన్నుపడిందని వాటిని కొల్లగొట్టడం కోసమే ఈవిలీన డ్రామా ఆడుతున్నారని దుయ్యబట్టారు. అసంబద్ధమైన విలీనం, ఏడు ఎంపీటీసీ డీలిమిటేషన్‌పై జిల్లా కలెక్టర్ బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. ఈసమావేశంలో బీఆర్‌ఎస్ నాయకులు రాయిడి రవీందర్‌రెడ్డి, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ మునిగాల వెంకట్‌రెడ్డి, బీఆర్‌టీయూ జిల్లా అధ్యక్షులు గోనె యువరాజు, నామాల సత్యనారాయణ, కోమండ్ల గోపాల్‌రెడ్డి, నాగిశెట్టి ప్రసాద్, కొడారి రవి, మచ్చిక నర్సయ్య భూక్య వీరన్న, ఈర్ల నర్సింహా రాములు తదితరులు పాల్గొన్నారు.

సీనియర్ దస్తావేజులేఖరి రుద్ర లింగమూర్తి మృతి

నవతెలంగాణ-నర్సంపేట



సీనియర్ దస్తావేజులేఖరి రుద్ర లింగమూర్తి(86) మృతి చెందాడు. పట్టణంలోని ఆయన నివాస గృ హంలో కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ మంగ ళవారం తెల్లవారు జామున లింగమూర్తి తుది శ్వాస విడిచాడు. లింగమూర్తి సుదీర్ఘ కాలంగా దస్తావేజులేఖరిగా, సౌమ్యుడిగా ఈప్రాంత ప్రజలకు సుపరిచితుడు. ఆయన మరణం పట్ల పలువురు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. భౌతికాయాన్ని సందర్శించి పూలమాలతో నివాళులర్పించి ఆయన కుమారుడు రుద్ర శ్రీనివాస్, అల్లుడు మాజీ కౌన్సిలర్ మండల శ్రీనివాస్, సోదరుడు రుద్ర ఓంప్రకాష్, కుటుంబ సభ్యులను ఓదార్చారు. మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి, బీఆర్‌ఎస్ నాయకులు డాక్టర్ లెక్కల విద్యాసాగర్ రెడ్డి, పట్టణ పద్మశాలి సంఘం అధ్యక్షులు రుద్ర ఓంప్రకాష్, బీఆర్‌టీయు జిల్లా అధ్యక్షులు గోనె యువరాజు, రామవరం మాజీ సర్పంచ్ కొడారి రవి, నాగిశెట్టి ప్రసాద్, ఎండీ.పాషా, బండి రమేష్, మద్దెల సాంబయ్యలు నివాళులర్పించి అంతక్రియల్లో పాల్గొన్నారు.

నగరంలో మైనర్ బాలికపై అత్యాచారం

నవతెలంగాణ-వరంగల్

వరంగల్ నగరం మిల్స్‌కాలనీ పోలీస్‌స్టేషన్ పరిధిలో ఓమైనర్ బాలికపై అత్యాచారం చేసిన వ్యక్తి పై మిల్స్‌కాలనీ పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదు చేశామని పోలీసులు తెలిపారు. వరంగల్ డివిజన్‌లో ఇంటర్మీడియట్ చదు వుతున్న 16 సంవత్సరాల బాలికపై చింతల్ కు చెందిన ఓ పేయింటర్ గత రెండు సంవత్సరాలుగా తరుచుగా అత్యాచారానికి పాల్పడ్డారని, ఏడు నెలల గర్భవతి కావడంతో తల్లిదండ్రులకు బాలిక తెలియజేయడంతో బాధితురాలి తండ్రి మిల్స్‌కాలనీ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. వైద్య పరీక్షల నిమిత్తం ఆస్పత్రికి తరలించామని పోలీసులు తెలిపారు. నిందితుడిని అదుపులోకి తీసుకొని విచారణ చేపడుతున్నామని పోలీసులు తెలిపారు.

ఎన్‌హెచ్‌ఆర్‌సీ జిల్లా అధికార ప్రతినిధిగా నర్మెట యాదగిరి నియామకం

నవతెలంగాణ-చెన్నారావుపేట



జాతీయ మానవ హక్కుల కమిటీ జిల్లా అధికార ప్రతినిధిగా చెన్నారావుపేటకు చెందిన నర్మెట యాదగిరిని నియమిస్తూ వరంగల్ జిల్లా అధ్యక్షులు నల్ల రవికిరణ్, జిల్లా ప్రధాన కార్యదర్శి సంఘం రమేష్‌లు తెలిపారు. ప్రజా సమస్యలపై అవగాహన కలిగిన సామాజిక ఉద్యమకారుడు నర్మెట యాదగిరిని గుర్తించి ఈపదవిని అప్పగించినట్లు తెలిపారు. ఈసందర్భంగా జిల్లా అధికార ప్రతినిధిగా నియామకమైన నర్మెట యాదగిరి మాట్లాడుతూ తనకు ఈ బాధ్యతలు అప్పగించిన రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మొగుళ్ళ భద్రయ్య, రాష్ట్ర కమిటీ సభ్యులు గోరపూడి భాస్కరరావు, గ్రేటర్ వరంగల్ ప్రధాన కార్యదర్శి కోమాండ్ల శ్రీనివాస్, జిల్లా అధ్యక్షులు రవికిరణ్, జిల్లా ప్రధాన కార్యదర్శి రమేష్, జిల్లా ఉపాధ్యక్షులు దిలీప్, నల్లబెల్లి మండల అధ్యక్షులు కిషోర్ తదితరులకు కృతజ్ఞతలు తెలిపారు.

మాజీ ఎమ్మెల్యే అరూరి రమేష్‌కు నాయకుల పరామర్శ..

నవతెలంగాణ-పర్వతగిరి



జనగామ జిల్లా జఫర్‌గడ్ మండలం ఉప్పుగల్ గ్రామంలో వర్ధన్నపేట మాజీ ఎమ్మెల్యే ఆరూరి రమేష్ తల్లి ఆరూరి వెంకటమ్మ మరణించగా పర్వతగిరి మాజీ ఎంపీటీసీ మాడుగుల రాజు, బీజేపీ జిల్లా నాయకులు పట్టాపురం ఏకాంతంగౌడ్, బీఆర్‌ఎస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు చింతల శ్రీనివాస్, ఇస్లావత్ రాజేందర్ (కానిస్టేబుల్) తదితరులు మాజీ ఎమ్మెల్యే రమేష్‌ను పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు.

జీపీ మల్టీపర్పస్ వర్కర్ కుటుంబానికి చేయూత

నవతెలంగాణ-పర్వతగిరి



మండలంలోని చింతనెక్కొండ గ్రామపంచాయతీ కార్యాలయంలో మల్టీపర్పస్ వర్కర్‌గా పనిచేస్తున్న తాళ్ళ ప్రభాకర్ ఇటీవల అనారోగ్యంతో మరణించగా మంగళవారం నెక్కొండ గ్రామీణ హితకారిణి సేవా సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు, చింత నెక్కొండ బ్రాంచి చైర్మన్ గటిక మల్లయ్య బాధిత కుటుంబసభ్యులను పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు. అనంతరం ఆర్థిక సాయం అందించారు. ఈకార్యక్రమంలో ఆయనతో పాటు ఎమ్మార్పీఎస్ గ్రామ అధ్యక్షుడు యాకూబ్ తదితరులు పాల్గొన్నారు.

క్యాన్సర్‌పై అవగాహన సదస్సు

నవతెలంగాణ-వరంగల్

క్యాన్సర్ వ్యాధి నివారణను నివారించేందుకు మంగళ వారం వరంగల్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ సాంబశివరావు కార్యాలయం సమావేశ మందిరంలో వైద్యాధికారులకు, సిబ్బందికి వరల్డ్ క్యాన్సర్‌డేపై అవగాహన సదస్సు నిర్వహించారు .జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ సాంబశివరావు మాట్లాడారు. డిప్యూటీ డీఎంహెచ్‌వోలుడాక్టర్ ప్రకాష్, డాక్టర్ మోహన్‌సింగ్ ,ప్రోగ్రాం అధికారులు డాక్టర్ అర్చన, డాక్టర్ రవీందర్, డాక్టర్ విజయ కుమార్, డబ్ల్యూహెచ్‌వో సర్వేలెన్సీ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ అతుల్, డిప్యూటీ డెమో అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
2
హనుమకొండ
బుధవారం | ఫిబ్రవరి 05, 2025 | www.navatelangana.com

బడ్జెట్‌లో వ్యవసాయ, కార్మిక రంగాలకు అన్యాయం

- సీపీఐ(ఎం) మండల కార్యదర్శి రాములు



నవతెలంగాణ-హసన్‌పర్తి

కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో తెలంగాణ రాష్ట్రం లోని వ్యవసాయ, కార్మిక రంగాలకు అట్టడుగువర్గ దళిత జాతులకు, విద్యార్థి లోకానికి తీవ్రనష్టం కలిగించే విధంగా ఉందని హసన్‌పర్తి సీపీఐ(ఎం) మండల కార్యదర్శి గుమ్మడి రాజుల రాములు అన్నారు. మంగళవారం హసన్‌పర్తి మండలం భీమారం బస్టాండ్ సెంటర్‌లో సీపీఐ(ఎం)ఆధ్వర్యంలో కేంద్ర బడ్జెట్ పత్రాలను దహనం చేశారు. ఈ సందర్భంగా రాములు మాట్లాడుతూ భారత దేశంలోని 67శాతం మంది ప్రజలు వ్యవసాయరంగంపై ఆధారపడి జీవిస్తున్నారని,రైతులు పండించిన పంటలకు సరైన గిట్టుబాటు ధర కల్పించాలని కోరారు. గతంలో దేశ రైతాంగం మొత్తం ఢిల్లీకేంద్రంగా ఉద్యమాలు చేసినా,మోడీ ప్రభుత్వానికి చీమకుట్టినట్టైనా లేదన్నారు. కేంద్ర ప్రభుత్వం వ్యవసాయరంగానికి పూర్తిగా మొండిచేయి చూపించి, వ్యవసాయ సబ్సిడీలను పూర్తిగా ఎత్తివేసే దిశగా అడుగులు వేస్తుందన్నారు. అదేవిధంగా ఆహార భద్రతకు సంబంధించి బడ్జెట్‌లో అతితక్కువ నిధులు కేటాయించారని,ఎరువుల సబ్సిడీలు కూడా బడ్జెట్లో తగ్గించారన్నారు. ఏడాదికి రూ.12 లక్షల ఆదాయ పన్ను ఎత్తివేయడం వల్ల సామాన్య వర్గాలకు ఒరిగింది ఏమీ లేదని,కేవలం ఉన్నత వర్గాలకే ఈ బడ్జెట్ కేటాయించిందని వారు కేంద్ర ప్రభుత్వంపై మండిపడ్డారు. తెలంగాణ రాష్ట్రానికి నిధులకు ఏమాత్రం కేటాయించకుండా రాష్ట్రంలోని కార్మిక, రైతులకు తీరని అన్యాయం చేశారని, విద్య ఉద్యోగ ఉపాధి రంగాలకు, దళితులకు అభ్యున్నత కొరకు ఈ బడ్జెట్‌లో అతితక్కువ కేటాయించడం ఆ వర్గాలకు అన్యాయం చేసినట్టేనని తెలిపారు.

ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) పార్టీ మండల కమిటీ సభ్యులు మంద సుచందర్, వేలు సుమన్, వేలు రజిత, జూకంటి పద్మ, రజిత, సుకన్య, యశోద, మంజుల తదితరులు పాల్గొన్నారు.

ఒత్తిడిని దూరం చేసేలా టెలిమానస్ సేవలు



నవతెలంగాణ-కమలాపూర్

విద్యార్థులు పరీక్షల సమయంలో దూరం చేసేలా టెలిమానస్ సేవలు ద్వారా ఒత్తిడిని తగ్గించుకోవచ్చని సైకియాట్రీస్టు డాక్టర్ ప్రహసత్ తెలిపారు. మంగళవారం మండలంలోని ఎంజేపీ బాలుర జూనియర్ కళాశాల విద్యార్థులు పరీక్షల సమయంలో ఒత్తిడిని జయించే విధానాలను విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు భయపడుతూ చదివితే చదివిన విషయాలను మరిచిపోయే ప్రమాదం భయంలేకుండా పరీక్షలు రాయాలని, ఏదైనా సమస్య వచ్చినప్పుడు టెలిమానస్ 14416 కి కాల్ చేసి మీ సమస్యలను పరిష్కరించుకోవచ్చు అన్నారు. డాక్టర్ నాగరాజు మాట్లాడుతూ విద్యార్థులు మీకేమైనా సమస్యలు ఉంటే ప్రతినెల మొదటి మంగళవారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రము కమలాపూర్ నందు సైకియాట్రిస్ట్ డాక్టర్ ప్రహసిత్ అందుబాటులో ఉంటారన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ కవితా రెడ్డి, లెక్చరర్స్, సోషల్ వర్కర్ నరేష్ తదితరులు పాల్గొన్నారు.

ఆడ పిల్లలను రక్షించండి



నవతెలంగాణ-శాయంపేట

మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆశాడే కార్యక్రమాన్ని పురస్కరించుకొని వైద్యసిబ్బంది, ఆశా వర్కర్లు బేటి బచావో బేటి పడావో కార్యక్రమంపై ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యులు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ఆడపిల్లలను రక్షించాలని, ఆడపిల్లలను ఉన్నతమైన చదువులను చదివించాలని తెలిపారు. ఈ నెల 10 నుంచి 17 వరకు జరిగే నులిపురుగుల నివారణ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. అనంతరం కుష్టువ్యాధిపై అవగాహన కల్పిస్తూ కుష్టి వ్యాధి నివారణ కోసం అందరితో ప్రతిజ్ఞ చేయింఆచరు. ఈ కార్యక్రమంలో వైద్య ఆరోగ్య సిబ్బంది, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

విద్యార్థులకు నోట్‌బుక్స్ పంపిణీ

నవతెలంగాణ-హసన్‌పర్తి

కిట్స్ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో హసన్‌పర్తి దళితవాడలోని ప్రభుత్వ ప్రైమరీ పాఠశాల విద్యార్థులకు నోటుబుక్స్, పెన్నులు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు నాగమళ్ళ సుధీర్ మాట్లాడుతూ పిల్లలు మంచి క్రమశిక్షణతో చదువుకొని తల్లిదండ్రులు, గురువుల పేరు నిలబెట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు బొక్క కుమార్, సభ్యులు కాలె యాదగిరి, కీర్తి సూరయ్యమండల భిక్షపతి,చెన్నూరి సత్యనారాయణ, గుండమీది భాస్కర్, హెచ్ఎం, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

గడ్డి విత్తనాల ఉత్పత్తిపై అవగాహన పెంచుకోవాలి



నవతెలంగాణ-భీమదేవరపల్లి

రైతులు గడ్డి విత్తనాల ఉత్పత్తిపై అవగాహన పెంచుకో వాలని ఐఎంఆర్ న్యూఢిల్లీ సైంటిస్ట్ డాక్టర్ హెచ్ఎస్.జాట్ అన్నారు మండలంలోని ముల్కనూర్ సహకార మహిళా డైరీ ఆవరణలోగడ్డివిత్తనాల ఉత్పత్తిపై రైతులకు అవగాహన సమావేశం మంగళవారం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు పశుగ్రాసం కోసం తామే గడ్డివిత్తనాలను ఉత్పత్తి చేసుకోవాలన్నారు. పశుగ్రాసాన్ని ఖర్చులేకుండా తయారు చేసుకోవడం వల్ల ఆర్థికంగా అభివద్ధి చెందవచ్చునన్నారు. అనంతరం ఫీల్డ్ విజిట్ చేసి సలహాలు సూచనలు అందించారు.

ఈ కార్యక్రమంలో డెయిరీ అధ్యక్షురాలు బుర్ర ధనశ్రీ, జనరల్ మేనేజర్ మార్పాటి భాస్కర్‌రెడ్డి, సీనియర్ సైంటిస్ట్ డాక్టర్ ఉపేందర్‌కుమార్, ఎన్డిడిబి సీనియర్ మేనేజర్ సునీల్ కుమార్, ఎన్డిడిబి మేనేజర్ వినోద్, ఊకే ప్రొడక్షన్స్ అండ్ సీడ్స్ అసిస్టెంట్ మేనేజర్ దీప, బెనివాల్, రైతులు సిబ్బంది పాల్గొన్నారు

సీజనల్ వ్యాధుల పట్ల జాగ్రత్త వహించాలి



నవతెలంగాణ-ధర్మసాగర్

సీజనల్ వ్యాధుల పట్ల మండల ప్రజలు జాగ్రత్త వేయించి సూచి శుభ్రత పాటించి తగుజాగ్రత్తలు తీసుకోవాలని మెడికల్ ఆఫీసర్ డాక్టర్ గోపీనాథ్ మంగళవారం మండల కేంద్రంలో భేటీబచావో బెటీపడావో కార్యక్రమంలో భాగంగాజిల్లా కలెక్టర్, డిఎం హెచ్ఓల పిలుపు మేరకు పిహెచ్‌సీ నుండి మెయి న్‌రోడ్ చౌరస్తా వరకు నినాదాలుచేస్తూ ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా డాక్టర్ గోపీనాథ్ మాట్లాడుతూ ఆడపిల్లలకు 18 ఏళ్లనిండిన వారికే వివాహా లు చేయాలని, భ్రూణ హత్యలు చేయవద్దన్నారు. లింగ నిర్ధారణ పరీక్షలు చేయరాదని అల చేసినట్లు తెలిస్తే మాకు సమాచారం ఇవ్వాలని లేక 1098 కు సమాచారం ఇవ్వాలని చెప్పారు. సీజనల్‌వ్యాధుల పట్ల అప్రమంతంగా వ్యవహరించి, శుభ్రతను పాటించి ఆరోగ్యంగా ఉండాలని మండల ప్రజలను కోరారు.ఈ కార్యక్రమంలో కమ్యూనిటి హెల్త్‌ఆఫీసర్ బానోత్ నెహ్రూచంద్‌నాయక్, రాంమోహన్, సులోచన, ప్రసన్న కూమారి, సూపర్ వైజర్స్‌నరేష్, కృష్ణమూర్తి, సత్యప్రకాష్, విద్యపతి, వైద్యసిబ్బంది, ఆశాలు తదితరులు పాల్గొన్నారు.

వడ్డేపల్లి బతుకమ్మ బండ కబ్జా యత్నాలు



నవతెలంగాణ-నయింనగర్

గ్రేటర్ వరంగల్ మున్సిపాలి టీ 60వ డివిజన్లోని వడ్డేపల్లి శివా లయం, రిజిస్ట్రేషన్ ఆఫీస్ దగ్గర 690 సర్వే నెంబర్‌లోని 33 గుంటల విస్తీర్ణం గల ప్రభుత్వ భూమి ని కొందరు వ్యక్తులు కబ్జా చేస్తున్న విషయం తెలుసుకున్న వడ్డేపల్లి వాస్తవ్యులు మంగళవారం ఆ స్థలంలో చేస్తున్న పనిని ఆపారు. అనంతరం మాజీ కార్పొరేటర్ ఎనుకొంటి నాగరాజు మాట్లాడుతూ గత పదేళ్లుగా నుంచి ఈ భూమిని కబ్జా చేయాలని చూస్తున్నారని, వీరిని ఐక్యంగా ఎదుర్కొని భూమిని కాపాడుకుంటూ వస్తున్నామని, మళ్లీ వచ్చారని అన్నారు. ఈ విషయాన్ని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తామని తెలిపారు.

భూకబ్జాను అడ్డుకునే విషయంలో మీడిదొడ్డి బిక్షపతి, అడపా రాజేందర్, అల్లం రాజన్న, డివిజన్ అధ్యక్షుడు ఎనుకొంటి పున్నం, తాళ్లపెల్లి విజయ్, రవీందర్, అనుమల నాగరాజు, శేఖర్, కమల్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

హనుమకొండ నుండి మేడారంకు ప్రత్యేక బస్సులు

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

ఈనెల 9 నుంచి 16 వరకు మినీ మేడారం జాతర సందర్భంగా వరంగల్ రీజియన్ ప్రత్యేక బస్సులను నడపడానికి ఏర్పాట్లు చేసినట్లు వరంగల్ రీజినల్ మేనేజర్ డి.విజయభాను తెలిపారు ఈ సందర్భంగా ఆర్ఎం మాట్లాడుతూ రోజు వారీగా హనుమకొండ నుండి మేడారంకు 200 బస్సులతో 400 ట్రిప్పులు ప్రతిరోజు ప్రయాణికుల రద్దీకి అనుగుణంగా హనుమకొండ బస్‌స్టేషన్ నుంచి మేడారంకి బస్సులు ఉదయం 6గంటల నుండి నడుపుతామన్నారు. ప్రయాణికులు ఈ సౌకర్యాన్ని వినియోగించుకొని ఆర్టీసీ బస్సులో ప్రయాణించి మేడారం సమ్మక్క-సారలమ్మ దేవతల దర్శనం చేసుకోవాలని కోరారు. ఈరోజుల్లో నడిపే అన్ని పల్లె వెలుగులు, ఎక్స్‌ప్రెస్ బస్సుల్లో మహాలక్ష్మి పథకం వర్తిస్తుందని, మహిళలు ఆడపిల్లలు వారి ఆధార్ కార్డు చూపించి ఫ్రీగా ప్రయాణం చేయవచ్చునన్నారు. ప్రయాణికుల సేవల కొరకు హనుమకొండ బస్ స్టేషన్ మేడారం నందు ప్రతిరోజు ఇద్దరు కంట్రోలర్లతోపాటు ఒక డిపో మేనేజర్ ఈ ప్రత్యేక బస్సుల ఆపరేషన్ పర్యవేక్షిస్తారని వివరించారు. హనుమకొండ నుండి ఈ ప్రత్యేక బస్సులు 24 గంటలు ప్రయాణికుల రద్దీని బట్టి నడుపుతామని ప్రైవేటు వాహనాల్లో ప్రయాణించి ఆర్థికంగా నష్టపోకుండా ప్రమాదాలకు గురికాకుండా ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించి సురక్షితంగా మేడారం సమ్మక్క సారలమ్మ వనదేవతల దర్శనం జయప్రదంగా చేసుకోవాలన్నారు. మరిన్ని వివరాల కొరకు ఆర్టీసీ బస్ స్టేషన్ విచారణ నెంబర్ 9959226056లో సంప్రదించాలని ఆర్ఎం విజయభాను కోరారు.

పీహెచ్‌సీలో మెరుగైన వైద్య సేవలందించాలి

- హనుమకొండ జిల్లా కలెక్టర్ పీ.ప్రావీణ్య



నవతెలంగాణ-ఎల్కతుర్తి

వైద్య సేవల నిమిత్తం ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వచ్చే రోగులకు మెరుగైన వైద్యసహాయాన్ని అందించాలని జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా పీహెచ్‌సీకి వైద్యసేవల నిమిత్తం రోజు ఎంతమంది వస్తుంటారనే వివరాలను సంబంధిత ఆరోగ్య కేంద్రం వైద్యులను, సిబ్బందిని కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఆరోగ్య కేంద్రంలోని ఫార్మసీలో మందులు అందుబాటులో ఉన్నాయా ? అని అడిగి తెలుసుకున్నారు. ఆరోగ్య కేంద్రానికి సంబంధించిన పలు రికార్డులను కలెక్టర్ తనిఖీ చేశారు. అనంతరం కలెక్టర్ ప్రావిణ్య మాట్లాడుతూ ఆరోగ్యకేంద్రం పరిధిలోని అన్ని గ్రామాల్లో ప్రతీనెల దీర్ఘకాలిక వ్యాధులపై అవ గాహన కల్పించి నిర్ధారణ పరీక్షలు నిర్వహించాలన్నారు. పరీక్షల ద్వారా గుర్తించిన బీపీ, షుగర్ పేషెంట్లకు ఉచితంగా మందులను ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తల ద్వారా అందేవిధంగా చర్యలుచేపట్టాలని వైద్యాధికారులకు సూచించారు.

ఆరోగ్యకేంద్రంలో ప్రపంచక్యాన్సర్ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఏర్పాటు చేసిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ క్యాన్సర్ పట్ల గ్రామాల్లో ఏఎన్ఎంలు, ఆశాకార్యకర్తలు ప్రజలకు అవగాహన కల్పించాలని అన్నారు. క్యాన్సర్ లక్షణాలను ముందస్తుగా గుర్తించి పరీక్షలు చేయించుకున్నట్లయితే, సమస్యను పరిష్కరించుకునే అవకాశం లభిస్తుందన్నారు. చాలా కేసుల్లో క్యాన్సర్ అనేది ఆఖరు దశలోనే తెలుస్తుందని, అప్పుడు ఎవరు ఏమి చేయలేని పరిస్థితి నెలకొని ఉంటుందన్నారు. క్యాన్సర్ గురించి ప్రజలలో ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు అవగాహన కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. సరైన సమయంలో క్యాన్సర్ సంబంధిత వైద్య సేవలు గురించి ఏఎన్ఎంలు, ఆశాకార్యకర్తలు అవగాహన కల్పించినట్లయితే మంచి ట్రీట్మెంట్ తీసుకొని రికవరీ అయ్యే అవకాశాలు ఉంటాయన్నారు. ధూమపానం, మద్యపానం వలన తలెత్తే ఆరోగ్య సమస్యల పైన ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. అదేవిధంగా అసంక్రమిత వ్యాధులకు సంబంధించి బీపీ, షుగర్ స్క్రీనింగ్ ప్రక్రియఅనేది చాలా తక్కువ శాతం కనిపిస్తుందని, నిర్దేశిత లక్ష్యం మార్చి 30 నాటికి 100 శాతం స్క్రీనింగ్ పూర్తి కావాలన్నారు. 30 ఏళ్ల వయసు పైబడిన వారికి బీపీ షుగర్ నిర్వహించాలన్నారు. గ్రామాల్లో ఇప్పటివరకు ఎంతమందికి బీపీ, షుగర్ పరీక్షలను నిర్వహించారని, మిగతా వారికి కూడా పరీక్షలను పూర్తి చేయాలన్నారు. బీపీ, షుగర్‌బారిన పడిన వారి వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో డీఎంహెచ్ఓ డాక్టర్ అప్పయ్య, ఆర్డీవో రాథోడ్ రమేష్, తహసిల్దార్ జగత్‌సింగ్, అధికారులు, ఏఎన్ఎంలు, ఆశాలు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులను పరిశీలించిన కలెక్టర్

మండల కేంద్రంలో బస్టాండు కూడలి వద్ద రోడ్డు వెడల్పు పనులను పరిశీలించి మార్చి రెండవవారంలోపు పనులు త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. తరువాత ఎల్కతుర్తి మండల కేంద్రము లో బస్టాండు ప్రక్క నుండి మడిపల్లికి వెళ్ళు మార్గంలో 77ఎకరాలకు పైగా వున్న ప్రభుత్వ స్థలం లో బాసర తరహా ఒకమంచి విశ్వ విద్యాలయం ఏర్పాటు చేయడం స్థల పరిశీలన చేశారు. సూరారం శివారులో ఉన్న ప్రభుత్వ స్థలంను పరిశీలించడం అక్కడ మండలంలో వున్న సరస్వతి, భాగ్యలక్ష్మి మహిళా సంఘాల వీవో గ్రూపులచే రూ.2కోట్ల 90లక్షలతో సోలార్‌పవర్‌ప్లాంట్‌తో విద్యుత్తు ఉత్పత్తి ఏర్పాటు చేయడం కోసం స్థలాన్ని పరిశీలించారు. అలాగే వారిని ఆర్థికంగా అభివృద్ధి చెందేవిధంగా ప్రోత్సహించడం జరుగుతుందన్నారు. ప్రభుత్వ హాస్పిటల్‌కు వచ్చి భవన స్థితిని పూర్తిగా పరిశీలించడంతోపాటు క్యాన్సర్ పట్ల మీరు ఎలాంటి చర్యలు తీసుకోవడం జరుగుతుందనీ, ఇంకా ప్రజలకు అన్ని రకాల పరీక్షల పట్ల తీసుకోవలసిన తగు జాగ్రత్తల గూర్చి పలుసూచనలు చేశారు.

ఈ కార్యక్రమంలో ఎంపీడీవో విజయ్‌కుమార్, తహసిల్దార్ జగత్ సింగ్, కుడా అజిత్ రెడ్డి, మహిళా సంఘం మహిళలు, హెల్త్, ఇతర శాఖల అధికారులు, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఇంద్రాసేనారెడ్డి, శ్రీకాంత్, నాయకులు పాల్గొన్నారు.

నాన్ ఓవెన్ బ్యాగ్స్ పరిశ్రమను పరిశీలించిన లడక్ బృందం



నవతెలంగాణ-శాయంపేట

స్వయం సహాయక సంఘ సభ్యురాలుగ ఉంటూ మహిళ పారిశ్రామికవేత్తగ ఎదిగి ఇటీవల న్యూఢిల్లీలో జరిగిన గణతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న మండల కేంద్రానికి చెందిన దాసరి కల్పనకు చెందిన నాన్ ఓవెన్ బ్యాగ్స్ పరిశ్రమను మంగళవారం లడక్, కాశ్మీర్ ప్రాంతాలకు చెందిన ఎస్‌పీఎం, బిపిఎంఎస్, మిస్లు 18 మంది సభ్యుల బృందం మంగళవారం పరిశీలించారు. ఈ పరిశ్రమ ద్వార ఒక మహిళ ఉపాధి పొందుతూ 8 మంది మహిళలకు ఉపాధి కల్పిచడం పట్ల సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఎస్‌పిఎం హసీనా బతుల్, బిపిఎంఎస్ గుల్జార్ జిగుమత్ సంస్థాన్లు కల్పనను తన అనుభవాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఏపిఎం శ్రీధర్ రెడ్డి. సిసిలు, ఎమ్ఎస్‌ఏ. వివోఏలు పాల్గొన్నారు.

ఉత్తమ ఫీల్డ్ అసిస్టెంట్‌గా కందిక కుమార్



నవతెలంగాణ-ఐనవోలు

హసన్‌పర్తి టీటీడీసీలో నిర్వహించిన కార్యక్రమంలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీపథకం ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఉత్తమ ఫీల్డ్ అసిస్టెంట్‌గా కందిక కుమార్‌ను గుర్తించి జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య డిఆర్‌డీఓ మేనశ్రీను శాలువతో సత్కరించి ప్రశంసా పత్రం అందజేశారు ఉత్తమ ఎఫ్ఏగా ఎంపిక చేసిన ఎంపీడీఓ, ఏపీవోకి కృతజ్ఞతలు తెలిపారు.

నిట్ రిజిస్ట్రార్‌గా సుశీల్ కుమార్ మిశ్రా



నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ

వరంగల్ నిట్ రిజిస్ట్రార్‌గా సుశీల్ కుమార్ మిశ్రా ఎన్ఐటి డైరెక్టర్ ప్రొఫెసర్ బిద్యాధర్ సుబుద్ధి సమక్షంలో ప్రొఫెసర్ ఎన్వి.ఉమామహేశ్ నుంచి మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. సుశీల్‌కుమార్ మిశ్రా ప్రస్తుతం ఉత్తర ప్రాంతం డైరెక్టర్‌గా బోర్డు ఆఫ్ అప్రెంటిస్‌షిప్ ట్రైనింగ్ ఉన్నత విద్యా విభాగం, విద్యా మంత్రిత్వ శాఖ లో పనిచేస్తున్నారు. నిట్ వరంగల్ రిజిస్ట్రార్‌గా ఆయన డిప్యూటేషన్‌పై పదవి స్వీకరించారు. సుశీల్ కుమార్ మిశ్రా సుమారు 25 ఏళ్లకు పైగా పరిపాలనా అనుభవాన్ని కలిగి ఉన్నారు. రిజిస్ట్రార్‌గా ఆయన ఐదేళ్లపాటు సేవలు అందించనున్నారు.

'వెయ్యిగొంతులు-లక్ష డప్పులు' వాల్ పోస్టర్ ఆవిష్కరణ



నవతెలంగాణ-వేలేరు

ఫిబ్రవరి 7న హైదరాబాద్‌లో నిర్వహించే 'వెయ్యి గొంతులు-లక్ష డప్పులు' ప్రదర్శనలో భాగంగా మంగళవారం వేలేరు మండలం కన్నారం గ్రామంలో ఎమ్మార్పీఎస్ గ్రామకమిటీ ఆధ్వర్యంలో సంబంధిత వాల్ పోస్టర్ ఆవిష్కరించారు. ముఖ్య అతిథులుగా ఎంఎస్పీ అక్కన్నపేట మండల అధ్యక్షులు జన్నె రవీందర్‌మాదిగ హాజరై మాట్లాడారు. 30 ఏండ్లుగా వర్గీకరణ కోసం పోరాటం చేస్తున్నక్రమంలో ఆగస్టు1న సుప్రీంకోర్టు వర్గీకరణచేసే అధికారం ఆయా రాష్ట్రాలకు ఇచ్చిందని గుర్తుచేశారు. తెలంగాణ ముఖ్యమంత్రి దేశంలోనే మొదటగా వర్గీకరణ చేస్తానని హామీఇచ్చి మాటతప్పారని విమర్శించారు. ఇందుకు నిరసనగా ఫిబ్రవరి 7న చేపట్టే ప్రదర్శనకు లక్షలాది మంది మాదిగలు సిద్ధమవుతున్నారన్నారు.ఈ కార్యక్రమంలో డప్పు శ్రీనివాస్, ఇరువు సదానందం, మొక్కలకుమారు, బొల్లం కనకయ్య, సింగారపు రమేష్, బెల్లం కుమారు, డప్పు తిరుపతి, సింగారం కనకయ్య, సింగారపు రాజయ్య, అన్నారం రాజయ్య, బొల్లం స్వామి, కాత కొమురయ్య, బొల్లం ఎల్లయ్య, డక్కలి తిరుపతి పాల్గొన్నారు.

మానవత్వాన్ని చాటిన మడికొండ సీఐ



నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ

అస్వస్థతతో మడికొండ బురుజు వద్ద పడిపోయి ఉన్న తమిళనాడుకు చెందిన షర్మిలదేవిని మంగళవారం మానవత్వంతో మడికొండ పోలీస్‌ఇన్‌స్పెక్టర్ పుల్యాల కిషన్ అనాథ ఆశ్రమంలో చేర్పించి వైద్యం చేయించారు. ఇన్‌స్పెక్టర్ చూపించిన మానవత్వానికి స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

క్యాన్సర్‌పై ప్రతిఒక్కరు అవగాహన కలిగి ఉండాలి : ఎంపీ కావ్య



నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

క్యాన్సర్ పై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని వ్యాధిని ముందస్తు గుర్తిస్తే వ్యాధిని నయం చేయవచ్చు క్యాన్సర్ వ్యాధికి ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్సను తీసుకురావాలి క్యాన్సర్ రోగులకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వెసులుబాటు కల్పించాలని సినీనటి గౌతమి అన్నారు.ప్రపంచ క్యాన్సర్ దినోత్సవం సందర్భంగా ప్రతిమ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన క్యాన్సర్ అవగాహన కార్యక్రమానికి సినీనటి గౌతమి వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డా.కడియం కావ్య ముఖ్యఅతిథిగా హాజరయ్యారుముందుగా మంగళవారం హనుమకొండ పబ్లిక్ గార్డెన్‌వద్ద నుండి కాళోజీ కళాక్షేత్రం వరకు నిర్వహించిన వాక్‌ను ఎంపీ డాక్టర్ కడియం కావ్య, సినీనటి గౌతమి జెండాఊపి ప్రారంభించారు.అనంతరం కాళోజీ కళాక్షేత్రంలో ఏర్పాటు చేసిన వేదికపై వారు మాట్లాడుతూ క్యాన్సర్ పై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని గ్రామీణస్థాయిలో క్యాన్సర్ అవగాహన కార్యక్రమాలు చేపట్టి కాన్సర్‌ని తొలిదశలో గుర్తిస్తే నివారించడం సాధ్యమవుతుందన్నారు. ప్రాణాంతకమైన క్యాన్సర్ నుంచి కాపాడుకోవడానికి ఏకైక మార్గం ఆ వ్యాధి బారిన పడకుండా జాగ్రత్త పడటమేనని చెప్పారు.

ప్రభుత్వ ఆసుపత్రుల్లో క్యాన్సర్ చికిత్స అందుబాటులోకి వస్తే పేద మధ్యతరగతి వారికి ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు క్యాన్సర్ చికిత్సకు, మందులకు వెసులుబాటు కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. మద్యపానం, ధూమపానం, జంక్ ఫుడ్ తదితర వాటికి దూరంగా ఉండాలన్నారు. క్యాన్సర్ బారిన పడినవారు భయపడాల్సిన పనిలేదని, ధైర్యంతో క్యాన్సర్ జయించవచ్చని పేర్కొన్నారు. వరంగల్ జిల్లాలో మొదటిసారిగా క్యాన్సర్ స్క్రీనింగ్ క్యాంపులు నిర్వహిస్తున్న ప్రతిమ ఫౌండేషన్ యాజమాన్యాన్ని అభినందించారు.ఈ కార్యక్రమంలో ప్రతి మా ఫౌండేషన్ ఫౌండర్ డాక్టర్ హరిణి, ప్రతిమ ఇన్స్టిట్యూట్ చైర్మన్ రమేష్, డైరెక్టర్లు డాక్టర్ ప్రతీక్, డాక్టర్ రాహుల్, డాక్టర్అవినాష్ ఇతర వైద్యులు తదితరులు పాల్గొన్నారు.

ఆత్మీయభరోసాలో సిబ్బంది సేవలు భేష్ : కలెక్టర్



నవతెలంగాణ-హసన్‌పర్తి

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకంలో ఉపాధి హామీ సిబ్బంది చేసిన సేవలు అభినందనీయమని హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య అన్నారు. మంగళవారం మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణఉపాధి హామీ పథకం 20వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఉపాధిహామీ సిబ్బంది ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని సంస్కృతి విహార్ నందు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సంద ర్భంగా ఏర్పాటు చేసిన సమావేశానికి జిల్లా గ్రామీణాభివృధి సంస్థ డిఆర్‌డిఓ పీడీ మేన శ్రీనివాస్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకంలో ఉపాధిహామీ సిబ్బంది చేసిన కృషికి వారిని జిల్లా కలెక్టర్ ప్రత్యేకంగా అభినందించడం జరిగింది. ఈ రాబోవు మూడునెలల కాలంలో ఖచ్చితంగా 2 లక్షల 50వేల పని దినాలు ఉపాధి హామీ కూలీలకు కల్పించాలని సిబ్బందిని కలెక్టర్ కోరారు.అదేవిధంగా వ్యక్తిగతంగా, కమ్యూనిటీపరంగా ఉపయోగపనులు పడే పనులు చేయించాలని అధికారులకు కలెక్టర్ సూచించారు.

ఈ సందర్భంగా ఉపాధి హామీ సిబ్బంది తమకు రావలసిన మూడు నెలల వేతనాలతో పాటు,ప్రభుత్వ ఉద్యోగుల మాదిరిగా పే స్కేలు ఇప్పించాలని జిల్లా కలెక్టర్‌ను కోరారు. అనంతరం విశిష్ట సేవలందించిన హసన్‌పర్తి ఎంపీడీఓ కరుణాకర్‌రెడ్డిని కలెక్టర్ శాలువాతో సత్కరించి, సర్టిఫికెట్ ప్రదానం చేశా రు. ఈ కార్యక్రమంలో అదనపు డిఆర్డిఓ శ్రీనివాస్ రావు, ఏఓ శ్రీనివాస్‌రెడ్డి, హన్మకొండజిల్లాలోని అన్ని మండలాల ఎంపీడీఓలు, ఏపీవోలు, ఇంజనీరింగ్ కన్సల్టెంట్లు, సాంకేతిక సహాయకులు, సీఓలు, క్షేత్రసహాయకులు తదితరులు పాల్గొన్నారు.

బాలికల హక్కులు కాపాడడం మన భాధ్యత

- మండల విద్యాశాఖ అధికారి రాజేష్ కుమార్



నవతెలంగాణ-దామెర

బాల బాలికల హక్కులు కాపాడడం మన బాధ్యత అని మండల విద్యాశాఖాధికారి లకావత్ రాజేష్ కుమార్ అన్నారు. మంగళవారం సర్వోదయ యూత్ ఆర్గనైజషన్ ఆధ్వర్యంలో హై స్కూల్లో విద్యార్థులకు లింగాధారిత వివక్షతపైన నిర్వహించిన అవగాహన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతు బాలబాలికలు వారి లక్ష్యానికి తగిన విధంగా ప్రణాళికలు చేసుకోవాలని సూచించారు. విద్యార్థులు మంచి ఆలోచనలు, ఆశయాలతో వ్యక్తిగతంగా ఎదగాలని భవిష్యత్‌లో ఇబ్బందులు, సమస్యలు వచ్చిన ఎదుర్కోవాలని తెలిపారు. సర్వోదయసంస్థ ఫీల్డ్ కోఆర్డినేటర్ రవీందర్ మాట్లాడుతూ భావి భవిష్యత్‌ను దృష్టిలో పెట్టుకొని పిల్లల అవసరాలు, హక్కులు కాపాడాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. హక్కులకు భంగం కలిగినప్పుడు హింసకు దారితీస్తుందన్నారు. సర్వోదయ సంస్థ పాఠశాలలో బాలలపరిరక్షణ కమిటీలను ఏర్పాటుచేసి బాలల హక్కులకు భంగం వాటిల్లకుండా సహాయ వ్యవస్థలపై అవగాహన కల్పించి బాలబాలికల సంక్షేమం కోసం కృషి చేస్తుందని తెలిపారు. గుడ్‌టచ్, బ్యాడ్‌టచ్‌పై అవగాహన కల్పించారు.

ప్రతి పాఠశాలలో 12 మంది విద్యార్థు లతో బాలల పరిరక్షణ కమిటీ ఏర్పాటు చేసి, వారు స్కూల్ స్థాయి నుండి బాలల హక్కులు, సమస్యల పై పని చేస్తూ సహాయం అందిస్తారనిఅన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పి.ఉమమహేశ్వర్, కె.మాధవి, వి.సుధాక్షణ దేవి, కె.విజయలక్ష్మి, కె.రేణుక తదితరులు పాల్గొన్నారు.

వేల గొంతులు... లక్షలడప్పులు దండోరా జయప్రదం చేయండి



నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

ఈనెల 7న హైదరాబాద్‌లో జరుగు వేలగొంతులు... లక్ష డప్పుల దండోరా మహాప్రదర్శనకే మాదిగ విద్యార్థులు సన్నాక సదస్సును ఏర్పాటు చేయడం జరిగింది. బుధవారం కాకతీయ యూనివర్సిటీ రెండో గేటు నుండి లైబ్రరీ వరకు డప్పుచప్పుళ్లతో ర్యాలీ ప్రొఫెసర్ గాదె సమ్మయ్య ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆచార్య సమ్మయ్య మాట్లాడుతూ షెడ్యూల్డ్ కులాలలో రెండు కులాలు మాత్రమే రిజర్వేషన్ ఫలాలను అనుభవిస్తున్నాయని, అన్ని ఉపకులాలు ఫలాలు అందుకుంటే వారికి న్యాయం చేకూర్చినట్లు అవుతుందన్నారు. పద్మశ్రీ మంద కృష్ణమాదిగ అన్నికులాలకు సమానంగా రిజర్వేషన్ ఫలాలు అందాలని 30ఏళ్లుగా పోరాటం చేస్తూ ఉపకులాలకు న్యాయం చేకూర్చే విధంగా జనాభా లెక్కల ప్రకారం రిజర్వేషన్ ఫలాలను అందరికీ అందేవిధంగా చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మందకుమార్, బొడ్డుదయాకర్, మాదిగ కవి, రచయిత మిట్టపల్లి సురేందర్, పుల్ల శ్రీనివాస్, డాక్టర్ సంకినేనివెంకట్, మంద వీరస్వామి, కన్నంసునీల్, బైరపాక ప్రశాంత్, ఒంటేర్ చక్రి, ఎల్తూరి సాయి, కళ్లపల్లి ప్రశాంత్, విద్యార్థి సంఘాల నాయకులు మద్దతిస్తూ సంఘీభవంగా ర్యాలీలో పాల్గొన్నారు.

ఎన్జీవోస్ కాలనీ : ఈనెల 7న హైదరాబాద్‌లో నిర్వహించనున్న వేయి గొంతులు లక్షడప్పులు కార్యక్రమంలో ప్రతీమాదిగ బిడ్డ డప్పు సంకన వేసుకొని అలాగే డాక్టర్స్, లాయర్లు, విలేకరులు, మేధావులు, రిటైడ్ ఉద్యోగులు, కార్మికులు ,కర్శకులు ,ప్రతి ఒక్కరు ఈ మహాఉద్యమం లో పాల్గొనాలని పసునూరి మనోహర్ పిలుపునిచ్చారు. లక్ష డప్పులు వేయి గొంతుకల కార్యక్రమన్ని ప్రపంచం మొత్తం చూడపోతున్నదని ఈ ఏబిసిడి వర్గీకరణ ఉద్యమం న్యాయబద్దమైనదని అన్ని కుళావర్గాలవారు పూర్తి మద్దతు తెలియజేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో బొల్లె కుమార్, ఆరూరి సాంబయ్య ,కుమ్మరి కోటిలింగం, మేకల రవీందర్, బరిగేల వినయ్ ,సందేళ్ల విజయ్, గాదెపాక రమేష్ ,ఇమ్మడి రవి ,బొక్క స్వామి, బొడ్డు దేవయ్య, మాతంగి నర్సింగరావు, గడ్డం అశోక్ ,గబ్బేట ఎల్లేష్, సిరిపాక కుమార్ ,కాళేశ్వరం శ్రీకాంత్, రామగిరి శ్రీనివాస్, గబ్బేట కరుణ్ , మేకల మల్లికార్జున్ పోగుల రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

దామెర : దామెర మండలంలోని ఊరుగొండలో ఎమ్మార్పీఎస్ గ్రామ అధ్యక్షుడు నల్ల మహేష్ ఆధ్వర్యంలో లక్ష డప్పులు వెయ్యి గొంతుల కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు రవికుమార్ మాదిగ హాజరై మాట్లాడుతూ విద్యా, ఉద్యోగ, ఉపాధి రంగాల్లో మాదిగలను అణిచివేస్తూ సుప్రీంకోర్టు తీర్పును రాష్ట్రపతి ఉత్తర్వులను లెక్కచేయకుండా మాదిగల వర్గీకరణ చేయకుండా అడ్డుపడుతున్నారని అందుకోసమే మాదిగలు ఒకటై పోరాటం చేయాలని అన్నారు. పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకష్ణ మాదిగ పిలుపుమేరకు ఫిబ్రవరి 7న హైదరాబాద్‌లో జరిగే బహిరంగ సభకు మాదిగలు భారీ ఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు. అనంతరం గ్రామ వీధుల గుండా భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీసర్పంచ్ జన్ను రామచందర్, మాజీ ఉపసర్పంచ్ జన్ను విద్యాసా గర్, జన్ను సాంబయ్య, రాజు, ప్రవీణ్, విజయ్, చిరంజీవి పాల్గొన్నారు.

నేడు మేడారంలో ఘనంగా గుడి మెలిగే పండుగ



నవతెలంగాణ -తాడ్వాయి

మేడారంలో నేడు(బుధవారం) గుడి మెలిగే పండుగ ఘనంగా నిర్వహించనున్నారు. మేడారం మినీ జాతరకు ముందు జరిగే తొలి కార్యక్రమం ఇది. ఈ సందర్భంగా మేడారం సమ్మక్క, కన్నెపెల్లి సారలమ్మ ఆలయాలను శుద్ధి చేసి అలంకరించి, ప్రత్యేక పూజలు నిర్వహిస్తా రు. ఆలయాల్లో బూజు దులిపి వనదేవతల సా మాగ్రిని శుద్ధిచేసి, కడిగి ముగ్గులు పెట్టి మేడా రం మినీ జాతరకు రంగం సిద్ధం చేస్తున్నారు. కాగా సమ్మక్క వన దేవత పుట్టిన ఊరు బయ్యక్కపేట్ లో కూడా గుడిమెలిగే పండుగను ఘనంగా నిర్వహిస్తారు. బయ్యక్కపేటలోని సమ్మక్క వనదేవత ఆలయం ప్రకృతి సిద్ధంగా అడవికి పోయి ఎట్టిగడ్డి తీసుకొచ్చి గుడి శుభ్రం చేసి శుద్ధి చేయడానికి బుధవారం, గురువారం రెండు రోజుల పాటు జరిగే అవకాశముందని బయ్యక్కపేట సమ్మక్క వనదేవత పూజారులు(తలపతులు) తెలిపారు.

జిల్లా లో రోడ్డు ప్రమాదాల నియంత్రణ స్పెషల్ డ్రైవ్



నవతెలంగాణ - ములుగు

జిల్లా ఎస్పీ శబరీష్ ఆదేశాల మేరకు ములుగు జిల్లాలో రోడ్డు ప్రమాదాల నియంత్రణ స్పెషల్ డ్రైవ్‌లో భాగంగా మంగళవారం జంగాలపల్లి గ్రామంలోని జంగాలపల్లి జంక్షన్‌లో జరిగిన రోడ్డు ప్రమాదాలకు గల కారణాలను విశ్లేషించారు. అక్కడ జంక్షన్‌లో ఎన్హెచ్ డివైడర్‌పై ఐరన్ బారికేడింగ్, చెట్లు ఉండడంతో యూటర్న్ తీసుకునే సమయంలో ఎదురుగా వచ్చే వాహనాలు కనిపించడం లేదని గుర్తించి మంగళవారం వాటిని జీపీ సిబ్బందితో తొలిగించారు. ములుగు ఎస్ఐ సిహెచ్ వెంకటేశ్వరరవు మాట్లాడుతూ.. రోడ్డు ప్రమాదాలకు ఇతర కారణాలైన డ్రంకన్‌డ్రైవ్, ఓవర్ స్పీడ్, రాంగ్ సైడ్ డ్రైవింగ్, మైనర్ డ్రైవింగ్, సెల్ ఫోన్ డ్రైవింగ్, ఇతర ట్రాఫిక్ నిబంధనల గురించి గ్రామ ప్రజలలో అవగాహన కల్పించినట్టు తెలిపారు.



ప్రజలు అవగాహన కలిగి ఉండాలి

చెల్పూర్ పశు వైద్యాధికారి డాక్టర్ బాలకృష్ణ

నవతెలంగాణ-గణపురం

పెంపుడు జంతువుల పట్ల ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని చేల్పూర్ పశు వైద్యాధికారి డాక్టర్ సూరం బాలకృష్ణ అన్నారు. మంగళవారం జిల్లా పశుసంవర్ధకశాఖ ఆధ్వర్యంలో జంతు సంరక్షణ పక్షోత్సవాల్లో భాగంగా చేల్పూర్ జిల్లా పరిషత్ పాఠశాలలో అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెంపుడు జంతువుల పెంపకం ద్వారా ప్రజలకు సక్రమించే వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అనంతరం జంతు సంరక్షణ చట్టాల అవగాహన అంశంపై నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి హేమంత్, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు అశోక్, గ్రామ పంచాయతీ సిబ్బంది వేణు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.



(ఎంజీఎం)లో ఆర్ట్ అండ్ క్రాఫ్ట్ డే వేడుకలు

నవతెలంగాణ-గణపురం

మండలంలోని చెల్పూర్ గ్రామంలోని ఎంజీఎం పాఠశాలలో మంగళవారం ఆర్ట్ అండ్ క్రాఫ్ట్ డే వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. సాంప్రదాయ చేతివృత్తులు, హస్తకళ నైపుణ్యం విద్యార్థుల్లో పెంపొందించే దిశగా సృజనాత్మక వైఖరిని కలగజేయడానికి ప్రీ ప్రైమరీ విద్యార్థులతో వివిధ కళారూప ఖండాలు తయారు చేయించారు. ప్రస్తుత సమాజంలో వాటి ఆవశ్యకత తెలియచేశారు. పాఠశాల కరస్పాండెంట్ గ్యాదంగి సతీష్ మాట్లాడుతూ చేతివృత్తులు, కులవృత్తులు అనాదిగా జీవనోపాధి కల్పిస్తున్నాయని అన్నారు. రేపటి సమాజానికి ఇటువంటి కార్యక్రమాలు నాంది పలుకుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు గ్యాదంగి తిరుపతి, గ్యాదంగి రమాదేవి, సిలువేరు శ్రీనివాస్, ప్రిన్సిపల్ మధుకర్ ప్రీ ప్రైమరీ టీచర్లు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

చెరువులో పడి మత్స్యకారుడు మృతి

నవతెలంగాణ-రేగొండ

చెరువులో పడి మత్స్యకారుడు మృతిచెందిన సంఘటన మంగళవారం మండలంలో చోటుచేసుకుంది. పోలీసుల వివరాల ప్రకారం.. మండలంలోని మడతపల్లి గ్రామానికి చెందిన బోళ్ల మల్లయ్య (60) వృత్తిలో భాగంగా చేపలు పట్టడానికి గ్రామ సమీపంలో చెరువు వద్దకు వెళ్లాడు. చేపలు పడుతున్న క్రమంలో చేపల కోసం వేసిన వలలో మల్లయ్య పడి ఊపిరి ఆడక మృతిచెందాడు. స్థానికులు గమనించి పోలీసులకు సమాచారమివ్వగా సంఘటన స్థలానికి ఎస్ఐ సందీప్ కుమార్ చేరుకొని వివరాలు సేకరించారు. మృతుడి కుటుం సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్సై తెలిపారు. బాధిత మత్స్యకారుడి కుటుంబానికి ప్రభుత్వం ఆర్థిక సాయం అందించాలని ముదిరాజ్ సంఘం నాయకులు, గ్రామస్తులు ప్రభుత్వాన్ని కోరారు.

తాగునీటి ఇబ్బందులు రాకుండా చర్యలు

నవతెలంగాణ-మల్హర్‌రావు

రానున్న వేసవిలో మండలంలోని గ్రామాల్లో తాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా ఎప్పటికప్పుడు పటిష్ట చర్యలు చేపట్టనున్నట్టు మిషన్ భగీరథ, ఆర్‌డబ్ల్యూఎస్ డీఈ రమేష్, ఏఈ హరిత తెలిపారు. తాగునీటిపై భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఈనెల 1 నుంచి పది రోజులపాటు ప్రత్యేక డ్రైవ్ కార్యక్రమాలను నిర్వహించాలనే ఆదేశాలతో మిషన్ భగీరథ అధికారులు మంగళవారం మండల కేంద్రమైన తాడిచెర్లలో సందర్శించారు. ఈ సందర్భంగా గ్రామంలో నిరుపయోగంగా ఉన్న బోర్లు, చేతి పంపులు, ట్యాంక్‌లు,పైప్ లైన్ లీకేజీలు, కొత్త పైప్ లైన్లు, గేట్ వాల్ లీకేజీల తదితరవి పరిశీలించారు. కార్యక్రమంలో జీపీ, మిషన్ భగీరథ సిబ్బంది పాల్గొన్నారు.



సీసీపీఎల్ సీజన్-3 కమిటీ అధ్యక్షులుగా వినయ్

నవతెలంగాణ-చిట్యాల

చిట్యాల మండల కేంద్రంలో సీసీపీఎల్ సీజన్ 3 నూతన కమిటీని ఎన్నుకున్నారు. కమిటీ అధ్యక్షులుగా మండల కేంద్రానికి చెందిన ఇరుకుల పాటి వినయ్‌చౌదరిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షులుగా ఆకుల హరీష్, ప్రధాన కార్యదర్శిగా మాటూరి లవన్ బాబు, ఉపాధ్యక్షులు గా బైరం శివ, గడ్డం సాయి, నితిన్, కోశాధికారిగా వేల్పుల రాజు కుమార్, ప్రచార కార్యదర్శిగా చిలుముల శ్రీనివాస్, సరిగొమ్ముల అజయ్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు పేర్కొన్నారు. నూతన కమిటీ సభ్యులు మాట్లాడుతూ క్రీడాకారులకు నిత్యం అందుబాటులో ఉంటూ వారిని ఉన్నతస్థాయిలో నిలబెట్టేందుకు కృషి చేస్తామని పేర్కొన్నారు. రానున్న రోజుల్లో క్రీడలు నిర్వహించి గ్రామ, మండల, జిల్లా, రాష్ట్రస్థాయిలో ఆడేందుకు కృషి చేస్తామని తెలిపారు.

ముసాయిదా పోలింగ్ కేంద్రాలపై రాజకీయ నాయకులతో సమీక్ష



నవతెలంగాణ-మహాదేవపూర్

పంచాయతీ ఎన్నికల నిర్వహణ నేపథ్యంలో ముసాయిదా పోలింగ్ కేం ద్రాలపై మండలంలోని వివిధ పార్టీ నాయకులతో మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మంగళవారం ఎంపీడీవో వెంకటేశ్వర్లు సమీక్ష నిర్వహిం చారు. ఈ సందర్భంగా త్వరలో జరగబోయే గ్రామపంచాయతీ ఎన్నికల నే పథ్యంలో మండలంలోని వివిధ గ్రామాలలో పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఎన్నికలకు ఏర్పాటు చేయబోయే పోలింగ్ కేం ద్రాలపై అభ్యంతరాలను తెలపాలని కోరారు. కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు కోట రాజబాబు, మాజీ ఎంపీపీ రాణిబాయిరామారావు, మాజీ ఎంపీటీసీ ఆకుతోట సుధాకర్, బీజేపీ మండల అధ్యక్షుడు మనోజ్, నాయకు లు ఆకుల శ్రీధర్, బీఆర్ఎస్ నాయకులు రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల కోసం నిరీక్షణ...

- పల్లెల్లో స్థానిక సందడి షురూ..
- రాజుకుంటున్న రాజకీయ వేడి
- జిల్లాలో 240 పంచాయతీలు
- నిర్వహణకు ఏర్పాట్లు ముమ్మరం
- ఇప్పటికే గుర్తులు ఖరారు
- రిజర్వేషన్ల ఖరారుపై ఆశావహుల్లో ఉత్కంఠ



నవతెలంగాణ-భూపాలపల్లి

పల్లెల్లో స్థానిక సంస్థల ఎన్నికల సందడి కనిపిస్తోంది. త్వరలోనే స్థానిక సమరం ఉంటుందని ప్రభుత్వం స్పష్టం చేసిన నేపథ్యంలో అధికారిక ప్రకటన కోసం గ్రామ రాజకీయ నేతలు ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. ఇదే సమయంలో స్థానిక సంస్థల్లో రిజర్వేషన్ ప్రక్రియ ఎలా ఉండబోతోందన్న దానిపై సర్వత్రా ఆసక్తి, ఉత్కంఠ నెలకొంది. స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు రాష్ట్ర ఎన్నికల సంఘం ఏర్పాట్లను ముమ్మరం చేస్తున్నది. ఈ నేపథ్యంలో రోజురోజుకు గ్రామాల్లో రాజకీయ వేడి రాజుకుంటోంది. రిజర్వేషన్ల కోసం ఇటీవల కులగణన సర్వే చేయడంతో ఆశావహుల్లో కొంత గుబులు నెలకొంది. రిజర్వేషన్ ఏది వస్తుందో అంచనా వేయలేక అయోమయానికి గురవుతున్నారు. అధికార కాంగ్రెస్ పార్టీలో ఆశావ హుల సంఖ్య అధికంగానే ఉంది. ప్రతిపక్ష పార్టీలైన బీఆర్ఎస్, బీజేపీ నుంచి కూడా సర్పంచ్ స్థానానికి పోటీచేసి తమ సత్తా చాటేందుకు నాయకులు సన్నద్ధ మవుతున్నారు. రాష్ట్ర ఎన్నికల సంఘం ఇప్పటికే వార్డుల విభజన, పోలింగ్ స్టేషన్ల ఏర్పాటు, పోటీ చేసే అభ్యర్థుల గుర్తులను ఖరారు చేసిన విషయం తెలిసిందే. రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాలతో సర్పంచి వార్డు సభ్యుల స్థానాలకు గుర్తులను కేటాయించారు. సర్పంచ్ స్థానానికి 30 గుర్తులు, వార్డు స్థానాలకు 20 గుర్తులు కేటాయించారు. సర్పంచ్ అభ్యర్థికి సంబంధించి గులాబీ రంగు కాగితం, వార్డు స్థానాలకు తెలుపు రంగు కాగితంపై గుర్తులను కేటాయించేలా అధికా రులు చర్యలు తీసుకున్నారు. సర్పంచ్ ఎన్నికల్లో సైతం నోటాకు ఓటు వేసే అవకాశాలు ఉన్నట్టు అధి కారులు చెబుతున్నారు. పంచాయతీ ఎన్నికలను మూడు విడతల్లో నిర్వహించేందుకు సంబంధిత శాఖ అధికారులు నివేదిక తయారుచేశారు.

జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో ఎన్నికల నిర్వహణకు సంబంధించి నోడల్ అధికారుల నియామకంతో పాటు సర్పంచ్, వార్డు సభ్యుల ఎన్నికలకు సంబంధించి గుర్తులను కేటాయించారు. జిల్లాలో 2,95,246 మంది ఓటర్లకు గాను 2,044 పోలింగ్ కేంద్రాల ఏర్పాటు చేశారు. మూడు విడతల్లో జరిగే ఎన్నికలకు అవసర మైన బ్యాలెట్ పెట్టెలను సిద్ధం చేసి పనులు పూర్తి చేశారు. జిల్లావ్యా ప్తంగా 240 సర్పంచ్ స్థానాలకు, 2,044 వార్డు స్థానాలకు ఎన్నికలు నిర్వహించేందుకు అధికార యంత్రం ఏర్పాట్లు చేస్తోంది.



మండలాల వారీగా ఓటర్లు...

భూపాలపల్లి మండలంలో 26 సర్పంచులకు, 216 వార్డులకు, 30,364 ఓటర్లు, గణపురం మండలంలో 17 సర్పంచ్, 108 వార్డులు 33,580 మంది ఓటర్లు,రేగొండలో 35 సర్పంచులు, 314వార్డులు, 47, 462 ఓటర్లు, మొగుళ్ళపల్లి 26 సర్పంచులు, 212 వార్డులు, 30, 547 మంది ఓటర్లు ఉన్నారు.చిట్యాలలో 24 సర్పంచ్ లు, 204 వార్డులు, 28,767 ఓటర్లు, టేకుమట్లలో 23 సర్పంచ్,182 వార్డులు 20,053 ఓటర్లు ఉన్నారు.కాటారంలో 24 పంచాయతీలు 210 వార్డులు, 30672 ఓటర్లు, మహదేవపూర్ లో 18 సర్పంచ్లు, 162 వార్డులు, 25,232ఓటర్లు, మల్హర్ 15 సర్పంచ్లు, 128 వార్డులు 22,328 ఓటర్లు, ఓటర్లు, మహాముత్తారంలో 24 పంచాయతీలు, 196 వార్డులు, పలిమెలలో 8 సర్పంచులు, 62 వార్డులు, 5,536 మంది ఓటర్లు ఉన్నారు.

నోడల్ అధికారుల నియామకం..

సిబ్బంది మేనేజ్మెంట్‌కు ముగ్గురు అధికారులు. కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, భూపాలపల్లి ఆర్డీవో రవి, జిల్లా మత్స్యశాఖ అధికారి అవినాష్, బ్యాలెట్ బాక్స్ మేనేజ్ మెంట్ పరిశ్రమలశాఖ అధికారి సిద్ధార్థరెడ్డి, ట్రాన్స్‌పోర్ట్‌కు జిల్లా రవాణాశాఖ అధికారి సంధాని, శిక్షణ కార్యక్రమాలు జిల్లా విద్యాశాఖ అధికారి రాజేందర్, వ్యవసాయశాఖ అధికారి విజయభాస్కర్, మెటీరియల్ మేనేజ్మెంట్ జిల్లా ఎస్సీ అభివృద్ధి అధికారి సునీత, ఎన్నికల ప్రవర్తన నియమావళి, ఖర్చులు డీఆర్డీఓ నరేష్,వ్యయ నిర్వహణ జిల్లా ఆడిట్ అధికారి మానస, ఎన్నికల పరిశీలన జిల్లా ఎక్సైజ్‌శాఖ అధికారి శ్రీనివాస్, బ్యాలెట్ పత్రాలు సీపీఓ బాబురావు, మీడియా కమ్యూనికేషన్ డీపీఆర్ శ్రీనివాస్, హెల్ప్ లైన్ ఫిర్యాదుల స్వీకరణ జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి శ్రీనాథ్, ఎన్నికల రిపోర్టులు జిల్లా బీసీ అభివృద్ధి అధికారి శైలజను నియమించారు.

ఇబ్బందులు రాకుండా ఏర్పాట్లు చేయాలి

- జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



నవతెలంగాణ-భూపాలపల్లి

కాళేశ్వర ముక్తీశ్వర స్వామి దేవస్థానం కాళేశ్వరంలో ఈ నెల 7వ తేదీ నుంచి 9వ తేదీ వరకు నిర్వహించనున్న కుంభాభిషేకం మహోత్సవాలకు హాజరయ్యే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్‌శర్మ తెలిపారు. మంగళవారం ఐడీఓసీ కార్యాలయంలో కుంభాభి షేకం మహొత్సవాలు నిర్వహణపై దేవాదాయ, పంచాయతీరాజ్, విద్యుత్, వైద్య, ఇరిగేషన్, పోలిస్, అగ్నిమాపక, ఆర్టీసీ, సమాచార శాఖల అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రత్యేక స్వీపర్లను, ప్రత్యేక పారిశుద్ధ్య కార్మికులను నియమించి 5వ తేదీ నుండి పారిశుద్ధ్య కార్యక్రమాలు ప్రారంభించాలన్నారు. మహ దేవపూర్ నుండి కాళేశ్వరం వరకు రహదారిపై ప్రమాదకర గుంతలను పూడ్చాలని సూచించారు. అన్ని సదుపాయాలతో కూడిన మెడికల్ క్యాంపు, మంచినీటి వసతి కోసం ఆర్‌ఓ వాటర్ డ్రమ్ముల సౌకర్యం కల్పించి మరుగు దొడ్లను వినియోగంలోకి తేవాలని ఆదేశించారు. పోలిస్‌శాఖ బందోబస్తు చర్యలు చేపట్టాలన్నారు. 9వ తేదీ ఉదయం 10.42 గంటలకు కుంభాభిషేకం చేయుటకు పీఠాధిపతులు, వేద పండితులు, వీఐపీలు గోపురాలు, ప్రధాన దేవాలయాల పైకి వెళ్లాల్సి ఉంటుందని, ప్రత్యేక బందోబస్తు నిర్వహించాలని సూచించారు. మత్స్యశాఖ ద్వారా 10 మంది గజ ఈతగాళ్లను ఏర్పాటు చేయాలని, గోదావరి నదిలో డేంజర్ జోన్లను గుర్తించి ప్రమాద హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలన్నారు. తాత్కాలిక నీటి షవర్లు, మహిళలు దుస్తులు మార్చు కునేందుకు తాత్కాలిక గదులు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ప్రత్యేక ఆర్టీసీ బస్సులు, నిరాతంకంగా విద్యుత్ సౌకర్యం కల్పించాలన్నారు. ప్రజలకు ప్రమాదాలు జరుగకుండా ఇసుక లారీలను నియంత్రించాలని సూచించారు. దేవాలయాన్ని విద్యుద్దీకరణ లైటింగ్ ఏర్పాటు చేయాలన్నారు. అనంతరం హైదరాబాద్ నుండి దేవాదాయశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యర్, కమిషనర్ శ్రీధర్ నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. ఏర్పాట్లను అడిగి తెలుసుకుని, ప్రిన్సిపల్ సెక్రెటరీ పకడ్బందీ ఏర్పాట్లు చే యాలని సూచించారు. సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, ఏఎస్పి బోనాల కిషన్, డిపిఓ నారాయణరావు, విద్యుత్‌శాఖ ఎస్‌ఏ మల్హూర్‌నాయక్, వైద్యాధికారి మధుసూధన్, డీపీఆర్‌ఓ శ్రీనివాస్, అగ్నిమాపక అధికారి శ్రీనివాస్, పీఆర్ ఈఈ వెంకటేశ్వర్లు, తహసీల్దార్ ప్రహ్లాద్ రాథోడ్, ఎంపీడీఓ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

మినీ మేడారం జాతరకు 100 ఆర్టీసీ బస్సులు

టీజీఎస్ఆర్టీసీ రీజినల్ మేనేజర్ విజయబాను



నవతెలంగాణ -తాడ్వాయి

రెండేండ్లకోసారి నాలుగు రోజులపాటు నిర్వహించే మే డారం సమ్మక్క-సారలమ్మ మహాజాతర అనంతరం, మ ధ్యలో ఒక సంవత్సరం మినీ జాతర(మండ మెలిగే) ఘ నంగా జరుగుతుంది. ఫిబ్రవరి 12 నుండి 15 వరకు మినీ జాతర మహా వైభవంగా జరగనుంది. ప్రయాణికుల సౌకర్యార్థం టీజీఎస్ఆర్టీసీ గతంలో ఎన్నడూ లేని విధంగా ఈ సారి మినీ జాతరకు ప్రత్యేకంగా 100 బస్సులు ఏర్పాటు చేసినట్లు టీజీఎస్ ఆర్టీసీ రీజినల్ మేనేజర్ విజయభాను మంగళవారం పేర్కొన్నారు. 100 బస్సులు, 400 ట్రిప్పులు నడపనున్నట్లు చెప్పారు. హనుమకొండ బస్టాండ్ నుండి ఉదయం 6గంటల నుండి ప్రారంభంమై మేడారం బయలు దేరుతుందని తెలిపారు. సందర్శకులు అధిక సంఖ్యలో రానున్న సందర్భంగా మేడారం రద్దీగా మారుతుందని , సమ్మక్క సారలమ్మ వనదేవతలను దర్శించుకుని బంగారాన్ని కానుక సమర్పించి మొక్కులు చెల్లించుకుంటారన్నారు. మినీ మేడారం జాతర నేపథ్యంలో ఆర్టీసీ ఫిబ్రవరి 9 నుండి, 16వ తేదీ వరకు బస్సులు నడపనున్నట్లు తెలిపారు. ప్ర యాణికులు సురక్షితమైన ఆర్టీసీ బస్సు ద్వారానే ప్రయాణిం చాలని తెలిపారు. ఆర్టీసీ బస్సులు గద్దెల వద్దకు చేరుకుంటా యని, తిరుగు ప్రయాణం జరుగుతుందన్నారు. ఎలాంటి ప్ర మాదాలు జరగకుండా అన్ని జాగ్రత్తలు తీసుకున్నట్లు తెలిపారు. అలాగే కన్నాయిగూడెం మండలం ఐలాపూర్ లో జరిగే మినీ మేడారం జాతరకు కూడా ఆర్టీసీ బస్సులు నడపనునట్లు తెలిపారు. మేడారం నుండి వయా ఊరట్టం, కొండాయి, చిన్నబోయినపల్లి ఐలాపూర్ మినీ జాతరకు 3బస్సులు నడపలున్నట్లు తెలిపారు.

నులిపురుగుల నివారణలో భాగస్వాలవ్వాలి

నవతెలంగాణ-మంగపేట

నులి పురుగుల వల్ల పిల్లల్లో సంభవించే ఆరోగ్య సమస్యలను గుర్తించి వాటి నివారణలో వైద్య సిబ్బందితోపాటు తల్లిదండ్రులు భాగస్వాములు కావాలని చుంచుపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యురాలు చిన్నపాక యమున అన్నారు. మంగళవారం చుంచుపల్లి పీహెచ్‌సీలో వైద్య సిబ్బందితో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడారు. జాతీయ నులిపురుగుల దినోత్సవం సందర్భంగా ఈ నెల 10 17న 1 నుండి 19ఏండ్లలోపు పిల్లలకు ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పీహెచ్ఎన్ శైలజ, హెచ్‌వి పద్మ, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్య కార్యక్రమాల పట్ల అవగాహన తప్పనిసరి

- జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి గోపాలరావు



నవతెలంగాణ - ములుగు

జాతీయ ఆరోగ్య కార్యక్రమాల పట్ల ప్రజల్లో విస్తృత ప్రచారం తప్పనిసరిగా కల్పించాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి గోపాలరావు అన్నారు. ఆశా డే సందర్భంగా రాయి నిగూడెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధి ఆశ, ఆరోగ్య కార్యకర్తలకు జిల్లా వైద్యారోగ్యశాఖ కార్యాలయం సమావేశ మందిరంలో మంగళవారం ఏర్పాటు చేసిన ఆశాడే కార్య క్రమంను సందర్శించి ఆయన మాట్లాడారు. ఆరోగ్య కార్య క్రమాలపై ప్రజల్లో ఉన్న అనుమానాలను నివృత్తి చేస్తూ ప్రజలు ప్రభుత్వ వైద్య సేవలను ఉపయోగించుకునేటట్లు చేయాలని దిశా నిర్దేశం చేశారు. గర్భిణుల నమోదుతోపాటు ప్రభుత్వ ఆస్పత్రుల్లోనే ప్రసవాలు అయ్యేటట్లు చూడాలన్నా రు. టీబీ నియంత్రణకు ప్రతి ఆశా కార్యకర్త 10 తెమడ శాం పిల్ పరీక్షలు చేయించి, వ్యాధిని గుర్తించి, సకాలంలో చికిత్స అందించాలన్నారు. ఈనెల చివరి వరకు అసంక్రమిక వ్యా ధుల స్క్రీనింగ్ పరీక్షలు 100 శాతం చేయాలని సూచిం చారు. ఈ కార్యక్రమంలో జిల్లా అసంక్రమిక వ్యాధుల నియంత్రణాధికారి డాక్టర్ పవన్‌కుమార్, రాయినిగూడెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ ప్రసాద్, డాక్టర్ నాగ అన్వేష్, డెమో సంపత్, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ పూర్ణ సంపత్‌రావు, ఎంసీహెచ్ ప్రోగ్రాం మానిటరింగ్ సూపర్వైజర్ సురేష్‌బాబు, అసంక్రమిక వ్యాధుల కోఆర్డినేటర్ భూ పాల్‌రెడ్డి, ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రాల మిడ్ లెవెల్ హెల్త్ ప్రోవైడర్స్, సూపర్వైజర్స్ దేవేందర్, నిర్మల మేరీ, దేవమ్మ , ఆరోగ్య కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

నులిపురుగుల నివారణ దినోత్సం పకడ్బందీగా నిర్వహించాలి

- జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి సీహెచ్ మధుసూదన్




నవతెలంగాణ-భూపాలపల్లి

జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవాన్ని పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ మధుసూదన్ అధికారులను ఆదేశించారు. మంగళవారం ఎంఓలు డాక్టర్లు, సూపర్వైజర్లతో జూమ్ మీటింగ్ ఏర్పాటు చేసి మాట్లాడారు. జాతీయ నులిపురుగుల నివారణపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. నులిపురుగులు పేగుల్లో ఉండి రక్తాన్ని పీల్చుకుంటాయని తద్వారా పిల్లల్లో రక్తహీనత అనిమియా ఏర్పడుతుందని తెలిపారు. ఒకటి నుంచి 19 సంవత్సరాల వయస్సు గల ప్రతి ఒక్కరికి నులిపురుగుల నివారణ మాత్రలు వేయాలని సూచించారు. జిల్లాలోని అన్ని ప్రభుత్వ ప్రైవేట్ పాఠశాలలకు ఈ మాత్రలు పంపిణీ చేయాలన్నారు. ఫిబ్రవరి 10న అటెండెన్స్ సమయంలో విద్యార్థులకు మాత్రలు వేయాలని సూచించారు. ఇంటర్మీడియట్ విద్యార్థులకు సైతం మాత్రలు వేయాలన్నారు. తప్పిపోయిన పిల్లలకు 17వ తేదీన ఈ మాత్రలు వేయాలన్నారు. 0 నుండి 19 సంవత్సరాల పిల్లలు 69, 652, అంగన్వాడి సెంటర్లు 18,375, స్కూల్ పిల్లలు 46, 330కాలేజ్ పిల్లలు 3,373మంది ఉన్నారని, వారందరికీ మాత్రలు అందించాలని సూచించారు. ఈ కార్యక్రమానికి 604 అంగన్‌వాడీ సెంటర్లు, 51 పీహెచ్‌సీలు ఏర్పాటు చేశామన్నారు. 413 మంది ఆశాలు, 140 మందిఏ ఎన్ఎంలు, 20 మంది ఎంఓలు, 28మంది సూపర్వైజర్లు, 4 ఆర్‌బిఎస్‌కే టీంలతోపాటు 108 వాహనాలు పనిచేస్తాయని తెలిపారు. మెడికల్ ఆఫీసర్లు, డాక్టర్లు, సూపర్వైజర్లు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్లాలి

- కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బొల్లు దేవేందర్



నవతెలంగాణ -తాడ్వాయి

ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లి స్థానిక ఎన్నికల్లో గెలుపునకు కృషి చేయాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్య క్షుడు బొల్లి దేవేందర్ అన్నారు. మంగళవారం మండలం లోని కాటాపూర్ బెల్ట్‌లోని 6 గ్రామపంచాయతీలలో విస్తృ తంగా పర్యటించారు. అనంతరం ముఖ్య కార్యకర్తల సమా వేశం ఏర్పాటు చేసి గ్రామపంచాయతీ క్లస్టర్ల వారిగా ఇన్చా ర్జిలను ఎన్నుకున్నారు. నర్సాపూర్, అంకంపల్లి, పంభాపూర్ గ్రామపంచాయతీల క్లస్టర్ ఇంచార్జీలుగా మంకిడి నరసయ్య, ఇరుప వెంకటేశ్వర్లు, పట్టం కన్నయ్య, మంకిడి సంతోష్ రాజారాం, ఎర్రయ్య, కాంతారావు, సందీప్, కుమార్, సురేష్, రామస్వామి, రవీందర్, స్వామి వెంకటేష్, కృష్ణను ఎన్ను కున్నారు. బీరెల్లి, రంగాపూర్ క్లస్టర్ ఇన్చార్జిలుగా బెజ్జూర్ శ్రీనివాస్, వెంకటేశ్వర్లు, కాయితే లింగచారి, స్వామి, సురేష్, శివ కృష్ణారావు, రమేష్, సూర్యకాంత్, ముత్తయ్య ఇప్ప లక్ష్మిని ఎన్నుకున్నారు. కాటాపూర్, దామెరవాయి క్లస్టర్ ఇన్చార్జి లుగా పుల్లూరు చిరంజీవి, బాబు సత్యం సంతోష్ సతీష్ కిషోర్, నరేష్, రెహమాన్, లక్ష్మణ్, చిరంజీవి నరసింహులు రంజిత్, వెంకన్న తదితరులను ఎన్నుకున్నారు. ఈ కార్యక మంలో మేడారం ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ అర్రెం లచ్చుపటేల్, పాక సాంబయ్య, ముజఫర్, అశ్విని సూర్యనారాయణ, నరసింహస్వామి, ఇరుసడ్ల నారాయణ, పులి రవి రాములు, కత్తి నారాయణ, పల్నాటి సత్యం, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



కాళేశ్వరంలో మహా కుంభాభిషేకం వాల్ పోస్టర్స్ ఆవిష్కరణ

నవతెలంగాణ-మహదేవపూర్

మహాదేవపూర్ మండలంలోని శ్రీ కాళేశ్వర ముక్తేశ్వర స్వామి దేవస్థానంలో ఈనెల 7వ తేదీ నుండి 9వ తేదీ వరకు జరిగే మహా కుంభాభిషేకం వాల్ పోస్టర్స్‌ను మంగళవారం దేవాదాయశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజ రామయ్యర్, కమిషనర్ శ్రీధర్ ఆవిష్కరించారు. అనంతరం దేవాదాయశాఖ అధికారులకు ఆహ్వాన పత్రికలు అందజేశారు. ఈ కార్యక్రమంలో రీజనల్ జాయింట్ కమిషనర్ రామకృష్ణారావు, దేవస్థానం కార్యనిర్వహణాధికారి ఎస్ మహేష్, ఉప ప్రధానార్చకులు పనకంటే ఫణింద్రశర్మ పాల్గొన్నారు.

6వరకు అభ్యంతరాల స్వీకరణ



- ఎంపీడీఓ జి జవహర్ రెడ్డి

నవతెలంగాణ-గోవిందరావుపేట

ఓటర్ల జాబితాపై ఈనెల 6వరకు రాజకీయ పార్టీల అధ్యక్ష, కార్యదర్శులు వారి సలహాలు, సూచనలు అభ్యంతరాలను ఇస్తే స్వీకరిస్తామని ఎంపీడీఓ జి జవహర్‌రెడ్డి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో స్థానిక గ్రామపంచాయతీ ఎన్నికలు-2025లో భాగంగా ఓటర్ జాబితాలపై అన్ని రాజకీయ పార్టీల అధ్యక్ష, కార్యదర్శులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ 7న తుది జాబితా పంపించాల్సి ఉందని, సవరణల పట్ల అభ్యంతరాలు తెలపాలని అన్నారు. ఈ సమావేశంలో కాంగ్రెస్, బీజేపీ, బీఎస్పీ, సీపీఐ, సీపీఐ(ఎం) అధ్యక్ష కార్యదర్శులు, తాసిల్దార్ సృజన్ కుమార్, ఎస్ కమలాకర్, ఇన్చార్జి ఎంపీఓ శరత్‌బాబు, గ్రామ పంచాయతీల కార్యదర్శులు పాల్గొన్నారు.

శ్రమజీవుల సంక్షేమం పట్టని బడ్జెట్

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు రాపర్తి సోమయ్య



నవతెలంగాణ-జఫర్‌గడ్

నరేంద్రమోడీసర్కార్ ప్రవేశపెట్టిన బడ్జెట్, పెట్టుబడిదారులకు జేబులు నింపేవిధంగా ఉందని దేశంలో కార్మిక, రైతాంగ ప్రజల సంక్షేమం గురించి ఏమాత్రంపట్టించుకోకుండా బడ్జెట్ ప్రవేశపెట్టడం విడ్డూరంగా ఉందని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాపర్తి సోమయ్య డిమాండ్ చేశారు. మంగళవారం మండల కేంద్రంలో గాంధీ సెంటర్ కూడలిలో సీపీఐ(ఎం) మండల కమిటీ ఆధ్వర్యంలో బడ్జెట్ పత్రాలను దహ నంచేసి నిరసన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం సోమయ్య మాట్లాడుతూ బడ్జెట్లో కేటాయింపులు సవరించి రాష్ట్రానికి నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. కేంద్రబడ్జెట్లో తెలంగాణకు నిధులు కేటాయిస్తూ బడ్జెట్‌ని సవరించి పు నపరిశీలన చేసి మరలా బడ్జెట్‌నుప్రవేశ పెట్టాలని డిమాండ్ చేశారు. బడ్జెట్లో అన్ని రాష్ట్రాల మాదిరిగా అన్ని రకాల పన్ను ను కష్టజీవుల కష్టం నుంచి పన్నుల చెల్లిస్తూ ఉంటే, అదే కష్టజీవుల బతుకులను బాగు చేయడానికి ఎలాంటి ప్రయత్నం చేయ లేదని విమర్శించారు. దేశంలో మాత్రం కార్పొరేట్ల లాభాలకోసం ధరలు పెంచు తూ సామాన్లపై వారాలు మోపుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల కార్యదర్శి గుండెబోయిన రాజు, జిల్లా కమిటీ సభ్యులు ఎండి.షబానా, మండల కమిటీ సభ్యులు కాట సుధాకర్, వడ్లకొండ సుధాకర్, ఎస్‌కే.ఇక్బాల్, యాతం సమ్మయ్య, సాకి నరసింగం, శోభ, నాయకులు మంచోజి నారాయణ, పవన్ చారి, సమ్మయ్య, యాదమ్మ, కాట శీను, తదితరులు పాల్గొన్నారు.

అండర్‌పాస్ బ్రిడ్జి నిర్మించేంతవరకు దీక్షలు

- ఐద్వా జిల్లా నాయకులు బూడిది అంజమ్మ



నవతెలంగాణ-జనగామ

బాణాపురం బైపాస్ రోడ్డుపై అండర్‌పాస్ బ్రిడ్జినినిర్మించేంతవరకు సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో దీక్షకు కొనసాగిస్తామని ఐద్వా మహిళా సంఘం జిల్లా నాయకురాలు బూడిద అంజమ్మ స్పష్టం చేశారు. బ్రిడ్జినిర్మాణం చేపట్టాలని డిమాండ్ చేస్తూ సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో చేపట్టిన రిలే నిరాహార దీక్షలు మంగళవారం 12వ బూడిద అంజమ్మ ప్రారంభించారు. ఈ దీక్షలో పట్టణకమిటీ సభ్యులు బూడిది ప్రసాద్, శనిగచెర్ల శిరీష, నాలగిరి సాయికిత్రి, చిలుకూరి మల్లమ్మ, మేకల నరసమ్మ, శివరాత్రి హేమలత, మేరోజు విజయ, సముద్రాల సైలస్, మేడ చిన్న ఏసులు కూర్చున్నారు. ఈ సందర్భంగా బూడిదఅంజమ్మ మాట్లాడుతూ హైవే రింగ్ రోడ్డుపై బ్రిడ్జి నిర్మించకపోతే ఇటువైపుగా వెళ్లే ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటారన్నారు.జిల్లా అధికారులు, ఎమ్మెల్యే ఎంపీ, ప్రజాప్రతినిధులు వెంటనే స్పందించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ప్రజలను సమీకరించి పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని ఆమె హెచ్చరించారు.

అగ్ని ప్రమాద బాధితులను ఆదుకోవాలి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి



నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్

మండలంలోని ఇప్పగూడెంలోని సోమవారం ప్రమాదవశాత్తు గ్యాస్ సిలిండర్ పేలి కాలిపోయిన ఇండ్లను మంగళవారం సీపీఐ(ఎం) గ్రామ కమిటీ ఆధ్వర్యంలో పరిశీలించి బాధిత కుటుంబాలను పరామర్శించారు. అనంతరం సీపీఐ(ఎం) పార్టీ జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి మాట్లాడుతూ గ్యాస్ సిలిండర్ పేలి తోడందెల క్రిష్ణమూర్తి,మల్లయ్య,ఐలయ్యఇండ్లు పూర్తిగా మంటల్లో కాలిపోయి ఆ ఆకుటుంబాలు రోడ్డునపడ్డాయన్నారు. వెంటనే కలెక్టర్ స్పందించి ఆర్థిక సహాయం అందించాలని కోరారు. మంటల్లో పూర్తిగా ఇల్లుకాలిపోవడంతో పాటు ఇంట్లో ఉన్న వస్తువులు వంటసామాను, బట్టలు, టీవీలు, ఫ్రిడ్జ్‌లు, నగదు డబ్బులు ఇంకా విలువైన కాగితాలు కాలిపోయాయని అన్నారు. ఒక్కో కుటుంబానికి 20 లక్షల చొప్పున నష్టం జరిగిందని వెంటనే ప్రభుత్వం స్పందించి ఆ కుటుంబాలకు ఆర్థిక సహకారం అందించి డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లను మంజూరు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాపర్తి రాజు, మండల కార్యదర్శి మునిగెలరమేష్, గ్రామ కార్యదర్శి కొడెపాక యాకయ్య, నాయకులు కుర్ర ఉప్పలయ్య, కత్తుల రాజు, మంద మహేందర్, వంగపండ్ల సోమయ్య, దైద కుమార్, చట్ల రాజు, కిష్టయ్య, రామగోని సతీష్, కొమురయ్య, గొడిశాల యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

కుక్కల దాడిలో 25 గొర్రెలు మృతి

నవతెలంగాణ-పాలకుర్తి



గొర్రెల మందపై కుక్కలు మొక్కుబడిగా దాడి చేయడంతో 25 గొర్రెలు మృత్యువాతపడ్డాయి. మరో ఐదు గోర్లు గాయపడిన ఘటన మండలంలోని చెన్నూరు చోటుచేసుకుంది. చెన్నూరు గ్రామానికి చెందిన జోగు అశోక్ తెలిపిన వివరాల ప్ర కారం తన ఇంటి పక్కనే ఉన్న గొర్రెల దొడ్డిలో గొర్రెలు ఉండగా మంగళవారం తెల్లవారుజామున కుక్కలు మూకుమ్మడిగా దాడి చేసి 25 గొర్రెలను చంపేశాయని తెలిపారు. మతి చదిన గొర్రెలను చూసి గొర్రెల కాపరి అశోక్ కన్నీరు మున్నీరై విలపించాడు. 25 గొర్రెలు మతి చెందడంతో సుమారు మూడు లక్షల 50 వేలు నష్టపోయానని తెలిపారు. కుక్కల నివారణకు ప్రభుత్వం చర్యలు చేపట్టి గొర్రెల కాపరికి ప్రభుత్వం ఆర్థికంగా ఆదుకోవాలని గొర్రెలు మేకల కాపరుల సంఘం మండల కార్యదర్శి జిట్టబోయిన రమేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గొర్రెలనే జీవనాధారంగా నమ్ముకుని జీవిస్తున్న అశోక్ కుటుంబాన్ని ఆదుకోవాలని అన్నారు.

ఆశ్రమ పిల్లలకు నిత్యావసర సరుకుల పంపిణీ

నవతెలంగాణ-లింగాలఘణపురం

మాజీ జెడ్పిటిసి గుడి వంశీధర్ రెడ్డి కావ్య పెళ్లిరోజు సందర్భంగా మంగళవారం జనగామలోని అతిథి గృహ పిల్లల ఆశ్రమంలో జనగామ వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీడైరెక్టర్ బుషిగంపల ఆంజనేయులు నిత్యవసర సరుకులు, బియ్యం 25 కేజీల బియ్యం పంపిణీ చేసి ఆశ్రమంలో ఉన్నటువంటి పిల్లలతో కేక్ కట్ చేసి పెళ్లిరోజు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో పులిగిల్ల శ్రీకాంత్, గండి సుకేష్, మడపు శశి కుమార్, పాము శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

గీతా కార్మికుడికి గాయాలు

నవతెలంగాణ-పాలకుర్తి

తాటి చెట్టు పైనుండి పడి గీతా కార్మికుడు కి గాయాలైన ఘటన మంగళవారం మండలంలోని మల్లంపల్లిలో చోటుచేసుకుంది. మల్లంపల్లి గ్రామానికి చెందిన గిరగాని సుధాకర్ తాటి చెట్టు ఎక్కుతుండగా ప్రమాదవశాత్తు చెట్టు పైనుండి జారిపడటంతో తీవ్రంగా గాయపడగా మెరుగైన వైద్యం కోసం పాలకుర్తి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారని స్థానికులు తెలిపారు. సుధాకర్ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని గీతా కార్మికులు కోరారు.

భూరికార్డుల ప్రక్రియను సజావుగా నిర్వహించాలి : కలెక్టర్

నవతెలంగాణ-జనగామ



భూరికార్డుల పహాణీ డిజిటలైజేషన్ ప్రక్రియను సజావుగా తప్పులు లేకుండా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అధికారులను ఆదేశించారు. మంగళవారం ఆయన రఘునాథపల్లి మండల తహసీల్దార్ కార్యాలయాన్ని ఆకస్మికంగా సందర్శించి రికార్డులను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రోజూవారీ భూరికార్డులకు సంబంధించిన పహాణీల డిజిటలైజేషన్ విధానాన్ని క్షుణ్ణంగా పర్యవేక్షించి, సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈ ప్రక్రియను ఎటువంటి పొరపాట్లకు ఆస్కారం ఇవ్వకుండా వేగవంతం చేయాలని, సమగ్రంగా సరైన విధంగా డిజిటైజ్ చేయాలని ఆదేశించారు. అనంతరం మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయాన్ని సందర్శించి, పరిశీలించారు. ఈ నేపథ్యంలో గ్రామ పంచాయతీలకు సంబంధించిన రెండవ అనుబంధ ఓటరు జాబితాలో నమోదైన, నమోదు కాని ఓటర్ల వివరాల్లో మార్పులు,చేర్పులు వంటి వాటిని ఎలాంటి తప్పులు దొర్లకుండా, సక్రమంగా ఆన్లైన్ నమోదు చేయాలని సూచించారు. అలాగే ఉపాధ్యాయ శాసనమండలి ఎన్నికల నిర్వహణకు సంబంధించి పోలింగ్ కేంద్రాల్లో తగిన అన్ని ఏర్పాట్లను చేపట్టాలని సూచించారు. ఈ తనిఖీలో తహసీల్దార్ మోసిన్, డీటీ శంకర్,ఎంపీడీఓ శ్రీనివాసులు పాల్గొన్నారు.

బడ్జెట్‌లో వ్యవసాయ, ఉపాధి రంగానికి మొండిచేయి

- వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు జి.నాగయ్య



నవతెలంగాణ-జనగామ

కేంద్ర ప్రభుత్వం బడ్జెట్లో వ్యవసాయ, ఉపాధిహామీ రంగానికి మొండి చేయి చూపించిందని వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు జి.నాగయ్య అన్నారు. మంగళవారం జనగామ జిల్లా వ్యవసాయ కార్మిక సంఘం విస్తృతస్థాయి సమావేశంజిల్లా కేంద్రంలోని ప్రజాసంఘాల కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు గంగాపురం మహేందర్ అధ్యక్షతన నిర్వహించగా నాగయ్య ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ ఉపాధి హామీ రంగానికి అనుకూలంగా లేదన్నారు. ఆర్థికశాఖ మంత్రి శనివారం కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారాం పార్లమెంటులో ప్రవేశపెట్టిన కేంద్రబడ్జెట్ ప్రజలను వంచనచేసి బడా కార్పొరేట్ శక్తులకు ఊడిగం చేసేవిధంగా ఉందన్నారు. ప్రజలకు ఆసరాగా లేని 2025- 26 బడ్జెట్ తన రాజకీయ అవసరాలే ఉపయోగించుకున్నట్లు తప్ప దేశ దేశ అభివృద్ధి పట్టించుకున్నట్లు ఏమాత్రం లేదని విమర్శించారు. ఉపాధి హామీ చట్టంలో ప్రభుత్వం ఇచ్చిన నిబంధనలు ఏ ఒక్కటి అమలు కావడం లేదన్నారు.

అలాగే ఎలాంటి షరతులు లేకుండా రోజువారి వేతనం రూ.600 లు ఇవ్వాలని, పని ప్రదేశాల్లో తట్టా, పార, టెంటు, గడ్డపార, నీరు, మెడికల్ కిట్టు వంటి వసతులు కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. గతంలో ఇచ్చిన ఉపాధి కూలీలకు రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల హామీలు ఇచ్చిన వాగ్దానం ప్రకారం వ్యవసాయ కూలీలకు 12 వేల రూపాయలు ఇస్తానన్న హామీ ఇప్పటివరకు కూడా ఇవ్వలేదు అన్నారు. ఉపాధిహామీకార్డు ఉన్న ప్రతి ఒక్కరికి రూ.12వేలు వర్తించాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. పని ప్రదేశాల్లో పనిచేస్తున్న ప్రతికూలీకి గతంలో ఇచ్చిన మాదిరిగానే పేస్లిప్‌లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఇంతకుముందు ఇచ్చిన బడ్జెట్ కన్నా ఈ సంవత్సరం తక్కువ బడ్జెట్ ప్రవేశపెట్టారని, ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం ఉపాధిహామీ చట్టానికి బడ్జెట్ లో సరియైన నిధులు కేటాయించాలని ప్రభుత్వాన్ని కోరారు. లేనిపక్షంలో దశలవారీగా ఉపాధి కూలీలను ఐక్యం చేసి పోరాటాలు చేస్తామని హెచ్చరించారు.

ఈ సమావేశంలోతెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జనగామ జిల్లా ప్రధాన కార్యదర్శి సింగారపు రమేష్, నాయకులు గోసంగి శంకరయ్య, రాములు, స్వరూప, ఇంజ ఎల్లయ్య, నాగారపు ఉప్పలయ్య,పాలమాకుల రవి, కోరుకొప్పుల యాకన్న, ఐలాపురం నరసమ్మ, కుమ్మెర సుధా తదితరులు పాల్గొన్నారు.

క్యాన్సర్‌పై పోరాటం ఒక సామాజిక బాధ్యత : న్యాయమూర్తి విక్రమ్

నవతెలంగాణ-జనగామ

క్యాన్సర్‌పై పోరాటం ఒక సాజిక బాధ్యతగా ప్రతి ఒక్కరు తీసుకొని ప్రజల్లో చైతన్యం కల్పించాలని జిల్లా జడ్జి సి.విక్రమ్ అన్నారు. మంగళవారం ప్రపంచ క్యాన్సర్ దినోత్సవాన్ని పురస్కరించుకొని జనగామ లీగల్‌సర్వీసెస్ అథారిటీ ఆధ్వర్యంలో మాతశిశు ఆరోగ్యకేంద్రంలో అవగాహనా సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా క్యాన్సర్‌పై అవగాహన పెంచడం, రోగ నిర్ధారణ, నివారణ, చికిత్సలో పురోగతిపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా సీనియర్ సివిల్ జడ్జి పాల్గొని మాట్లాడుతూ క్యాన్సర్ దినోత్సవం ముఖ్య ఉద్దేశ్యాలను, నివారణమార్గాలను, ఆరోగ్యకర జీవనశైలిఅనుసరించడం మంచిఆహరం, ఆరోగ్య పరీక్షలు చేయించుకోవడం వంటి వాటిపై మాట్లాడారు. కాలు ష్య పరిసరాలను నివారించడం,కాన్సర్ రోగులకు మానసిక,ఆర్థిక సామాజిక మద్ద తు అవసరమన్నారు. క్యాన్సర్ బాధితులకు, వారికుటుంబ సభ్యులకు, స్నేహితులు ధైర్యం కల్పించాలన్నారు. అనంతరం జిల్లా వైద్యాధికారి డాక్టర్ కే.మల్లికార్జున్ రావు మాట్లాడుతూ శరీరంలో ఏదైనా భాగంలో గడ్డలు కనిపించటం, శరీర బరువు ఆకస్మికంగా తగ్గడం,అసాధారణ రక్తస్రావంవంటివి క్యాన్సర్ లక్షణాలుగా చెపుతామని



అన్నారు. మహిళలలో గర్భాశయ కాన్సర్ లను ప్రత్యేక పరీక్షలను జరిపి గుర్తిస్తున్నామని తెలిపారు.

ఈ కార్యక్రమంలో డాక్టర్ డి.గోపాల్ రావు జనగామ ఎంసీహెచ్ ప్రోగ్రాం ఆఫీసర్లు, సిబ్బంది, వుట్ పేషెంట్‌లు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

వేరుశనగ మార్క్‌ఫెడ్ ద్వారా కొనుగోలు చేయాలి : తెలంగాణ రైతు సంఘం



నవతెలంగాణ-జనగామ

వేరుశనగకు మద్దతు ధర రూ.10 వేలు ఇచ్చి మార్క్ ఫెడ్ ద్వారా కొనుగోలు చేయాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్యా చందు నాయక్ డిమాండ్ చేశారు. మంగళవారం మార్కెట్‌యార్డులో తెలంగాణ రైతు సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో మార్కెట్ కార్యదర్శికి వినతి పత్రం అందజేశారు. అనంతరం నిర్వహించిన కార్యక్రమానికి పట్టణ కార్యదర్శి మంగ భీరయ్య అధ్యక్షత వహించగా భూక్యా చందునాయక్ మాట్లాడుతూ జిల్లాలో వేరుశనగ పంట అధికంగా సాగు అవుతుందన్నారు. ఈ విషయాన్ని దష్టిలో పెట్టుకొని జిల్లాలోని అన్ని మార్కెట్ యార్డులలో వ్యాపారస్తులు సిండికేట్ గా మారి రైతులకు మద్దతు ధర రాకుండా కుట్రలు చేస్తున్నారు అన్నారు. వేరుశనగ సాగు చేసే సమయంలో క్వింటాలు విత్తనాలు రూ. 12 నుంచి 14 వేల రూపాయలు అమ్మినటువంటి వ్యాపారులు చివరికి పంట చేతికి వచ్చేసరికి క్వింటాలకు రూ. 5వేల నుండి రూ. 6500 లోపే కొనుగోలు చేస్తున్నారని మండిపడ్డారు. నేటికి జిల్లాలో సుమారు 1500 బస్తాల వేరుశనగను ప్రైవేటుగా కొనుగోలు చేయడం వల్ల రైతులు భారీ నష్టపోయారని తెలిపారు. మద్దతు ధర రూ. 7200 ఉన్నా కూడా జిల్లాలో ఎక్కడ మద్దతు ధర అమలు కావడం లేదన్నారు.

తక్షణమే జిల్లా మార్కెటింగ్ అధికారులు జోక్యం చేసుకొని కనీస మద్దతు ధర 7200 రూపాయలు అమలు చేయాలని ఆయన అధికారులను కోరారు. వేరుశనగ ఉత్పత్తి ఖర్చులు రెట్టింపు అయ్యాయని అమ్మేటప్పుడు మాత్రం రైతులకు మద్దతు ధర లభించడం లేదన్నారు. అదేవిధంగా కందులు, వేరుశనగ, ఇతర పప్పు దినుసు ప్రభుత్వం ద్వారా కొనుగోలు చేపట్టే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి రామావత్ మీట్యా నాయక్ , గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి అజ్మీర సురేష్ నాయక్, సంఘం నాయకులు కర్రే రాములు రైతులు పాల్గొన్నారు.

కార్మిక వ్యతిరేక బడ్జెట్‌ను వ్యతిరేకిస్తూ కేంద్రం దిష్టిబొమ్మ దగ్ధం

నవతెలంగాణ-జనగామ

కేంద్ర బిజెపి ప్రభుత్వం ఇటీవల ప్రవేశపెట్టిన బడ్జెట్ కార్మికులకు కర్షకులకు ప్రజలకు వ్యతిరేకంగా, సంపన్న వర్గాలకు మేలు చేసే విధంగా ఉందని ఆగ్రహం వ్యక్తం చేస్తూ మంగళవారం కేంద్ర బీజేపీ ప్రభుత్వ దిష్టిబొమ్మను సీఐటీయూ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నెహ్రూపార్క్ సెంటర్‌లో దహనం చేసి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు రాపర్తి రాజు సుంచు విజేందర్‌లు మాట్లాడుతూ కేంద్ర బడ్జెట్ తీరు చూస్తే ఈ ప్రభుత్వం ఎవరి కోసం పని చేస్తుందో అర్థంఅవుతుందని తీవ్రంగా మండిపడ్డారు. కార్పొరేట్ సంపన్న వర్గాలకు దేశ సంపదదోచిపెట్టే విధంగా బడ్జెట్ రూపకల్పన చేయడం బిజెపి మతోన్మాద ఆర్థిక దివాలకోరుతనానికి నిదర్శనమని పేర్కొన్నారు. దేశంలో సంపద సృష్టించే కార్మికులు, కర్షకులు,పేదలు ప్రజల పైన భారాల మోపే పద్ధతిలో ఈ బడ్జెట్ ఉండడం సిగ్గుచేటన్నారు. కార్మికుల కనీస వేతనాలు పెంచేఆలోచన ఈ బడ్జెట్‌లో లేదన్నారు.ఈ బడ్జెట్ దేశంలో పేదరికం నిరుద్యోగం సామాన్యులపై ధరల భారం పెరిగే విధంగా ఉందని ఈ బడ్జెట్ ను ప్రతి ఒక్కరు వ్యతిరేకించాలని కోరారు. బీజేపీ ప్రభుత్వం ప్రజావ్యతిరేక కార్మిక వ్యతిరేక విధానాలను అనుసరిస్తూ అంబానీ ఆదాని బడా కార్పొరేట్ శక్తులకు గులాంగిరి చేస్తుందనివిమర్శించారు. ఈ విధానా



లను పసంహరించుకునేందుకు ప్రభుత్వంపై పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపట్టాల్సిన పరిస్థితి నెలకొందని అన్నారు. రాబోయే కాలంలో కార్మిక వర్గం కార్పొరేట్ పెట్టుబడిదారులకు ఊడిగం చేసే బిజెపి ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాడడానికి సిద్ధంకావాలని పిలుపునిచ్చారు. ఈ నిరసన కార్యక్రమంలో సిఐటియు జిల్లా పట్టణ నాయకులు బూడిద ప్రశాంత్, గంగరబోయిన మల్లేష్ రాజ్, కళ్యాణం లింగం, వెంకటేష్, శివ, ఉపేందర్, బూడిద నవీన్ తదితరులు పాల్గొన్నారు.

అంతరాలు లేని సమాజమే ధ్యేయంగా ఉద్యమాలు

నవతెలంగాణ జనగామ

దేశ సంపద ప్రజలందరికీ చెందాలని, అంతరాలులేని సమాజ నిర్మాణానికి సిపిఐ వంద సంవత్సరాలుగా ఈ దేశ ప్రజలకు స్వాతంత్ర ఫలాలు అందాలని సుదీర్ఘ కాలంగా పోరాటాల నిర్వహిస్తున్నదని సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకట్ రెడ్డి అన్నారు. సిపిఐశత జయంతి ఉత్సవాల సందర్భంగా మంగళవారం జనగామ పట్టణంలోని ప్రిస్టన్ గ్రౌండ్ నుండి కామాక్షి ఫంక్షన్‌హాల్ వరకు భారీర్యాలీ నిర్వహించారు. అనంతరం సిపిఐ జనగామ జిల్లా కార్యదర్శి, మాజీ ఎమ్మెల్యే సిహెచ్.రాజారెడ్డి అధ్యక్షతన బహిరంగ సభ నిర్వహించారు ఈ బహిరంగ సభలో ముఖ్యఅతిథిగా సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకట్‌రెడ్డి హాజరై మాట్లాడుతూ సిపిఐ సమా సమాజ స్థాపన కోసం అంతరాలు లేని నవ సమాజ



నిర్మాణం కొరకు 1925 డిసెంబర్ 26న ఉత్తర ప్రదేశ్‌లోని కాన్పూర్‌లో పురుడు పోసుకుందన్నారు. జిల్లాలో భారీ పరిశ్రమలు నెలకొల్పాలని, ఇళ్ల స్థలాలు పక్కా ఇల్లు నిర్మించుటకు కషి చేయాలని, యువత ఉపాధి అవకాశాలు కల్పించాలని, ప్రభుత్వం విద్య వైద్యం అందించాలని, దేవాదుల ప్రాజెక్టు అసంతృప్తిగా మిగిలి ఉన్న దాన్ని పూర్తి చేయుట కు పోరాటాలు చేయాలని ఆయన అన్నారు.

కమ్యూనిస్టులు ఐక్యం కావాలి : సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కలపల్లి శ్రీనివాసరావు దేశంలో చీలిపోయి ఉన్న కమ్యూనిస్టు పార్టీలన్నీ ఐక్యం కావాలని సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కలపల్లి శ్రీనివాసరావు అన్నారు. బహిరంగ సభకు హాజరై ఆయన మాట్లాడుతూ దేశంలోని మావోయిస్టులు తమ పందాలు మార్చుకొని ప్రజాస్వామ్య పద్ధతుల్లో పోరాటాలకు కమ్యూనిస్టులతో కలిసి రావాలని వారు అన్నారు. కమ్యూనిస్టు పార్టీలన్నీ ఐక్యం అయితే ఎర్రకోటపై ఎర్రజెండా ఎగరడం ఖాయమని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యురాలు పాతూరి సుగుణమ్మ జిల్లా సహాయ కార్యదర్శులు ఆకుల శ్రీనివాస్ ఆది సాయన్న చొప్పరి సోమయ్య కాబట్టి యాదగిరి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర బడ్జెట్‌లో మహిళా సంక్షేమానికి నిధుల కొరత

- ఐద్వా జిల్లా కార్యదర్శి ఎండి.షబానా



నవతెలంగాణ-జఫర్‌గడ్

కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ లో మహిళా సంక్షేమానికి నిధుల కొరత ఉందని అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం ఐద్వా జిల్లా కార్యదర్శి ఎండి.షబానా పేర్కొన్నారు. మంగళవారం మండల కేంద్రంలో అంబేద్కర్ చౌరస్తాలో ఐద్వా ఆధ్వర్యంలో బడ్జెట్ పై నిరసన కార్యక్రమం ఐద్వా జిల్లా కమిటీ సభ్యురాలు మాట్యాడ శోభ అధ్యక్షతన నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఐద్వా జిల్లా కార్యదర్శి ఎండి.షబానా ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్లో మహిళా సంక్షేమానికి నిధుల కొరత సరైంది కాదన్నారు. సమాజంలో సగభాగంగా ఉన్న మహిళల పట్ల నరేంద్ర మోడీ బిజెపి ప్రభుత్వం మహిళా సంక్షేమానికి నిధుల కొరత విధించడం సరైనది కాదని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. మహిళలను రక్షించడంలో కేంద్ర ప్రభుత్వం విఫలమైందని అన్నారు. కేంద్ర బడ్జెట్లో తెలంగాణకు తీవ్రఅన్యాయం జరిగిందని అన్నారు. కేంద్ర బడ్జెట్ కార్పోరేట్ వర్గాలకు కొమ్ము కాసేలా ఉందని అన్నారు. ఆర్థిక వ్యవస్థలోని పలు రంగాలు ఎదుర్కొంటున్న సమస్యలను నిరుద్యోగం వేతనాల కుంగుబాటు వంటి కారణాల వలన మెజార్టీ వర్గాల కొనుగోలు శక్తి వరుబడిందని ఈ సమస్యలకు మూల కారణాలు కేంద్ర బడ్జెట్లో విద్యా వైద్యంకు అతి తక్కువ నిధులు కేటాయించి పేదలకు తీవ్ర అన్యాయం చేసిందని అన్నారు. ఉపాధి హామీ పథకానికి నిధులు తగ్గించి పేదల ఉపాధిని దెబ్బతీసే విధంగా కేంద్ర ప్రభుత్వం వ్యవహరించడం సరికాదన్నారు. పట్టణ ప్రాంతాలకు ఉపాధి హామీ విస్తరించాలని పేదలు ఒకవైపు కోరుతున్నారు. ఉన్న ఉపాధి హామీ పథకాన్ని తగ్గించడానికి కుట్ర చేయడం సిగ్గుచేటు అన్నారు.

తెలంగాణ అభివృద్ధి కోసం కేంద్ర బడ్జెట్లో నిధుల కోసం ఫిబ్రవరి 10న ఇందిరా పార్క్ వద్ద జరిగే ప్రజా సంఘాల ధర్నాలో అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బొడ్డు యాదమ్మ, రజిత, స్వరూప తదితరులు పాల్గొన్నారు.

గీత కార్మికుల సంక్షేమం పట్ల ప్రభుత్వం నిర్లక్ష్యం

- కేజీకేఎస్ జిల్లా కార్యదర్శి బాల్నే వెంకటమల్లయ్య



నవతెలంగాణ-పాలకుర్తి

కల్లుగీత కార్మికుల ఓట్లతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం కల్లుగీత కార్మికుల పట్ల నిర్లక్ష్యం వహిస్తూ సమస్యలను పరిష్కరించకుండా కాలయాపన చేస్తుందని కేజీ కేఎస్ జిల్లా కార్యదర్శి బాల్నే వెంకట మల్లయ్య ఆరోపించారు. మంగళవారం మండల కేంద్రంలో గల గౌడ కమ్యూనిటీ హాల్లో కల్లుగీత కార్మిక సంఘం క్యాలెండర్ ను ఆవిష్కరించారు. అనంతరం కమ్మగాని పరశురాములు అధ్యక్షతన జరిగిన సమావేశంలో వెంకట మల్లయ్య మాట్లాడుతూ జిల్లాలో పెండింగ్‌లో ఉన్న ఎక్స్ గ్రేషియాలకు నిధులు కేటాయించి బాధిత కుటుంబాలకు పరిహారం అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. 2024 అక్టోబర్ 18న రాష్ట్రస్థాయి సదస్సు హైదరాబాదులో జరిపి కాంగ్రెస్ ఇచ్చినహామీలను గుర్తుచేస్తూ 22 డిమాండ్స్ ను రూపొందించి ప్రభుత్వానికి నివేదిక అందజేసినప్పటికీ ఏఒక్క డిమాండ్ పరిష్కరించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. వృత్తిలో ప్రమాదాలను నివారించడానికి కాటమయ్య రక్షణ కవచం పేరుతో సేఫ్టీ మోకులను ప్రభుత్వం గీతా కార్మికులకు అందించడం పట్ల కృతజ్ఞతలు తెలిపారు. జనగామ జిల్లాకు సర్దార్ సర్వాయిపాపన్న పేరు పెట్టాలని ప్రభుత్వాన్ని సూచించారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యులు కమ్మగాని నాగన్న గౌడ్, కమ్మగాని రమేష్‌గౌడ్, కేజీకేఎస్ నాయకులుకమ్మగాని శ్రీకాంత్, కమ్మగాని సారయ్య, బండి మదర్, కమ్మగాని వెంకటేష్, దేవేంద్రం, కమ్మగాని కొమురయ్య కమ్మగాని రామ్మూర్తి, వడ్లకొండ యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

బాలయేసు స్కూల్ ప్రిన్సిపాల్ దిష్టి బొమ్మ దగ్ధం



నవతెలంగాణ-బచ్చన్నపేట

దేవురుప్పుల మండల కేంద్రంలోని బాలయేసు ఇంగ్లీష్ మీడియం స్కూల్ ప్రిన్సిపాల్ ఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘ నాయకులపై దుష్ప్రచారం మానుకోవాలని ఎస్ఎఫ్ఐ బచ్చనపేట మండల కమిటీ ఆధ్వర్యంలోప్రిన్సిపాల్ దిష్టిబొమ్మ దహనం చేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి దండుగుల మురళీకృష్ణ మాట్లాడుతూ బాలయేసు ఇంగ్లీష్ మీడియం స్కూల్ యాజమాన్యం విద్యా హక్కు చట్టానికి వ్యతిరేకంగా వ్యవహరిస్తుందన్నారు. పేద విద్యార్థుల నుండి ఇష్టానుసారంగా ఫీజులు వసూలు చేస్తున్నా విద్యా శాఖ అధికారులు చర్యలు తీసుకోకుండా స్కూల్ యాజమాన్యం తో కుమ్మక్కయ్యారని అన్నారు. విద్యాహక్కు చట్టంప్రకారం విద్యార్థులకు మౌలిక సదుపాయాలు కల్పించలేదన్నారు. ఫీజుల సంబంధించి కూడా కమిటీ లేకుండా 2009 విద్యాహక్కు చట్టానికి వ్యతిరేకంగా అధిక ఫీజులు వసూలు చేస్తున్నారు అన్నారు. విద్యార్థుల తల్లదండ్రులతో నిర్లక్ష్యంగా వ్యవహరించిన ప్రిన్సిపాల్ పై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. సొసైటీ భూములకు తనస్వార్థం కోసం తన పేరుపై నమోదు చేసుకున్నారు అన్నారు. విద్యార్థి మరణిస్తే సంఘటనపై విద్యార్థులు వెళ్లి సందర్శన చేస్తే వారిపై అనుచిత వ్యాఖ్యలు చేస్తున్న ప్రిన్సిపాల్ దిష్టి బొమ్మ దహనం చేసినట్లు పేర్కొన్నారు. విద్యార్థి సంఘాల నాయకులపై అనుచిత వ్యాఖ్యలు చేస్తే చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు.

ఈ విషయంలో జిల్లా కలెక్టర్ స్పందించి తగు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు అఖిల్, శ్రీధర్, సూర్య, లక్ష్మణ్, ప్రశాంత్, నరసింహులు, విజయ్, అఖ్లేష్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల హాజరు శాతాన్ని పెంచాలి: ఎంఈవో

● ప్రభుత్వ పాఠశాలల తనిఖీ..

నవతెలంగాణ-తొర్రూర్‌రూరల్



మండలంలోని స్థానిక జమస్తాపురం, ఖానాపురంలో గల ప్రాథమిక పాఠశాలలను మండల విద్యాశాఖాధికారి మహంకాళి బుచ్చయ్య ఆకస్మిక తనిఖీ చేసి పాఠశాల విద్యార్థుల హాజరు శాతాన్ని పెంచాలని, విద్యార్థులకు నాణ్యమైన విద్య బోధన అందించాలని, ఉపాధ్యాయులు విధిగా సమయపాలన పాటించాలని ఉపాధ్యాయులకు సూచించారు, పాఠశాలలోని విద్యార్థులను వారి సామర్థ్యాల విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో బోధించాలని ఉపాధ్యాయులకు సూచించారు. ఈకార్యక్రమంలో స్థానిక జమాస్తాపురం పాఠశాల ప్రధానోపాధ్యాయులు కుమారస్వామి, ఖానాపురం ప్రధానోపాధ్యాయులు వి.రఘు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, సీఆర్‌పీ ఎస్.రమేష్ తదితరులు పాల్గొన్నారు.



ప్రజలకు ప్రభుత్వానికి ఉద్యోగులు వారధి

● తెలంగాణ రాష్ట్ర గెజిటెడ్ అధికారుల సంఘం అధ్యక్షులు ఏలూరు శ్రీనివాసరావు

నవతెలంగాణ-మహబూబాబాద్

ప్రజలకు, ప్రభుత్వానికి ఉద్యోగులు, అధికారులు వారధిగా పనిచేయాలని, ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజలకు అందేలా కృషి చేయాలని తెలంగాణ అధికారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఏలూరు శ్రీనివాసరావు కోరారు. మంగళవారం తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం మహబూబాబాద్ జిల్లా శాఖ సర్వసభ్య సమావేశం జిల్లా అధ్యక్షులు మమ్మద్ రఫీ అధ్యక్షతన నిర్వహించగా రాష్ట్ర అధ్యక్షులు ఏలూరు శ్రీనివాసరావు ముఖ్యఅతిథిగా హాజరై మహబూబాబాద్ జిల్లా శాఖ డైరీని రాష్ట్ర ఉపాధ్యక్షులు అన్నమనేని జగన్ మోహన్ రావు తో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను పేదలకు చేరవేసిమంచి పేరు తీసుకురావాలని, ప్రజలకు, ప్రభుత్వానికి ఉద్యోగులు వారధిగా పని చేయాలని సూచించారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు అన్నమనేని జగన్మోహన్‌రావు, రాష్ట్ర కల్చరల్ సెక్రెటరీ కోల రాజేష్‌కుమార్, జిల్లా కార్యదర్శి కొప్పు ప్రసాద్, సహాధ్యక్షులు వేల్పుల శ్రీనివాస్, కోశాధికారి రాజశేఖర్, ఖమ్మం జిల్లా కార్యదర్శి వేలాద్రి, భూపాలపల్లి జిల్లా అధ్యక్షురాలు శైలజ, జనగాం జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్ జిల్లా అధికారులు డీటీవో సత్యనారాయణ, సివిల్ సప్లై అధికారి ప్రేమ్‌కుమార్, సీపీవో జిల్లా పరిషత్ సీఈవో పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు

ఫీల్డ్ అసిస్టెంట్‌పై విచారణ చేపట్టాలి

● అవినీతికి సహకరించిన అధికారులపై చర్యలు తీసుకోవాలి

● వామపక్ష పార్టీల నాయకుల డిమాండ్

నవతెలంగాణ-మరిపెడ



మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం నీలికుర్తి ఫీల్డ్ అసిస్టెంట్‌ను సస్పెండ్ చేయాలని వామపక్ష పార్టీల నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం మరిపెడ మండల కేంద్రంలో మీడియా సమావేశంలో వామపక్ష పార్టీల నాయకులు మాట్లాడుతూ మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం 14వ సామాజిక తనిఖీలు జనవరి 27న నీలికుర్తి గ్రామంలో నిర్వహించిన గ్రామసభలో నీలికుర్తి ఫీల్డ్ అసిస్టెంట్‌పై అవినీతి ఆరోపణలు జరగగా సుమారుగా రూ.8 లక్షల అవినీతికి పాల్పడినట్లు గ్రామ సభలో అధికారులు ధ్రువీకరించారని, అయినా అతనిపై చర్యలు తీసుకోలేదన్నారు. అదేవిధంగా జనవరి 29, 30 తేదీలలో మరిపెడ మండల పరిషత్ కార్యాలయంలో డీఆర్‌డీవో పీడీ ఆధ్వర్యంలో నిర్వహించిన మండల స్థాయి సామాజిక తనిఖీలు రికార్డులు పరిశీలించి సుమారుగా రూ.1,22,000 విలువైన పనులలో అవినీతి జరిగిందని రికవరికి ఆదేశాలు జారీ చేశారని తెలిపారు. కానీ గ్రామస్థాయిలో భారీ అవినీతి ఆరోపణలు జరిగిన విషయంపై పలు పార్టీ సంఘాల సభ్యులు, ప్రజాసంఘాలు ఫిర్యాదుల మేరకు విచారణ కమిటీకి ఆదేశించడం జరిగిందన్నారు. విచారణ అధికారులైనటువంటి మండల ఎంపీడీవో వెంటనే విచారణ ప్రారంభించి గ్రామంలో క్షేత్రస్థాయిలో విచారణకు వస్తే దానికి సంబంధించిన ఆధారాలు రికార్డులతో చూపిస్తామని, మిగిలిన సొమ్ము కూడా రికవరీ చేసి భారీ అవినీతికి పాల్పడిన నీలికుర్తి ఫీల్డ్‌అసిస్టెంట్‌ను తక్షణమే సస్పెండ్ చేయాలని ప్రజాసంఘాలు డిమాండ్ చేశారు. అందుకు సహకరించిన టెక్నికల్ అసిస్టెంట్ ఏపీఓ, తదితర అధికారులపై కూడా చర్యలకు డిమాండ్ చేస్తున్నామన్నారు. లేనిపక్షంలో ఉద్యమాలు చేసి ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తామన్నారు. ఈకార్యక్రమంలో వ్యవసాయకార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బాణాల రాజన్న, బీకేఎంయూ మరిపెడ మండల బాధ్యులు మారగాని బాలకృష్ణ, ఏఐకేఎంఎస్ బాధ్యులు ఆలకుంట్ల సాయిలు, నాయకులు ఎండీ.అబ్దుల్ రషీద్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ ఆస్పత్రిలో ప్రసూతి కేసులను పెంచాలి

● జిల్లా వైద్యాధికారి డాక్టర్ గుండాల మురళీధర్

నవతెలంగాణ-నెల్లికుదురు



ప్రభుత్వ ఆస్పత్రిలో ప్రసూతి కేసులను పెంచి గర్భిణీ స్త్రీలకు సంబంధించిన టెస్టులను తొందరగా పూర్తి చేసే విధంగా ఉండాలని జిల్లా వైద్యాధికారి డాక్టర్ గుండాల మురళీధర్ తెలిపాడు. మండల కేంద్రంలోని స్థానిక ప్రభుత్వ వైద్య ఆస్పత్రిలో ఆషాడే కార్యక్రమంలో స్థానిక వైద్యాధికారి డాక్టర్ శారదతో సమావేశం మంగళవారం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళ శిశు సంక్షేమంలో భాగంగా ప్రభుత్వ ఆస్పత్రిలో ప్రసూతి కేసులు పెంచి చిన్నపిల్లలకు సంబంధించిన టీకాలు తప్పక వేయించాలని, గర్భిణీ స్త్రీలకు సంబంధించిన టెస్టులను నిర్వహించి వైద్యం అందేవిధంగా సిబ్బంది అందుబాటులో ఉండాలన్నారు. టీబీ, లెప్రసీ, గర్భిణీ స్త్రీలకు సంబంధించిన టెస్టులు 100 శాతం తొందరగా పూర్తి చేసే విధంగా ఉండాలన్నారు. ఈకార్యక్రమంలో స్థానిక వైద్యాధికారి డాక్టర్ శారద, డాక్టర్ రమ్య, సీహెచ్‌వో శాంతమ్మ, ఇన్‌చార్జ్ డీపీహెచ్ ఎన్ఓ మంగమ్మ, పీహెచ్ఎన్ రజిని, సూపర్‌వైజర్ వసంత, షాహిన్, ఎఎన్ఎంలు ఆశ వర్కర్లు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

హక్కులు చట్టాల పట్ల అవగాహన కలిగి ఉండాలి

నవతెలంగాణ-గార్ల:

విద్యార్థినులు వారి ప్రాథమిక హక్కులు, చట్టాల పట్ల సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని గిరిజన ఆశ్రమ పాఠశాల ప్రధానోపాధ్యాయులు సిద్ద బోయిన జోగయ్య అన్నారు. స్థానిక ఎజిహెచ్ఎస్ పాఠశాలలో మంగళవారం 'వాయిస్ 4 గర్ల్స్' కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. విద్యార్థినులు ఆరోగ్యం పట్ల జాగ్రత్త తీసుకోవాలని, పౌష్టికాహారం తీసుకోవాలని సూచించారు. ఉపాధ్యాయులు సంపూర్ణమైన అవగాహన కలిగి విద్యార్థులకు విద్యాబోధన చేసినట్లయితే సంపూర్ణమైన విద్యా వికాసం జరుగుతుందని చెప్పారు. మహిళల్లో వయసు పెరిగే కొద్దీ జరిగే మార్పులు, వాటిపట్ల అవగాహన విద్యార్థులకు అవసరమని వాయిస్ ఫర్ గర్ల్స్ ఎన్జీవోస్ ద్వారా విద్యార్థినిలకు అవగాహన కల్పించడం అభినందనీయమన్నారు. ఈకార్యక్రమంలో కో-ఆర్డినేటర్ నవితారెడ్డి, మౌనిక, ఇందు, పీడీ పద్మ వార్డెన్ రాధిక, ఉపాధ్యాయులు గంగావత్ శ్రీనివాస్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.



ఓటరు జాబితాపై అభ్యంతరాలు ఉంటే చెప్పండి

● కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్

నవతెలంగాణ-మహబూబాబాద్



రానున్న స్థానిక సంస్థల ఎన్నికల ఓటర్ జాబితాకు సంబంధించి ఏమైనా అభ్యంతరాలు ఉంటే చెప్పాలని జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్‌సింగ్ రాజకీయ పార్టీల ప్రతినిధులను అడిగారు. మంగళవారం కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో జిల్లా కలెక్టర్, మెజిస్ట్రేట్ అండ్ జిల్లా ఎన్నికల అధికారి అద్వైత్ కుమార్ సింగ్ అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులతో రానున్న శాసనమండలి, (ఎమ్మెల్సీ) పంచాయితీ, ఎంపీటీసీ, ఎన్నికల నిర్వహణ, తదితర అంశాలపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలోని 482 గ్రామపంచాయతీలు, 4110 వార్డుల వారీగా ఓటరు జాబితా సవరణలు అభ్యంతరాలు గ్రామపంచాయతీ, వార్డు పోలింగ్ బూత్‌లు, వివిధ అంశాలపై వారితో చర్చించి సలహాలు, సూచనలు తీసుకున్నారు. జిల్లాలోని రెండవ ఓటరు సవరణ జాబితా ఓటరు సవరణలపై మంగళ, బుధవారాల్లో మండల స్థాయిలో సమావేశాలు నిర్వహించడం జరుగుతుందని అట్టి వివరాలను సేకరిస్తామన్నారు. అలాగే జిల్లాలోని 193 ఎంపీటీసీల స్థానాల వివరాల గురించి చర్చించారు. ప్రభుత్వ నిబంధనలు, ఎన్నికల ఆదేశాల మేరకు షెడ్యూల్ ప్రకారం జిల్లాలో కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈసమావేశంలో అదనపు (రెవెన్యూ) కె.వీరబ్రహ్మాచారి, జడ్పీ సీఈవో పురుషోత్తం, జిల్లా పంచాయతీ అధికారి హరిప్రసాద్, రాజకీయ పార్టీల ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ నుండి సురేష్ నాయుడు, భారత రాష్ట్ర సమితి నుండి మారినేని వెంకన్న, సీపీ పెరుగు కుమార్, కలెక్టరేట్ సూపరింటెండెంట్ మదన్ మోహన్, తదితరులు పాల్గొన్నారు.

ఫిబ్రవరి 15న సెలవుదినంగా ప్రకటించాలి

నవతెలంగాణ-గార్ల:



ఫిబ్రవరి 15వ తేదీన సంత్‌శ్రీ సేవాలాల్ మహారాజ్ జయంతి సందర్భంగా ఆరోజును ప్రభుత్వం సెలవు దినంగా ప్రకటించాలని తెలంగాణ గిరిజన ఉద్యోగుల సంక్షేమ సంఘం ఉమ్మడి ఖమ్మం జిల్లా అధ్యక్షులు బాధావత్ శ్రీను కోరారు. మండలంలోని కొత్త పోచారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం జరిగిన తెలంగాణ గిరిజన ఉద్యోగుల సంక్షేమ సంఘం సమావేశంలో ఆయన మాట్లాడారు. సంత్ సేవాలాల్ మహరాజ్ హింస పాప మని, మత్తు, ధూమ పానాలు శాపమని తదితర చెడు వ్యాసానాలు కలిగించే అంశాలపై యావత్ బంజారాలకు ఆదర్శ పురుషుడు అయ్యారని చెప్పారు. బంజారాల ఆరాధ్య దైవమైన సంత్ శ్రీసేవలాల్ మహారాజ్ జయంతిని ఘనంగా నిర్వహించుకునేందుకు ప్రభుత్వ అన్ని శాఖల ఉద్యోగులకు సెలవు దినంగా ప్రకటించాలని విజ్ఞప్తి చేశారు. ఈసమావేశంలో సంఘం నాయకులు హరి, రవి, హచ్యానాయక్, ప్రధానోపాధ్యాయులు హీరాలాల్, ఉపాధ్యాయులు నాగేశ్వరరావు, శ్లీవ రాజు, లాల్ సింగ్, ధనలక్ష్మీ, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

కార్పొరేట్ ప్రయోజనాలు కాపాడేందుకే కేంద్ర బడ్జెట్





● సాధుల శ్రీనివాస్, సీపీఐ(ఎం) పార్టీ జిల్లా కార్యదర్శి

● కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం

మనతెలంగాణ-మహబూబాబాద్

కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన 2025-26 బడ్జెట్‌లో తెలంగాణ ఊసేలేదని, బడా కార్పొరేట్ శక్తుల ప్రయోజనాలను కాపాడే విధంగా ఉందని తెలిపారు. సామాన్య ప్రజలకు నేరుగా లబ్ది కల్పించేందుకు ఎలాంటి ప్రసంగం, పథకం లేదని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి సాధుల శ్రీనివాస్ విమర్శించారు కేంద్ర బీజెపి బడ్జెట్‌కు నిరసనగా మంగళవారం స్థానిక వివేకానంద సెంటర్‌లో సీపీఐ(ఎం) పార్టీ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం చేశారు. అనంతరం కార్యక్రమాన్ని ఉద్దేశించి సీపీఐ(ఎం) పార్టీ జిల్లా కార్యదర్శి సాధుల శ్రీనివాస్ మాట్లాడుతూ వేతన జీవులను పెద్దఎత్తున సంతృప్తి పరుస్తామంటూ ముష్టి వేసినట్లు ఊరట కల్పించారని తెలిపారు. దేశ ప్రజల బడ్జెట్ అంటూ ప్రధాని మోడీ గొప్పలు చెప్పుకోవడం విడ్డూరంగా ఉందని విమర్శించారు. రాష్ట్రంలో బీజేపీ నుంచి ఇద్దరు కేంద్ర మంత్రులు, ఆరుగురు ఎంపీలున్నా రాష్ట్రానికి రావాల్సిన నిధులను రాబట్టలేక పోయారని తెలిపారు. రాష్ట్ర విభజన హామీలను గాలికొదిలేశారని పేర్కొన్నారు. ఆదిలాబాద్‌లో సీసీఐ ఫ్యాక్టరీలు, రాష్ట్రంలో విమానాశ్రయాల ఏర్పాటుకు రైల్వేకోచ్ ఫ్యాక్టరీ, బయ్యారం ఉక్కు ఫ్యాక్టరీ, ఐఐఎం, హైస్పీడ్ రైల్వే ట్రాక్‌లకు నిధుల ఊసే లేదని విమర్శించారు. రాబోయే ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని కొన్ని రాష్ట్రాలకు మాత్రమే నిధులు కేటాయించారని తెలిపారు. విద్య, వైద్య రంగాలకు చాలా స్వల్పంగా కేటాయింపులు మూడు శాతంలోపే కేటాయింపులున్నాయని పేర్కొన్నారు. పారిశ్రామిక రంగం ఉత్పత్తికి బడ్జెట్ కేటాయింపులు పెంచాలని కేంద్ర ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు. కార్పొరేట్లకు పన్ను రాయితీలు, బ్యాంకుల అప్పుల ఎగవేతకు అవకాశం కల్పిస్తూ తయారు చేసిన ఈబడ్జెట్‌ను పారిశ్రామిక, వ్యవసాయ అభివృద్ధికి అనుకూలంగా తీర్చిదిద్దాలని కోరారు. వలసలను, ఆత్మహత్యలను నిరోధించే విధంగా బడ్జెట్‌ను రూపొందించాలని తెలిపారు. ఈకార్యక్రమంలో సీపీఐ(ఎం) పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సుర్నపు సోమయ్య, ఆకుల రాజు, సీపీఐ(ఎం) పార్టీ పట్టణ కార్యదర్శి బానోతు సీతారాం, సమ్మెట రాజమౌళినాయక్, దుడ్డెల రామ్మూర్తి, రావుల రాజు, కుమ్మరి కుంట్ల నాగన్న, హేమానాయక్, చీపిరి యాకయ్య, చాగంటి భాగ్యమ్మ, మహ మ్మద్ రజాక్, బానోతు వెంకన్న, బేతమల్ల విజయలక్ష్మి, మందుల మహేందర్, పట్ల మధు, సూర్య ప్రకాష్, మచ్చ వెంకన్న, భూక్య రాజేష్, వీరేష్ తదితరులు పాల్గొన్నారు.

సీఐటీయూ ఆధ్వర్యంలో..

మరిపెడ

బడా కార్పొరేట్ శక్తుల ప్రయోజనాలను కాపాడే విధంగా 2025-2026 బడ్జెట్ ఉందని సామాన్య ప్రజలకు నేరుగా లబ్ది కల్పించలేదని కేంద్ర ప్రభుత్వ తీరుకు నిరసనగా మంగళవారం స్థానిక మరిపెడ గాంధీజీ సెంటర్‌లో సీఐటీయూ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వ బడ్జెట్ పత్రాన్ని దహనం చేశారు. అనంతరం కార్యక్రమాన్ని ఉద్దేశించి సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి దుండి వీరన్న, మండల అధ్యక్షులు కొండ ఉప్పలయ్యలు మాట్లాడుతూ వేతన జీవులను పెద్దఎత్తున సంతృప్తి పరుస్తామంటూ ముష్టి వేసినట్టు ఊరట కల్పించారని తెలిపారు. ఎరువుల సబ్సిడీ నిధుల్లో కోత రూ.50,65,345 కోట్లతో ప్రవేశపెట్టిన కేంద్ర బడ్జెట్‌లో రూ.12,76,338 కోట్లు, అంటే 25.2 శాతం వడ్డీల చెల్లింపునకే కేటాయించారని సాధుల శ్రీనివాస్ వివరించారు. వ్యవసాయ రంగానికి గతం కన్నా రూ.10 వేల కోట్లు తగ్గించారని తెలిపారు. ఎరువుల సబ్సిడీకి రూ.11 వేల కోట్లు కోత విధించారని పేర్కొన్నారు. ప్రధాని మోడీ దేశంలో రూ.25 కోట్ల మందిని దారిద్ర్య రేఖకు ఎగువకు తెచ్చామని చెప్తూనే 2029 వరకు 80 కోట్ల మందికి ఐదు కిలోల చొప్పున రేషన్ షాపుల ద్వారా ఉచిత బియ్యం పంపిణీ చేస్తామన్నారని గుర్తు చేశారు. ఉపాధి హామీ చట్టానికి 2023-24లో రూ.89,154 కోట్లు ఖర్చు చేయగా, ప్రస్తుత బడ్జెట్‌లో రూ.86 వేల కోట్లు మాత్రమే కేటాయించారని తెలిపారు. దళిత, గిరిజనులకు బడ్జెట్, సబ్‌ప్లాన్ కింద చేసిన కేటాయింపులు ఆ వర్గాల అభివృద్ధికి ఏమాత్రం ఉపయోగపడడం లేదని పేర్కొన్నారు. ఈ వర్గాలకు కేటాయించిన నిధులను నోడల్ ఆఫీసర్ ద్వారా ఆవాసాలు, రహదారులు, తాగునీరు, విద్య వైద్య సౌకర్యాలు కల్పిస్తే ఆ వర్గాల్లో కొంతమేరకైనా అభివృద్ధి జరుగుతుందని వివరించారు. దళితులకు 16 శాతం కేటాయించాల్సి ఉండగా, ఐదు శాతం నిధులు మాత్రమే కేటాయించారని విమర్శించారు. గిరిజనులకు ఏడు శాతం నిధులు కేటాయింపునకు బదులు రెండు శాతం కేటాయించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ మండల నాయకులు నందిపాటి వెంకన్న, పసుపులేటి పుష్పాక, ముత్తయ్య, యాదగిరి, బండ వీరస్వామి, సురబోయిన భిక్షం, కామిండ్ల వెంకన్న, సుంకర వెంకన్న, శ్రీను కొమ్ము, శ్రీరాములు, గంట భద్రయ్య, తదితరులు ఉన్నారు.

గ్రామదేవతల ఆశీస్సులతోనే ప్రజలు సుభిక్షం..

● నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ హనుమండ్ల ఝాన్సీరాజేందర్‌రెడ్డి

నవతెలంగాణ-పెద్దవంగర:



గ్రామ దేవతల ఆశీస్సుల తోనే ప్రజలు సుభిక్షంగా ఉన్నారని, ఆధ్యాత్మిక చింతనతోనే సమాజం శాంతియుతంగా ఉంటుందని పాలకుర్తి నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ హనుమాండ్ల ఝాన్సీరాజేందర్‌రెడ్డి అన్నారు. మంగళవారం పోచారం గ్రామ పరిధిలోని రేఖతండాలో నిర్వహించిన దుర్గమ్మ ఉత్సవాల్లో ఆమె పాల్గొన్నారు. అమ్మవారిని దర్శించుకొని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈసందర్భంగా ఝాన్సీరెడ్డి మాట్లాడుతూ ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని వేడుకున్నారు. దుర్గమ్మ పండుగ అనేది భక్తి, ఆధ్యాత్మికత, సంస్కృతి కలయిక అన్నారు. మన సంస్కృతి సాంప్రదాయాలను కాపాడుకోవాలన్నారు. ప్రతిఒక్కరూ ఆధ్యాత్మిక చింతన అలవర్చుకోవాలన్నారు. ఎమ్మెల్యే నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తున్నారన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రతి ఒక్కరికి అందేలా చూడాలని కార్యకర్తలకు సూచించారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ముద్దసాని సురేష్, తొర్రూర్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు హమ్యా నాయక్, మండల ప్రధాన కార్యదర్శి పాడిశెట్టి సైదులు గౌడ్, ఉపాధ్యక్షుడు రంగు మురళీ, ఎస్టీ సెల్ అధ్యక్షుడు సీతారాంనాయక్, మైనార్టీ సెల్ అధ్యక్షుడు ఎండీ.జాను, ఏఎంసీ డైరెక్టర్ బానోతు గోపాల్‌నాయక్, కిసాన్ సెల్ మండల అధ్యక్షుడు కాలేరు కరుణాకర్, గ్రామ పార్టీ అధ్యక్షుడు మద్దెల యాకన్న, బానోతు వెంకన్న, బండారి వెంకన్న, మోహన్‌రావు, రవి, తదితరులు పాల్గొన్నారు.

ఉప ఓటర్ల జాబితా పై అభ్యంతరాలు తెలుపాలి

నవతెలంగాణ-గార్ల:



మండల వ్యాప్తంగా నూతనంగా 96 మంది ఓటర్ల పేర్లు ఓటర్ల జాబితాలో వచ్చాయని నూతనంగా వచ్చిన ఓటర్ల ఉప జాబితా పై అభ్యంతరాలు తెలపాలని ఎంపీడీవో మంగమ్మ వివిధ రాజకీయ పార్టీల నాయకులకు సూచించారు. స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన ఉప ఓటర్ల జాబితా పై అవగాహన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ మండల వ్యాప్తంగా ఇరవై పంచాయతీలకు గాను 96 మంది పేర్లు నూతనంగా ఓటర్ల జాబితాలో చేర్చబడ్డాయని ఆజాబితాను అయా పంచాయతీ కార్యాలయాల్లో నోటీసుల రూపంలో ప్రదర్శించడం జరిగిందని తెలిపారు. ఈసమావేశంలో సీపీఐ(ఎం), కాంగ్రెస్, సీపీఐ, బీఆర్ఎస్, బీఎస్‌పీ పార్టీల నాయకులు కందునూరి శ్రీనివాస్, అలువాల సత్యవతి, ధనియాకుల రామారావు, బి.నాగేశ్వరరావు, ఎం.రాముగౌడ్, బి.సుందర్, బి.అశోక్, కట్టెబోయిన శ్రీనివాస్, జె.వెంకన్న, గంగావత్ లక్ష్మణ్ నాయక్, మాజీ ఎంపీటీసీ శీలంశెట్టి రమేష్, అజ్మీర వెంకన్న తదితరులు ఉన్నారు.

విలీన సభ కరపత్రాల ఆవిష్కరణ

నవతెలంగాణ-బయ్యారం:



ఫిబ్రవరి 5న సూర్యాపేటలో జరుగు రెండో అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య రాష్ట్ర విలీన సభను జయప్రదం చేయాలని కోరుతూ మంగళవారం కరపత్రాలు ఆవిష్కరించారు. ఈసందర్భంగా అరుణోదయ నాయకులు మాట్లాడుతూ విలీన సభకు ప్రజలు, ప్రజాస్వామిక వాదులు, కవులు, కళాకారులు, రచయితలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి చారి హరీష్, నాయకులు రాజు, నాగేశ్వరరావు, వీరభద్రం, సురేష్, తేజ, అజయ్ తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ ప్రమాదాలపై అవగాహన

నవతెలంగాణ-గార్ల:



రైతులు, విద్యుత్ వినియోగదారులు, ప్రజలు ప్రమాదాల బారిన పడకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని డీఈ విజయ్ అన్నారు. మండలంలోని పోచారం గ్రామంలో ఎఈ మహేందర్‌బాబు ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించిన విద్యుత్ ప్రమాదాలపై నిర్వహించిన అవగాహన సదస్సులో మాట్లాడారు. రైతులు తమ మోటార్లకు ఎర్తింగ్ చేసుకోవటం, ఆటో స్టార్టర్లను తీసి వేయాలని, వోల్టేజీలో హెచ్చుతగ్గుల వల్ల మోటార్లు, ట్రాన్స్‌ఫార్మర్‌లు కాలిపోకుండా మోటార్లకు కెపాసిటర్లు బిగించుకోవలని సూచించారు. ఇంటికి ఎర్తింగ్ చేసుకోవడం వల్ల విద్యుత్ పరికరాలకు విద్యుత్ ప్రవహించినా దాని నుండి మనం మన కుటుంబాన్ని కాపాడుకోవచ్చన్నారు. ప్రభుత్వం విద్యుత్ వినియోగ దారులకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ ఇస్తుందని, ప్రతి ఒక్కరు మీటర్ అమర్చుకొని విద్యుత్‌ను ఉపయోగించాలని చెప్పారు. ఈకార్యక్రమంలో అధికారులు మధు, సిబ్బంది, రైతులు, విద్యుత్ వినియోగదారులు పాల్గొన్నారు.

స్థానిక సంస్థల ఎన్నికలపై అవగాహన

నవతెలంగాణ-తొర్రూర్ రూరల్



రానున్న స్థానిక సంస్థల ఎన్నికల దృష్ట్యా గ్రామాలలో ప్రజలకు అవగాహన కల్పించారు. మంగళవారం మండలంలోని గుంటూర గ్రామంలో అవగాహన కల్పించారు. ఈసందర్భంగా ఎస్సై రాంజీనాయక్ మాట్లాడుతూ ప్రజలు పంచాయతీ ఎన్నికల్లో తమ ఓటు హక్కును వినియోగించుకొని ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా స్వేచ్ఛగా ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు. ఈకార్యక్రమంలో ఎఎస్సై ప్రభాకర్ రెడ్డి సిబ్బంది పాల్గొన్నారు.






రోడ్డు ప్రమాదంలో డాక్టర్ శ్రీచరణ్ మృతి

నవతెలంగాణ-మహబూబాబాద్

హైదరాబాద్ మేడ్చల్ వద్ద 44వ జాతీయ రహదారిపై జరిగిన రోడ్డు ప్రమాదంలో మహబూబాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని శనిగపురం గ్రామానికి చెందిన చుక్క శ్రీను కుమారుడు డాక్టర్ చుక్క శ్రీచరణ్ (29) మృతి చెందారు. చుక్క శ్రీచరణ్ ఫిలిప్పీన్స్‌లో ఎంబీబీఎస్ చేసి హైదరాబాద్‌లో కేర్ ఆస్పత్రిలో వైద్యులుగా పనిచేస్తున్నారు. ఉదయం ఇంటి నుంచి ఆసుపత్రికి వెళ్లే క్రమంలో ద్విచక్ర వాహనంపై వెళ్తుండగా నాగాలాండ్ కు చెందిన భారీ లారీ వాహనం ఢీ కొట్టింది. తీవ్రంగా గాయపడిన శ్రీచరణ్ అక్కడికక్కడే మృతి చెందారు. హైదరాబాద్ ఉస్మానియా ఆస్పత్రిలో పోస్టుమార్టం అనంతరం మృతదేహాన్ని శనిగపురం తరలించారు. ఉస్మానియా ఆస్పత్రిలో శ్రీచరణ్ మతదేహాన్ని టిఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాలు మాలోతు కవిత కాంగ్రెస్ నాయకులు శాంతన్ రామరాజు, పాత్రికేయులు చిట్టిబాబు, తదితరులు సందర్శించి తమ ప్రగాఢ సానుభూతి సంతాపం తెలిపారు.

ప్రభుత్వ ఆస్పత్రులను బలోపేతం చేయాలి

నవతెలంగాణ-ఇనుగుర్తి



జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ మురళీధర్ మండల కేంద్రంలోని పీహెచ్ఎస్ ఆస్పత్రిని మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ప్రతిరోజు సిబ్బంది అందుబాటులో ఉండి ఆస్పత్రికి వచ్చిన ప్రజలకు తగిన వైద్యం, సలహాలు ఇవ్వాలని ఆదేశించారు. అనంతరం డాక్టర్ మురళీధర్‌ను సీపీఐ(ఎం) సీపీఐఎంఎల్ ప్రజాపంథ నాయకులు కలిసి ఇనుగుర్తి పీహెచ్‌సీ ఆస్పరతిలో సరైన వైద్యం అందక ప్రైవేటు ఆస్పత్రికి పోయేటువంటి పరిస్థితి నెలకొందన్నారు. ప్రభుత్వ ఆస్పత్రులను బలోపేతం చేయాలని, ప్రైవేట్ ఆస్పత్రుల ఫీజుల దోపిడిని అరికట్టాలని సీపీఐ(ఎం), సీపీఐఎంఎల్ ప్రజాపంథ నాయకులు డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో సీపీఐ(ఎం) పార్టీ గ్రామ కార్యదర్శి ఆవుల వెంకన్న, ప్రజాపందా డివిజన్ నాయకులు కందాల రంగన్న, భవన నిర్మాణ కార్మిక సంఘం అధ్యక్షులు దుంపల రాజయ్య, అమీర్ ఎస్కే, పేశెట్టి ఉప్పలయ్య, కందుల శ్రీశైలం, మట్టపల్లి హరీష్ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
6
జయశంకర్
ములుగు - భూపాలపల్లి
బుధవారం ఫిబ్రవరి 05, 2025

అధ్యాపకురాలు మాధవికి సన్మానం



నవతెలంగాణ-మహదేవపూర్

మహదేవపూర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల వాణిజ్య శాస్త్ర అధ్యాపకు రాలు డాక్టర్ ఈ మాధవి 'ఆర్థిక వ్యవస్థ నిర్వహణలో యాజమాన్య చలనాలు' అనే పుస్తకాన్ని ప్రచురించారు. ఈ సందర్భంగా మంగ ళవారం ప్రభుత్వ డిగ్రీ కాలేజీలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆమె ను సన్మానించారు. ప్రిన్సిపల్ జన్ను విజయకుమార్ మాట్లాడుతూ మాధవి ప్రచురించిన పుసకం విద్యార్థులకు, సమాజానికి ఉపయో గపడుతుందని అన్నారు. విద్యార్థులు వారి సేవలను వినియోగించు కోవాలని సూచించారు. కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, అధ్యాపకేతరులు పాల్గొని ఆమెకు శుభాకాంక్షలు తెలిపారు.

గోటి అక్షింతల కార్యక్రమం



నవతెలంగాణ-గణపురం

గణపురం మండలంలోని ధర్మారావుపేట ఉమామహేశ్వర సేవ సమితి ఆధ్వర్యంలో ఆకుల సుభాష్ ముదిరాజ్ అధ్యక్షతన భద్రాచల శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవానికి గోటి అక్షింతల కార్య క్రమం మంగళవారం నిర్వహించారు. ప్రతి సంవత్సరం లాగానే ఈ సంవత్సరం కూడా వసంత పంచమి పర్వదినం సందర్భంగా శ్రీ ఉమా మహేశ్వర స్వామి ఆలయంలో పూజా కార్యక్రమాలు నిర్వహించి గోటి అక్షింతల కార్యక్రమం చేపట్టారు. ధర్మారావుపేట గ్రామస్తులతో పాటు బసవరాజుపల్లి గ్రామస్తులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆకుల రవీందర్, దూలం శంకర్, ఆకుల దామోదర్ బెనికి రాజు, కేశెట్టి ఆదిరెడ్డి, సింగం రాజవిరు, గందే శ్రీను, పనికెల వసంత, ఆకుల స్వర్ణలత, దూలం శ్రీలత, జీడీ స్వర్ణలత, దూలం జలజ, పనికెల శివకృష్ణ, పొదిల గణపతి తదితరులు పాల్గొన్నారు.

సీతారాముల కళ్యాణ మహోత్సవం




నవతెలంగాణ-మహదేవపూర్

మండలం లోని ఎల్కేశ్వరం గ్రామంలో సీతారామచంద్ర స్వామి వారి 13వార్షికోత్సవం సందర్భంగా దేవాలయ ప్రాంగణంలో మైత్రే య ఆచార్యులు, రఘురాంచార్యులు, శ్రీయపతి చార్యుల ఆధ్వ ర్యంలో మంగళవారం సీతారాముల కళ్యాణ మహోత్సవం జరి పించారు. ఈకార్యక్రమంలో విగ్రహ దాతలు ఓరగంటి శ్రీనివాస్, విజయరాణితోపాటు సహకార బ్యాంకు చైర్మన్ సల్లా తిరుపతిరెడ్డి మాజీ చైర్మన్ వామన్‌రావు, వికాస తరంగణి చైర్మన్ కిసాన్ రావు ప్రధాన కార్యదర్శి రవీందర్‌రెడ్డి, కోశాధికారి శేఖర్, సభ్యులు వెంకటేశం, కేశవరావు, రాజయ్య, లక్ష్మణ్, గ్రామస్తులు పాల్గొన్నారు.

నైనాగుళ్ళ కట్టడాలు అద్భుతం

ఫ్రాన్స్ పరిశోధకురాలు సోలెన్



నవతెలంగాణ-మల్హర్‌రావు

మండలంలోని కొయ్యూరు- పీవీనగర్ మానేరు నది పక్కన అటవీ గుట్టపై సొరంగం చేసి కాకతీయులు నిర్మించిన నైనాగుళ్ళు నిర్మాణం అద్భుతం అని ఫ్రాన్స్ దేశ పర్యటకురాలు, పరిశోధకురాలు సోలెన్ అన్నారు. మంగళవారం జైనగుళ్ళు(నైనగుళ్ళు) ఏకశిలా గుహలను అధ్యయనం చేసేందుకు ఆమె సందర్శించారు. ఒకే రాతిలో నిర్మించిన గుహల శిల్ప సౌందర్యాన్ని, భారతీయ రాతి కట్టడ నిర్మాణ శైలిని వీక్షించారు. గుహ లోపల ఉన్న కుడ్య చిత్రాలను చూసి ఇప్పటికీ చెక్కుచెదరకుండా ఉండడం విశేషం అన్నారు. ఆమె వెంట ఆ దేశ పర్యాటకులు ఉన్నారు.

బీఎస్ఎన్ఎల్ సేవలు పునరుద్ధరించాలి

నవతెలంగాణ-టేకుమట్ల

టేకుమట్ల మండల వ్యాప్తంగా టెలికాం ప్రభుత్వ రంగ సంస్థ అయిన (భారత్ సంచార్ నిగమ్ లిమిటెడ్) బీఎస్ఎన్ఎల్ సేవలు పునరుద్ధరించాలని ఎన్‌హెచ్ఆర్సి టేకుమట్ల మండల అధ్యక్షులు శాస్త్రాల కిరణ్ కోరారు. మంగళవారం ఆయన టెలికాం ప్రభుత్వ రంగ సంస్థ వారికి విజ్ఞప్తి చేశారు. గత కొన్ని సంవత్సరాలుగా మండలం మొత్తం సిగ్నల్స్ ఉండటం లేదన్నారు. ఆయన వెంట మండల ప్రధాన కార్యదర్శి నాంపెల్లి వీరేశం, ఉపాధ్యక్షుడు కొలుగూరి సదానందం ఉన్నారు.



అమ్మ పేరుతో మొక్కలు నాటిన యువత





నవతెలంగాణ-మహదేవపూర్

మండల పరిధి సూరారం గ్రామంలో మంగళవారం 'అమ్మ పేరుతో ఒక మొక్క నాటాలి' అనే నినాదంతో జయ శంకర్ భూపాలపల్లి నెహ్రూ యువ కేంద్రం, మహదేవ్‌పూర్ రైజింగ్ స్టార్ యూత్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు చల్ల దీపక్ రెడ్డి ఆధ్వర్యంలో మొక్కలు నాటారు. ఇందుకు గ్రామ యువత సహకరించారని, ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలని వారు యువతకు పిలుపునిచ్చారు.

ఎస్ఎఫ్ఐ జిల్లా మహాసభలు జయప్రదం చేయాలి

ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు బొడ్డు స్మరణ

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్



ఎస్ఎఫ్ఐ జిల్లా మహాసభలు విజయవంతం చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు బొడ్డు స్మారన్ కోరారు. మంగళవారం భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎస్ఎఫ్ఐ మహాసభల కరపత్రాన్ని ఆవిష్కరించారు. అనంతరం స్మరన్ మాట్లాడుతూ ఫిబ్రవరి 12,13 తేదీల్లో జిల్లా కేంద్రంలో ఎస్ఎఫ్ఐ మహాసభలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జిల్లా మహాసభల్లో జిల్లాలోని సమస్యలపై చర్చిస్తామన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సంవత్సరం పూర్తయినా ఇచ్చిన హామీలు అమలు చేయట్లేదన్నారు. నేటి వరకు విద్యాశాఖ మంత్రిని నియమించి సమస్యలు పరిష్కరించలేక పోయారన్నారు. అద్దె భవనాలలో నడుస్తున్న గురుకులాలకు సొంత భావనాలు నిర్మించాలని మధ్యాన భోజనం నిధులు, పెండింగ్ స్కాలర్షిప్ విడుదల చేయాలని కోరారు. జిల్లాలో ఎస్ఎంఎస్ హాస్టళ్లకు సొంత భవనాలు నిర్మించి, తదితర సమస్యలను పరిష్కరించాలని కోరారు. అన్ని అంశాలపై ఎజెండా పెట్టుకొని జిల్లాలో ని ఎస్ఎఫ్ఐ నాయకత్వం 200మంది డెలిగేషన్‌తో చర్చించి పోరాటాలకు రూపకల్పన చేస్తామని అన్నారు. జిల్లా మహాసభలను విద్యార్థులు, మేధావులు, అందరూ హాజరై జయప్రదం చేయాలని కోరారు.

శిక్షణను గిరిజన యువత సద్వినియోగం చేసుకోవాలి

ఏఎస్పీ శివం ఉపాధ్యాయ, సీఆర్‌పీఎఫ్-39 బెటాలియన్ కమాండెంట్ శ్రీవాస్తవ్

నవతెలంగాణ-ఏటూరునాగారం ఐటీడీఏ



గిరిజన యువతకు ఉపాధి కల్పించడానికి నెలరోజుల పాటు ఇచ్చిన ఉచిత శిక్షణను యువత సద్వినియోగం చేసుకోవాలని ఏఎస్పీ శివం ఉపాద్యాయ, సీఆర్‌పీఎఫ్ 39వ బెటాలియన్ కమాండెంట్ ప్రశాంత్‌కుమార్ శ్రీవాస్తవ్ అన్నారు. సీఆర్‌పీఎఫ్ 39 బెటాలియన్ సివిల్ ఆక్షన్ లో భాగంగా మంగళవారం మండల కేంద్రంలోని స్థానిక సీఆర్‌పీఎఫ్ క్యాంప్ ఆవరణలో టైలరింగ్, స్కిల్ డైవలప్‌మెంట్, డ్రైవింగ్‌తోపాటు ఆయా పరిశ్రమలపై నెలరోజుల పాటు శిక్షణ పూర్తి చేసిన అభ్యర్థులకు సర్టిఫికెట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మా ట్లాడుతూ శిక్షణ తీసుకున్న అభ్యర్థులు స్వయం ఉపాధిలో రాణించాలన్నారు. పోలీసు, న్యాయ చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని, చెడు మార్గంలో వెళ్లకుండా నియంత్రణ చేసుకోవాలని యువతకు సూచించారు. కార్యక్రమంలో ద్వితీయ కమాండెంట్ రజిత, డిప్యూటీ కమాండెంట్ నారాయణ, అసిస్టెంట్ కమాండెంట్ ప్రశాంత్ వెలుగు, సీఐ శ్రీనివాస్, ఎస్సై తాజొద్దీన్, సీఆర్‌పీఎఫ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

చైల్డ్ లిట్రసి సెంటర్ ఏర్పాటు

నవతెలంగాణ-వాజేడు



వాజేడు మండల పరిధి నాగారం ప్రాథమిక పాఠశాలలో మంగళవారం చైల్డ్ ఫర్ ఇండియా స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో చైల్డ్ లిట్రసీ సెంటర్‌ను మండల విద్యాశాఖ అధికారి తేజావత్ వేంకటేశ్వరరావు ప్రారంభించారు. విద్యార్థులకు కావాల్సిన ఆట వస్తువులు, విద్యా బోధనకు అవసరమయ్యే అదనపు పాఠ్యపుస్తకాలను చైల్డ్ ఫర్ ఇండియా ప్రతినిధులు అందించారు. ముఖ్యఅతిథిగా వెంకటేశ్వరరావు హాజరై మాట్లాడారు. ఓలమ్ ఫుడ్ ఇంగ్రిడియన్స్ సహకారంతో పనిచేసే చైల్డ్ ఫర్ ఇండియా స్వచ్ఛంధ సంస్థ సభ్యులకు అభినందనలు తెలిపారు. ఏజెన్సీ ప్రాంత విద్యార్థుల అభివృద్ధి కోసం సంస్థ రెండు సంవత్సరాలుగా ఒక వాలంటీర్‌ను నియమించడం అభినందనీయమన్నారు. ఉపాధ్యాయులు విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి వాలంటీర్‌లను ఉపయోగించుకోవాలని అన్నారు. మండలంలో ఇలాంటి విద్యాభివృద్ధి కార్యక్రమాలు చేపడితే తన ప్రోత్సాహం ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్జీవో సంస్థ ఫీల్డ్ ఆఫీసర్ ఎన్ బుచ్చిబాబు, ఉపాధ్యాయులు మనోజ్, శిరీష పాల్గొన్నారు.

ఆదివాసీ ముద్దుబిడ్డ కండెల మల్లక్క మృతి

పలువురి ఘన నివాళి

నవతెలంగాణ-మహదేవపూర్



ఆదివాసీ ఉద్యమకారిని, అలుపెరగని పోరాటం చేసిన ధీర వనిత, ఆదివాసీ సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు కండెల మల్లక్క అనారోగ్యంతో బాధపడుతూ మంగళ వారం తెల్లవారు జామున తుది శ్వాస విడిచారు. మల్లక్క 1980 నుండి నాటి పీపుల్స్ వార్ పార్టీలో జంపన్న జనార్ధన్, వెంకన్న హాయంలో పనిచేసింది. ఆదివాసిల కోసం భూ పోరాటాలు చేసిన ఘనత ఆమెకే దక్కింది. దున్నేవాడికే భూమి కావాలని భూస్వాములను తరిమి కొట్టి నిరుపేద, ఆదివాసుల కుటుంబాలకు భూపంపిణీ చేసింది. జననాట్య మండలిలో పనిచేసి తన పాటలతో ప్రజలను చైతన్యం చేసింది. ఆదివాసీ సంఘం రాష్ట్ర అధ్యక్షురాలుగా కొంతకాలంగా పనిచేసి గిరిజన హక్కుల కోసం అలుపెరగని పోరాటం చేసింది. ఐటీశాఖ మంత్రి ఆదేశాల మేరకు మహాముత్తారం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సడవల్లి, మాజీ లింగమల్ల శారద దుర్గయ్య హాజరై ఆమెకు ఘన నివాళి అర్పించారు. పలువురు మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, ప్రజా సంఘాల నాయకులు ఆదివాసీ గిరిజన సంఘం నాయకులు ఆమె మృతి పట్ల సానుభూతి వ్యక్తం చేశారు. ఆమె కుటుంబానికి అండగా ఉంటామని భరోసా కల్పించారు.

జీపీ ఎన్నికలపై రాజకీయ పార్టీలతో సమావేశం

నవతెలంగాణ-మంగపేట

గ్రామపంచాయతీ సాధారణ ఎన్నికలపై అన్ని రాజకీయ పార్టీలతో మంగళవారం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో బద్రు అధ్యక్షతన ప్రత్యేక సమావేశం నిర్వహించారు. మండలంలోని అన్ని రాజకీయ పార్టీలు ఈ సమావేశానికి హాజరై ఎన్నికలపై తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు. దీంతో పాటు నూతన పోలింగ్ స్టేషన్లు అయిన మండలంలోని కొత్త చీపురు దుబ్బ, శనగకుంట, తొండ్యాల, లక్ష్మీపురంను వారు సూచించినట్లు ఎంపీడీవో తెలిపారు. ఈ కార్యక్రమంలో పలు పార్టీల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ఫంక్షన్‌హాల్‌గా కొనసాగించాలి

నవతెలంగాణ- ములుగు

గోవిందరావుపేట మండలం చల్వాయి గ్రామం లక్నవరం క్రాస్ వద్ద గతంలో దళితులకు ఇచ్చిన భూమిని గత ప్రభుత్వం తీసుకొని అక్కడ ప్రభుత్వ వంట శాల నిర్మించింది. నేడు అది నిరూపయోగంగా ఉంది. దానిని జీపీ ఆద్వర్యంలో ఫంక్షన్ హాల్‌గా కొనసాగించాలని బీఎస్పీ జిల్లా ఇంచార్జి పసులాది ముఖేష్, జిల్లా అధ్యక్షులు కాడ పాక రాజశేఖర్ వర్మ కోరారు. మంగళవారం జిల్లా కలెక్టర్ దివాకరకు వినతిపత్రం అందించారు. కలెక్టర్ స్పందిస్తూ ఈ విషయంపై విచారణ చేసి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

మాజీ ఎమ్మెల్యే గండ్ర పరామర్శ

నవతెలంగాణ-గణపురం

బీఆర్ఎస్ గణపురం మండలం కొండాపూర్ సీనియర్ నాయకులు .పుట్ట వెంకన్న గుండెపోటుతో మరణించాడు. మంగళశారం బాధిత కుటుంబ సభ్యులను మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణ రెడ్డి పరామర్శించారు. అంతేకాక ఎంపీటీసీ మామిడి సారయ్య సతీమణి సరోజన మృతిచెందగా వారి ఇంటికి వెళ్ళి పరామర్శించారు. బీఆర్ఎస్ మండలశాఖ అధ్యక్షుడు మోతే కరుణాకర్‌రెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్. ఫోలుసాని లక్ష్మీనరసింహారావు, సొసైటీ మాజీ చైర్మన్ పూర్ణచంద్రారెడ్డి. మాజీ ఎంపీటీసీ మంద అశోక్ రెడ్డి, సీతారాంపురం గ్రామ కమిటీ అధ్యక్షుడు వైనాల వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ నాయకుల పరామర్శ

నవతెలంగాణ - తాడ్వాయి

మండలంలోని వెంగళాపూర్ గ్రామానికి చెందిన గ్రామ పెద్ద అల్లెం సారయ్య అనారోగ్యంతో మృతిచెందాడు. మంగళవారం బాధిత కుటుంబాన్ని బీఆర్ఎస్ నాయకులు, మాజీ జెడ్పిటీసీ రామసహాయం శ్రీనివాస్ రెడ్డి, మాజీ సర్పంచ్ గడ్డం అరుణ పరామర్శించి బీఆర్ఎస్ అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
హనుమకొండ
బుధవారం | ఫిబ్రవరి 05, 2025 | www.navatelangana.com

సమగ్ర సమాచారంతో డీపీఆర్ రూపొందించండి

బల్దియా కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాకడే



నవతెలంగాణ-వరంగల్

సమగ్ర సమాచారంతో డీపీఆర్ రూపొందించాలని బల్దియా కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాకడే అన్నారు. మంగళవారం కమిషనర్ క్యాంపు కార్యా లయంలో యూజీడీ (అండర్ గ్రౌండ్ డ్రైనేజీ) డీపీఆర్ రూపకల్పనపైకన్సల్టెంట్ ప్రతినిధులు, బల్దియా ఇంజనీరింగ్ అధికారులతో జరిగిన సమావేశంలో కమిషనర్ సమీక్షించి సమర్ధవం తం గా నిర్వహించుటకు తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ బల్దియా పరిధి లో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పరిధి లోకి వచ్చే అన్ని అంశాలను పరిగణనలోకి తీసుకొని డి పి ఆర్ తయారు చేయాలని 66 డివిజన్ లలో గల ఎస్ టీ పీ లను క్షేత్ర స్థాయి లో పరిశీలించి వాటి సమాచారం పొందుపరచి త్వరిత గతిన డీపీఆర్ తయారు చేసి అందజేయాలని కన్సల్టెంట్ ప్రతి నిధులకు కమిషనర్ సూచించారు.

ఈ సమావే శంలో బల్దియా ఎస్ఈ ప్రవీణ్ చంద్ర, ఇన్చార్జి సిటీ ప్లానర్ రవీందర్ రాడేకర్, ఈఈ రవికుమార్, శ్రీనివాస్, సంతోష్ బాబు, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ ఆసుపత్రుల్లో నిరంతరాయ విద్యుత్ సరఫరా

వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద



నవతెలంగాణ-వరంగల్

రాబోయే వేసవిలో ప్రభుత్వ ఆసుపత్రులలో నిరంతర విద్యుత్ సరఫరా అందించేందుకు ప్రణా ళిక లు రూపొందించు కోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అధికారులను ఆదేశించారు. మంగళ వా రం జిల్లా కలెక్టర్ ఛాంబర్ లో ఎన్పీడీసీఎల్, ప్రభుత్వ ఆసుపత్రుల సూపరింటెండెంట్‌లతో ప్రభుత్వ ఆసుపత్రులలో నిరంతర విద్యుత్ సరఫరాకు తీసుకోవాల్సిన ముందస్తు చర్యలపై సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని ప్రభుత్వ అత్యవసర ఆసుప త్రులలో నిరంతరాయ విద్యుత్ సరఫరా అందిం చేందుకు చర్యలు తీసుకోవాలని, అందులో భాగం గా మహాత్మా గాంధీ ఆసుపత్రిలోని జనరేటర్ లను ఎప్పటికప్పుడు ఆటోమోడ్ లో ఉంచుతూ సక్ర మంగా పనిచేసే విధంగా పర్యవేక్షించాలని అన్నా రు.

ప్రభుత్వ సికేఎం ప్రసూతి ఆసుపత్రి , ప్రాంతీయ కంటి ఆసుపత్రుల జనరేటర్లను మ్యానువల్ నుండి ఆటో మోడ్ లో ఉండేలా వెంటనే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. దీనికితోడుగా ప్రభు త్వ ఆయుర్వేదిక్ ఆసుపత్రిలో జనరేటర్ ఏర్పాటు కు వెంటనే ప్రతిపాదనలు సమర్పించాలని కలెక్టర్ అన్నారు. ఈ సమావేశంలో ఎన్పీడీసీఎల్ ఎస్సీ మధుసూదన్ రావు, జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ సాంబశివరావు, పర్యవేక్షకులు కిషోర్, పద్మావతి, ఆర్ఎంఓ మురళి, వంశీ ప్రియ, సత్యజిత్ రే తదితరులు పాల్గొన్నారు.

విభజన హామీని విస్మరించిన కేంద్ర ప్రభుత్వ బడ్జెట్



నవతెలంగాణ-ఐనవోలు

కేంద్రలోని బిజెపి ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ 50,65,345 కోట్లతో ప్రవేశ పెట్టింది. ఈ బడ్జెట్ కేటాయింపులలో ఉమ్మడి వరంగల్‌కు మొండి చేయి చూపిందని నిధుల కేటాయింపుల్లో ఉమ్మడి వరంగల్‌కు విభజన చట్ట హామీలను నెరవేర్చడంలో అలసత్వం ప్రదర్శిస్తుంది. దీనికి నిరసనగా సీపీఐ(ఎం) పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో పున్నేలు క్రాస్ దగ్గర కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దగ్ధం చేయడం జరిగింది. ఈ సందర్భం గా మండల కమిటీ సభ్యులు కొంకాల నారాయణరెడ్డి మాట్లాడుతూ వరంగల్ మహా నగర అభివృద్ధికి అమృత్, హృదయ్ లాంటి పథకాలకు సరైన నిధులు కేటాయించకుండా నగర జిల్లా అభివృద్ధికి కేంద్ర బిజెపి ప్రభుత్వం సవతితల్లి ప్రేమ చూపిస్తుందని సిపిఎం మండ ల కమిటీ సభ్యులు కొంకల నారాయణరెడ్డి అన్నారు. ఉత్తర దక్షిణ భారతదేశానికి కూడ లిగా ఉన్న కాజిపేట్ అభివృద్ధికి మొండి చేయి చూపెట్టింది. ఈ మధ్య కాలంలో మామునూర్ ఎయిర్‌పోర్ట్‌ను రెండేండ్లలో పూర్తి చేసి జిల్లా ప్రజలకు విమాన ప్రయాణాన్ని అందుబాటులోకి తెస్తామని ఊదరగొట్టిన బిజెపి, బడ్జెట్ కేటాయింపుల్లో మాత్రం ఏమి కేటాయించలేదు. బడ్జెట్ సవరింపుల్లో అయినా జిల్లాకు ప్రత్యేకంగా కేటాయింపులు పెంచునట్లు బీజేపీ మంత్రులు కృషి చేయాలని హితవు పలికారు. ఈ బడ్జెట్ కేంద్ర బడ్జెట్ అనేకంటే ఎన్నికలు జరిగే రాష్ట్రాలను దృష్టిలో పెట్టుకొని ఏర్పాటు చేసుకున్న బడ్జెట్ గా ఉందని కే.నారాయణ రెడ్డి విమర్శించారు.

దేశ ప్రజల బడ్జెట్ అని ప్రధాని మోడీ గొప్పలు చెప్పుకోవడం విడ్డూరంగా వున్నది. ప్రజావ్యతిరేకంగా బడ్జెట్ ఉందని సీపీఐ(ఎం) మండల కమిటీ సభ్యులు కొంకాల నారాయణరెడ్డి అన్నారు. రాష్ట్రంలో ఇద్దరు బిజెపి మంత్రులు, 8మంది పార్లమెంట్ సభ్యులు వున్నప్పటికీ రాష్ట్రానికి రావాల్సిన నిధులను రాబట్టలేకపో యారన్నారు. రాష్ట్ర విభజన హామీలు గాలికొదిలేశారని కేంద్ర ప్రభుత్వంపై మండి పడ్డారు. ఈ కార్యక్రమంలో యాకూబ్, మహేందర్, యాకయ్య పాల్గొన్నారు.

అంగడి వేలంపాట ద్వారా రూ.14.52 లక్షల ఆదాయం

నవతెలంగాణ-లింగాలఘణపురం

మండలంలోని జీడికల్ గ్రామంలో కొలువైన ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీ వీరాచల శ్రీ రామచంద్రస్వామి దేవాలయం ఆవరణలో ప్రతి శనివారం నిర్వహిస్తున్న అంగడి కి మంగళవారం బహిరంగ ,సీల్డ్ టెండర్ వేలంపాట జిల్లా కలెక్టర్ కార్యాలయం జరిగింది. వేలం పాట ద్వారా ఆలయానికి14లక్షల,52వేల రూపాయల ఆదాయం వస్తోందని ఈఓ వంశీ తెలిపారు. దేవాలయం అభివృద్ధి కోసం ఆదాయాన్ని ఖర్చు చేయనున్నట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో దేవస్థానం చైర్మన్ మూర్తి కమిటీ సభ్యులు, ఈఓ కెకె రాములు, సిబ్బంది మల్లేశం, భరత్, రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

భూ తగాదాలో గిరిజన మహిళ ఆత్మహత్యాయత్నం

- పాలకుర్తి పోలీస్ స్టేషన్ సమీపంలో ఘటన
- అప్రమత్తమైన పోలీసులు, ఆస్పత్రికి తరలింపు



నవతెలంగాణ-పాలకుర్తి

భూతగాదాలో గిరిజన మహిళ పురుగుల మందు తాగి ఆత్మహత్యయత్నానికి పాల్పడిన సంఘటన మంగళవారం మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ సమీపంలో చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం దేవరుప్పుల మండలం దుబ్బ తండాకు చెందిన లాకావత్ ఆగమ్మ వ్యవసాయ భూమి పాలకుర్తి మండలం మైలారం గ్రామ శివారులో ఉందని తెలిపారు. ఆగమ్మ కుటుంబ అవసరాల కోసం 2022లో ఆగమ్మ పేరున రెండు ఎకరాల 11 గుంటలు, ఆగమ్మ కుమార్తె సుజాత పేరున ఒక ఎకరం భూమిని ఎకరానికి 21 లక్షల చొప్పున రియల్ ఎస్టేట్ వ్యాపారులకు ఆగమ్మ కోడలు అనురాధ అనుమతి లేకుండా కుమార్తె సుజాత తో పాటు ఆగమ్మ పేరున ఉన్న భూమిని సుజాత రియల్ ఎస్టేట్ వ్యాపారులకు అగ్రిమెంట్ చేసి అమ్ముకున్నారని తెలిపారు. నాలుగు నెలల వాయిదాలతో డబ్బులు పూర్తిగా చెల్లించి రిజిస్ట్రేషన్ చేయించుకోవాల్సి ఉండగా రియల్ ఎస్టేట్ వ్యాపారులు మూడు నెలల పది రోజులకు 30 లక్షలు చెల్లించి స్లాట్ బుక్ చేసుకున్నారని తెలిపారు. రిజిస్ట్రేషన్ కోసం స్లాట్ బుక్ చేసిన విషయాన్ని తెలుసుకున్న ఆగమ్మ కోడలు అనురాధ భూమి రిజిస్ట్రేషన్ కాకుండా హోల్డ్ లో పెట్టించారని, భూమి అమ్మడానికి కొనడానికి ఎవరికి హక్కు లేదని అనురాధ తేల్చి చెప్పిందని వివరించారు. భూమి రిజిస్ట్రేషన్ కాకుండా హోల్డ్‌లో పెట్టడంతో రియల్ ఎస్టేట్ వ్యాపారులు ఆగమ్మ సుజాతల నుండి కొనుగోలు చేసిన భూమిని రిజిస్ట్రేషన్ చేయించాలని, లేనిపక్షంలో రూ.30 లక్షలు తిరిగి చెల్లించాలని రియాల్టర్లు పట్టుబట్టారు. స్లాట్ బుకింగ్ రద్దు చేసుకోవాలని సుజాత, ఆగమ్మ రియల్ ఎస్టేట్ వ్యాపారులకు తేల్చి చెప్పారు. దీంతో రూ.30 లక్షలు చెల్లించాలని రియల్ టర్లు మరోమారు ఆగమను, సుజాతను కోరారని తెలిపారు. స్లాట్ రద్దు చేసుకున్న తర్వాత భూమి అమ్మి మీ డబ్బులు మీకు ఇస్తామని రియల్ టర్లకు తేల్చి చెప్పారు. రియల్ ఎస్టేట్ వ్యాపారులు తరచూ రిజిస్ట్రేషన్ చేయించాలని, లేదా 30 లక్షలు తిరిగి ఇవ్వాలని స్పష్టం చేయడంతో 2024 అక్టోబర్ మూడున పెద్దమనుషుల సమక్షంలో భూతగాదాను పరిష్కరించేందుకు నిర్ణయం తీసుకున్నారు. 2024 నవంబర్ ఐదు న డబ్బులు చెల్లించాలని పెద్దమనుషులు తీర్మానం చేశారని వివరించారు. ఆగమ్మ, సుజాత రియల్ ఎస్టేట్ వ్యాపారులకు డబ్బులు ఇవ్వలేమని పెద్దమనుషులకు తెలిపారని వివరించారు. ఆగమ్మ రియల్ ఎస్టేట ల పై 2024 నవంబర్ లో పాలకుర్తి పోలీసులకు ఫిర్యాదు చేశారు. మరోమారు పలు గ్రామాల పెద్దమనుషులు భూతగాదాను పరిష్కరించేందుకు ఇరు వర్గాలను కూర్చోబెట్టి సమస్య పరిష్కారానికి కృషి చేశారు. 30 లక్షలకు బదులు 25 లక్షలు చెల్లించాలని తీర్మానం చేశారని అన్నారు. ఫిబ్రవరి 3న ఇరువర్గాల సమస్యను పరిష్కరించేందుకు పెద్దమనుషులు కూర్చుని సమస్య పరిష్కారానికి కృషి చేయడంతో ఆగమ్మ కుటుంబ సభ్యులు 10 లక్షలు ఇస్తామని తెలిపారని అన్నారు. దీంతో రియల్టర్లు 30 లక్షలు ఇవ్వాలని ఇబ్బందులు పెడుతున్నారని ఆవేదనకు గురైన ఆగమ్మ పాలకుర్తి పోలీస్ స్టేషన్ సమీపంలో పురుగుల మందు తాగి ఆత్మహత్యయత్నానికి పాల్పడి, పోలీస్ స్టేషన్లో పురుగుల మందు తాగానని కుప్పకూలిందని తెలిపారు. అప్రమత్తమైన ఎస్సై లింగారెడ్డి, హెడ్ కానిస్టేబుల్ సోమిరెడ్డిలు ఆగమ్మను పాలకుర్తి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి వైద్య పరీక్షలు చేయించారు. మెరుగైన చికిత్స కోసం వరంగల్ ఎంజీఎం కు తరలించామని పోలీసులు తెలిపారు. ప్రస్తుతం ఆగమ్మ ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉందని పోలీసులు తెలిపారు. ఈ విషయంపై ఎస్సై దూలం పవన్ కుమార్ ను వివరణ కోరగా ఆగమ్మ భూతగాధతో పోలీస్ స్టేషన్ బయట పురుగుల మందు తాగి పోలీస్ స్టేషన్ లోకి వచ్చిందని తెలిపారు. పోలీస్ స్టేషన్లో ఇలాంటి ఆత్మహత్యాయత్నానికి పాల్పడలేదని స్పష్టం చేశారు.

ఫర్టిలిటీ ప్రిజర్వేషన్‌పై అవగాహన కలిగి ఉండాలి

- ఒయాసిస్ పర్టిలిటీ రీజినల్ మెడికల్ హెడ్ డాక్టర్ కావ్య రావు జలగం



నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

క్యాన్సర్ నిర్ధారణ అయిన యువకులు యువతులు ఫర్టిలిటీ ప్రిజర్వేషన్ గురించి అవగాహన కలిగి ఉండాలని ఒయాసిస్ ఫర్టిలిటీ రీజినల్ మెడికల్ హెడ్ డాక్టర్ కావ్య రావు జలగం అన్నారు. మంగళవారం హనుమకొండ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఒయాసిస్ ఫర్టిలిటీ రీజినల్ మెడికల్ హెడ్ డాక్టర్ కావ్య రావు జలగం మాట్లాడుతూ క్యాన్సర్ నిర్ధారణ అయిన తర్వాత కెమియోతెరపికి వెళ్లాల్సి వచ్చినప్పుడు పిల్లలు లేని యువతి యువకులు స్పెర్మ్ సంరక్షించి ఐవిఎఫ్ ప్రక్రియ ద్వారా ఆరోగ్యకరమైన శిశువును పొందే అత్యాధునిక సౌకర్యం ఒయాసిస్ ఫర్టిలిటీలో ఉందని తెలిపారు. వరంగల్ కు చెందిన స్వరూప రవి దంపతులకు అలాగే ఆరోగ్యవంతమైన శిశువు జన్మించారని అన్నారు. ప్రపంచవ్యాప్తంగా ప్రతి సంవత్సరం 30 నుండి 35 సంవత్సరాల వయసు గల లక్ష పైగా యువకులు యువకులు క్యాన్సర్ నిర్ధారణ అవుతున్నారు, కేమో తెరపి తర్వాత సుమారు 30 నుండి 40 శాతం మంది యువకులు యువకులు పర్టిలిటీ సమస్యలను ఎదుర్కొంటున్నారు, క్యాన్సర్ నిర్ధారణ అయ్యే అనేక యువకులు యువతులు పర్టి లిటి గురించి అవగాహన లేకుండా ఉన్నారు ఇది భవిష్యత్తులో సంతానం కలి అవకాశాలను కోల్పోయిన చేస్తుందని తెలిపారు. పర్టిలిటీ ప్రిజర్వేషన్ సేవలు కేవలం క్యాన్సర్ పేషెంట్ కోసం మాత్రమే కాదు కెరియర్ ఆరోగ్యం ఇతర వ్యక్తి కారణాల వల్ల భవిష్యత్తులో పిల్లలు కలిగే అవకాశాలను కాపాడుకోవాలనుకునే వారు కూడా ఈ సేవలు ఉపయోగించుకోవచ్చు ఈ ప్రక్రియల ద్వారా వారు తమ సొంత ఎగ్స్ లేదా స్పెర్మా అవసరం లేకుండా వారి సొంత జన్యు పదార్థాలను ఉపయోగించడం ద్వారా సంతాన ఉత్పత్తి సాధ్యమవుతుందని తెలిపారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
మహబూబాబాద్
బుధవారం | ఫిబ్రవరి 05 2025 | www.navatelangana.com

గిరిజన బాలికల అభ్యున్నతికి కృషి

ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ అనూష భరద్వాజ్

నవతెలంగాణ-మహబూబాబాద్



గిరిజన బాలికల సంపూర్ణ ఆర్థిక ఉపాధి సంక్షేమ అభివృద్ధికి వాయిస్ ఫర్ గర్ల్స్ సంస్థ కృషి చేస్తుందని ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ అనూష భరద్వాజ్ తెలిపారు. మంగళవారం మహబూబాబాద్ మండలం ముత్యాలమ్మ గూడెం గిరిజన బాలికల ఆశ్రమం పాఠశాలలో ఏటూనాగారం ఐటీడీఏ వారి సౌజన్యంతో బాలికల సమస్యలు, విద్యా సంపూర్ణ అభివృద్ధి ఉపాధి అంశంపై నిర్వహించిన అవగాహన సదస్సుకు ప్రధానోపాధ్యాయులు డి.కోటేశ్వరి అధ్యక్షత వహించారు అనూష భరద్వాజ్ మాట్లాడారు. శిబిరంలో బాలికలు యుక్త వయసు, రుతుక్రమ ఆరోగ్యం ప్రాథమిక హక్కులు, హింస గురించి వివరించారు. ఈకార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు తాటి జయసుధ ప్రాజెక్టు ఆఫీసర్ సుచిత్ర, ఫీల్డ్ కో-ఆర్డినేటర్ గ్రీష్మ, సోనం కచవా, కౌన్సిలర్ వనజ, హర్షిత, అక్షిత, నీలవేణి, సాత్విక, ఫౌజియా పాఠశాల బాలికలు పాల్గొన్నారు.

వరంగల్

సామాజిక న్యాయానికి ప్రతీక ప్రజాపాలన

నవతెలంగాణ-పర్వతగిరి



సామాజిక న్యాయానికి ప్రతీక ప్రజా పాలన అని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు జాటోతు శ్రీనివాస్ నాయక్, జిల్లా ఉపాధ్యక్షులు అనిల్‌రావులు అన్నారు. మండల కేంద్రంలోని చౌరస్తాలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడారు. పది సంవత్సరాలు అధికారంలో ఉన్నటువంటి టిఆర్ఎస్ బీసీలను పట్టించుకోలేదని, ఇప్పుడు సవితి తల్లి ప్రేమను వలకబోస్తుందన్నారు. రిజర్వేషన్‌కు 33 శాతం ఉంటే దానిని 18 శాతానికి తగ్గించి కేసీఆర్ బీసీలపై వివక్ష చూపించి ఇప్పుడు కవితమ్మ ఏమో బీసీల కోసం ఒక దంపుడు ఉపన్యాసం ఇస్తుందన్నారు. కుల జనగణ సర్వే చేయించి బీసీలకు 42 శాతం శాతానికి తగ్గొద్దని చెప్పినటువంటి ఘనత ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిదేనన్నారు. ఈకార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కందికట్ల అనిల్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, మాసాని యాకూబ్, బొట్ల మహేంద్ర మాసాని సువార్త, బొట్ల కనకరాజు, బొట్ల వెంకన్న, రంగు జనార్దన్, జంగ సాంబయ్య, కొమ్ము రమేష్, రాఘవులు, వంగ సాయి, వంగాల రవీందర్, పిన్నింటి సునీల్‌రావు, మాధవరావు తదితరులు పాల్గొన్నారు.

దిలీప్‌గౌడ్‌కు బొంపెల్లి పరామర్శ

నవతెలంగాణ-పర్వతగిరి

పర్వతగిరి మండల కేంద్రానికి చెందిన మాజీ యూత్ కాంగ్రెస్ వర్ధన్నపేట నియోజకవర్గ అధ్యక్షులు పుల్లూరి దిలీప్ గౌడ్ నానమ్మ పుల్లూరి ఎల్లమ్మ మంగళవారం మరణించగా మృతురాలి భౌతిక కాయానికి కిసాన్ కాంగ్రెస్ వరంగల్ జిల్లా అధ్యక్షులు బొంపెల్లి దేవేందర్ రావు పూలమాలవేసి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈకార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కందికట్ల అనిల్, మాజీ ఎనుమాముల మార్కెట్ డైరెక్టర్, మాజీ మండల పార్టీ అధ్యక్షులు రతన్ రావు, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు బానోతు భాస్కర్ నాయక్, సర్పంచ్‌ల ఫోరం మాజీ మండల అధ్యక్షులు బీలు నాయక్, అధ్యక్షులు అబ్బపురి వెంకటేశ్వర్లు, సోమారం మాజీ సర్పంచ్ వంగాల రవీందర్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రాఘవులు, నారాయణపురం మాజీ సర్పంచ్ వెంకటేశ్వర్లు, డీలర్ అసోసియేషన్ మండల అధ్యక్షులు బాబు, రంగు వెంకన్న బొట్ల కనకరాజు, పిట్టల రంజిత్, అఖిల్, లోకేష్ తదితరులు పాల్గొన్నారు.

మృతురాలి కుటుంబానికి నాయకుల పరామర్శ

నవతెలంగాణ-పర్వతగిరి



మండల కేంద్రానికి చెందిన పుల్లూరి ఎల్లమ్మ మంగళవారం మృతి చెందగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు జాటోతు శ్రీనివాస్ నాయక్, జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు పిన్నింటి అనిల్ రావు తదితరులు బాధిత కుటుంబానికి తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈకార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షులు కూసం రామచందర్, ఐనవోలు దేవస్థానం కమిటీ డైరెక్టర్ దారం పూర్ణచందర్, నాయకులు, గంగాధర్ రావు, సునీల్ రావు, సురేందర్‌రావు భాస్కర్, మురళి, ముక్కెర సుధాకర్, మదుగాని శ్రీకాంత్, సతీష్ రావు, అజయ్‌రావు, మంతుర్తి శ్రీశైలం, యాకూబ్, బొట్ల కనకరాజు, తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ నాయకుల పరామర్శ

మండల కేంద్రానికి చెందిన పుల్లూరి ఎల్లమ్మ అనారోగ్యం కారణంగా మరణించగా మంగళవారం పర్వతగిరి మాజీ సర్పంచ్ చింతపట్ల మాలతి సోమేశ్వర్ రావు ఎల్లమ్మ కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈపరామర్శలో మాజీ ఎంపీటీసీ మాడుగుల రాజు, గోనే సంపత్, కిష్టయ్య, కంటెం ఏకాంతం, ఫర్టిలైజర్ కుమార్, బొట్ల భాస్కర్, అజయ్, శ్రీకాంత్, సముద్రాల రాజన్న తదితరులు పాల్గొన్నారు.

ఎన్‌డీఏ మిత్రపక్షాల అనుకూల బడ్జెట్..

ఎంసీపీఐ పొలిట్ బ్యూరో సభ్యుడు వెంకట్‌రెడ్డి

నవతెలంగాణ-కాశిబుగ్గ



పార్లమెంట్‌లో ఇటీవల కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్ ఎన్‌డీఏ మిత్రపక్షాలు అధికారంలో ఉన్న రాష్ట్రాలకు అనుకూలంగా ఉందని ఎంసీపీఐ పొలిట్ బ్యూరో సభ్యుడు మద్దెడ్డి వెంకట్‌రెడ్డి అన్నారు. ఎంసీపీఐ తెలంగాణ రాష్ట్ర కమిటీ సమావేశం మంగళవారం పానుగంటి నర్సయ్య అధ్యక్షతన నగరంలోని అబ్బనికుంట లోగల తెలంగాణ రైతు భవన్ లో నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన వెంకట్ రెడ్డి మాట్లాడుతూ కేంద్ర బడ్జెట్ లో బిజెపి అధికారంలో ఉన్న రాష్ట్రాలకు వారిని బలపరిచే ఆంధ్ర బీహార్ లాంటి రాష్ట్రాలకు మాత్రమే అన్నట్లు వ్యవహరిస్తూ మిగతా రాష్ట్రాలపై సవతి తల్లి ప్రేమను చూపడం జాతీయ సమైక్య స్ఫూర్తికి, రాజ్యాంగ స్ఫూర్తి కి పూర్తిగా విరుద్ధమన్నారు. తద్వారా జాతీయ సమైక్య స్ఫూర్తికి విఘాతం ఏర్పడుతుందని వెంకట్‌రెడ్డి కేంద్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఇప్పటికైనా బడ్జెట్ ను సవరించి రైతులు, కూలీలు, కార్మికులు, నిరుద్యోగుల సమస్యల పరిష్కారం దిశగా బడ్జెట్ ఉండేలా చూడాలని ఆయన డిమాండ్ చేశారు. అనంతరం ఛత్తీస్‌గఢ్ ఎన్‌కౌంటర్‌లో మృతి చెందిన వారికి సంతాపం తెలియజేశారు. ఈసమావేశంలో ఎంసీపీఐ కేంద్ర కమిటీ సభ్యులు మోర్తాల చందర్ రావు, సంగతి సాంబయ్య బాషాకార బాబు, చంద్రశేఖర్, మాదం తిరుపతి, లింగంపల్లి శ్రీనివాస్‌రెడ్డి (రాష్ట్ర కార్యదర్శి), బాషిపాక రమేష్, తదితరులు పాల్గొన్నారు.



స్వీయ జాగ్రత్తలతో క్యాన్సర్ దూరం

ఆస్పత్రి సూపరిండెంట్ డాక్టర్ సుగుణాకర్

నవతెలంగాణ-తొర్రూరు

స్వీయ జాగ్రత్తలతో క్యాన్సర్ బారిన పడకుండా ఉండవచ్చని ఏరియా ఆసుపత్రి సూపరిటెండెంట్ డాక్టర్ పగిడిపాటి సుగుణాకర్ రాజు అన్నారు. ప్రపంచ క్యాన్సర్ దినోత్సవం సందర్భంగా మంగళవారం డివిజన్ కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా సుగుణాకర్ రాజు మాట్లాడుతూమారుతున్న జీవనశైలి, ఆహారపు అలవాట్లు, వ్యాయామం చేయని పరిస్థితులు క్యాన్సర్ కు కారణమవుతున్నాయని తెలిపారు. తొలి దశలోనే క్యాన్సర్‌ను గుర్తిస్తే నయం చేయడం సులువేనని తెలిపారు. క్యాన్సర్ వ్యాధి నివారణలో స్క్రీనింగ్ అత్యంత ప్రాధాన్యత కలిగి ఉంటుందని, నివారణకు అవకాశం ఉన్న క్యాన్సర్లు అయిన రొమ్ము క్యాన్సర్, సర్వికల్ క్యాన్సర్, నోటి క్యాన్సర్‌లను ప్రారంభదశలోనే గుర్తించడం ద్వారా చాలా వరకూ నివారించవచ్చని తెలిపారు. ఫాస్ట్‌ఫుడ్‌కు దూరంగా ఉండాలని, శారీరక వ్యాయామం జీవితంలో భాగంగా ఉండాలని సూచించారు. ఈకార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ జ్యులిత, వైద్యులు మీరాజ్, ప్రియాంక, మానస, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

మోడీ చిత్రపటానికి పాలాభిషేకం

నవతెలంగాణ-పెద్దవంగర:

మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చిత్రపటానికి బీజేపీ నాయకులు మంగళవారం పాలాభిషేకం చేశారు. ఇటీవల కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్‌లో ప్రవేశపెట్టిన బడ్జెట్ నిరుపేద, మధ్య తరగతి ప్రజలకు, రైతులకు అత్యధిక నిధులు కేటాయించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈకార్యక్రమంలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు రంగు రాములు గౌడ్, మండల అధ్యక్షుడు బొమ్మెరబోయిన సుధాకర్‌యాదవ్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు రచ్చ కుమార్, మాజీ ఎంపీటీసీ ఎండీ.రహీం, జలగం ఆనంద్ దేశెట్టి వెంకటనారాయణ, పాలకుర్తి సోషల్ మీడియా కో-కన్వీనర్ కట్టోజు భాస్కర్, రాపోలు అన్వేష్ తదితరులు పాల్గొన్నారు.



అన్నదానం మహాదానం: డీఐఈవో

నవతెలంగాణ-తొర్రూర్



అన్నదానం మహాదానమని డీఐఈఓ మదార్ తెలిపారు. పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో దాతల సహకారంతో కొనసాగుతున్న మధ్యాహ్న భోజన కార్యక్రమాన్ని మంగళవారం డీఐఈవో పరిశీలించారు. విద్యార్థులకు వార్షిక పరీక్షలు ముగిసే వరకు మధ్యాహ్న భోజనం అందించేందుకు మదర్ వాలంటరీ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో దాతలు ముందుకు రావడంపై ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా డీఐఈవో మాట్లాడుతూ విద్యార్థుల ఆకలిని తీర్చేందుకు దాతలు మధ్యాహ్న భోజనం ఏర్పాటు చేయడం గర్వకారణమని తెలిపారు. పేదల విద్యకు స్థానికుల చేయూత ప్రశంసనీయమన్నారు. విద్యార్థుల ఉత్తీర్ణత శాతం పెంచేందుకు మధ్యాహ్న భోజనం దోహదపడుతుందని తెలిపారు. ఈకార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ బరిగెల నారాయణ, అధ్యాపకులు సువర్ణ, నరసయ్య, మల్లయ్య, శివరామకృష్ణ, రామ్‌బ్రహ్మచారి, విద్యార్థులు పాల్గొన్నారు.

కబడ్డీ జట్టుకు క్రీడా దుస్తులు అందజేత

నవతెలంగాణ-మహబూబాబాద్

మహబూబాబాద్ జిల్లా కబడ్డీ అసోసియేషన్ ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రాంగణంలో జిల్లా పురుషుల కబడ్డీ జట్టు ఆదిలాబాద్ జిల్లాలో జరిగే 71వ తెలంగాణ రాష్ట్ర స్థాయి కబడ్డీ ఛాంపియన్‌షిప్‌లో జిల్లా తరపున పాల్గొనడానికి వెళుతున్న జట్టుకు క్రీడా దుస్తులను బానోతు వీరన్ననాయక్ బిల్డర్ హైదరాబాద్ వారు స్పాన్సర్ చేశారు. వారికి మహబూబాబాద్ జిల్లా కమిటీ అసోసియేషన్ తరపున అధ్యక్షులు మద్ది వెంకటరెడ్డి ప్రధాన కార్యదర్శి సంద వీరన్న, జిల్లా కబడ్డీ అసోసియేషన్ బాధ్యులు ధన్యవాదాలు తెలిపారు. అధ్యక్ష కార్యదర్శులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో మన జిల్లా కబడ్డీ జట్టు ప్రథమ స్థానం సాధించాలని ఆకాంక్షించారు. ఈకార్యక్రమంలో మహబూబాబాద్ జిల్లా కబడ్డీ అసోసియేషన్ జాయింట్ సెక్రటరీలు బానోతు చాంప్లా నాయక్, బీసు యాకన్న, ఈసీ మెంబర్ పెసర అఖిల్, ఇనుగుర్తి మండల కబడ్డీ సంఘం అధ్యక్షులు సతీష్ వీరన్న కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

క్రికెట్ క్రీడాకారులకు జెర్సీ లు అందజేత

నవతెలంగాణ-గార్ల:

మండలంలోని సీతంపేట పంచాయతీలో జరుగుతున్న క్రికెట్ టోర్నమెంట్‌లో క్రీడాకారులకు వడ్లమూడి దుర్గా ప్రసాద్ అభిమాన సంఘం ఆధ్వర్యంలో మంగళవారం జెర్సీలను కాంగ్రెస్ జిల్లా నాయకులు గుండా వెంకటరెడ్డి, అసంఘం నాయకులు ఎస్‌కే.యాకూబ్‌పాషా, బి.బాబు రావులతో కలిసి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో, క్రీడాకారులలో దాగి ఉన్న నైపుణ్యాన్ని వెలికి తీసేందుకు క్రీడాకారులను ప్రోత్సాహించేందుకు జెర్సీ లను పంపిణీ చేసినట్లు తెలిపారు. ఈకార్య కమంలో సంఘం నాయకులు భూక్య సురేష్, మాలోతు భాస్కర్ ఏసుమల్ల రాజశేఖర్, బోడ శ్రీకాంత్ తదితరులు ఉన్నారు.